అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 15-02-2025 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక : 45 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 18 పేజీలు వెల : 6.50



బరాబర్ సుంకాలేస్తాం

మోడీకి తెగేసి చెప్పిన ట్రంప్

భారత్‌కు యుద్ధ విమానాలు, చమురు విక్రయం

త్వరలోనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం

మోడీతో చర్చల అనంతరం ట్రంప్ ప్రకటన

చైనా సరిహద్దులో ఘర్షణలు నిలిచిపోవాలన్న ప్రధాని

వాషింగ్టన్ : భారత్‌పైనా బరాబర్ సుంకాలేస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా పన్నుల విషయంలో తగ్గబోమని మోడీ ముందే తేల్చి చెప్పారు. వైట్‌హౌస్‌లో భేటీ అనంతరం నేతలిరువురూ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను ట్రంప్ సమర్థించుకున్నారు. భారత్ తమపై ఎంత శాతం పన్ను విధిస్తే.. తాము అంతే వసూలు చేస్తామన్నారు. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య అని అన్నారు. యూరప్ దేశాలు తమ ఉత్పత్తులపై భారీగా పన్నులు వేస్తున్నాయన్నారు. చైనాపై భారీగా పన్నులు విధిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. 2030 నాటికి భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మోడీ పర్యటన రోజునే భారత్‌పై టారీఫ్‌ల పెంపును ట్రంప్ బలంగా నొక్కి చెప్పారు. కొన్ని గంటల ముందే అన్ని దేశాలపై సుంకాలను అమలు చేస్తూ ఫైల్‌పై సంతకం చేశారు. భారతీయ మార్కెట్లలో ప్రవేశించడానికి అసమంజసంగా ఉన్న అధిక సుంకాలు తమకు ప్రధాన సమస్యగా ఉన్నాయని ట్రంప్ పేర్కొన్నారు. కాగా సుంకాల విషయంలో రెండు దేశాల మధ్య స్పష్టత రాకపోవడం గమనార్హం. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ చర్చల క్రమంలో భారత్‌కు ఎఫ్-35 యుద్ధ విమానాలను, చమురును విక్రయించేందుకు అమెరికా అంగీకరించింది. ఈ సంవత్సరం నుండే భారత్‌కు సైనిక అమ్మకాలు పెంచుతామని సమావేశం తర్వాత ట్రంప్ ప్రకటించారు. వాటిలో భాగంగా ఎఫ్-35 ఫైటర్ జెట్లను సరఫరా చేస్తామని చెప్పారు. అంతేకాక భారత్‌కు ఇంధనాన్ని విక్రయిస్తామని తెలిపారు. రెండు దేశాల మధ్య వాణిజ్య లోటును భర్తీ చేసేందుకు అమెరికా నుండి చమురు, గ్యాస్‌ను భారత్ దిగుమతి చేసుకుంటుందని అన్నారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు రెండు దేశాలు అంగీకరించాయని ట్రంప్ చెప్పారు. త్వరలోనే కొత్త రక్షణ ఫ్రేమ్‌వర్క్ కూడా కార్యరూపం దాలుస్తుందని ప్రకటించారు. ముంబయిపై జరిగిన 26/11 ఉగ్ర దాడిలో కీలక నిందితుడిగా ఉన్న తహావర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఈ ఏడాది నుండే భారత్‌కు అనేక బిలియన్ డాలర్ల విలువ కలిగిన సైనిక విక్రయాలను పెంచడం ప్రారంభిస్తామని అన్నారు. మోడీతో జరిగిన సమావేశం వివరాలను తెలియజేస్తూ ఇప్పటికే రక్షణ భాగస్వామ్యాన్ని విస్తరించుకున్నామని, ఆర్థిక సంబంధాలను కూడా బలోపేతం చేసుకుంటామని ట్రంప్ చెప్పారు. మంచి విశ్వాసానికి సంకేతంగా వాణిజ్య సంబంధాలకు మరింత న్యాయాన్ని జోడిస్తామని, పరస్పరం ఇచ్చి పుచ్చుకునే వైఖరిని అవలంబిస్తామని ట్రంప్ ...3లో

అదానీపై కేసు గురించి ట్రంప్‌తో చర్చించారా?

అమెరికాలో మోడీకి జర్నలిస్ట్ సూటి ప్రశ్న

నేతల భేటీలో వ్యక్తిగత అంశాలు ప్రస్తావనకు రావన్న ప్రధాని

మిత్రుడి అవినీతిని కప్పిపుచ్చే చర్యగా ప్రతిపక్షాల విమర్శ

వివరాలు 3లో

మోడీ బీసీ కాదు

గుజరాత్‌కు సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీల్లో చేర్చారు

అగ్రకులంలో పుట్టారు...అందుకే ఆయన మనసు బీసీలకు వ్యతిరేకం

మోడీ, కేడీ బీసీలను మోసం చేస్తున్నారు...

వారిపై ఒత్తిడి పెరగడం వల్లే కులగణనపై తప్పుడు ప్రచారం

తప్పుడు లెక్కలు రాయదల్చుకుంటే నా సామాజికవర్గాన్ని ఎక్కువ రాసుకోలేనా?

కోర్టు కూడా తప్పు పట్టలేనంతగా పక్కాగా లెక్కలున్నాయి



కేంద్రానికి దమ్ముంటే దేశవ్యాప్తంగా కుల గణన చేయాలి : కులగణన, ఎస్సీవర్గీకరణ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'ప్రధాని మోడీ పుట్టుకతో బీసీ కాదు. ఆయన లీగల్లీ కన్వర్టెడ్. గుజరాత్‌కు ముఖ్యమంత్రి అయ్యాక ఆయన కులాన్ని బీసీల్లో చేర్చారు. ప్రధాని అగ్రకులంలో పుట్టారు. ఈ విషయం గురించి ఆషామాషీగా చెప్పడం లేదు. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నాను. సర్టిఫికేట్స్‌లోనే మోడీ బీసీ.. కానీ ఆయన మనసంతా బీసీ వ్యతిరేకం' అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ ప్రకాశంహాల్‌లో కులగణన, ఎస్సీవర్గీకరణపై టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ముఖ్యమంత్రి మాట్లాడారు. కేంద్రానికి దమ్ముంటే దేశవ్యాప్తంగా జనగణనతోపాటు కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. అప్పుడు కేంద్ర లెక్కలు, కాంగ్రెస్ ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను బహిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ తీర్మానాన్ని అందరూ బలపరచాలని కోరారు. బీఆర్ఎస్ మా ప్రభుత్వ సర్వేను తప్పుల తడకని చెప్పే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ (కేసీఆర్) బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అంటూ బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. ఆ పార్టీల నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆ ఇండ్ల ముందుకు మేలుకొలుపు డప్పు

కులగణనలో పాల్గొనని కేసీఆర్ కుటుంబానికి తెలంగాణ సమాజంలో నివసించే హక్కు లేదని ఈ సందర్భంగా సీఎం వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా సర్వేలో పాల్గొనేలా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందుకు మేలుకొలుపు డప్పు కొట్టండని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనిపై బీజేపీ, బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం ఐదు కేటగిరీల కింద కుల గణన వివరాలు సేకరించామన్నారు. కుల గణన తుది నివేదిక ప్రకారం రాష్ట్రంలోని బీసీ జనాభా 56.33 శాతం ఉందని వెల్లడించారు. గతంలో సర్వే చేసి వివరాలు వెల్లడించకుండా దాచిన వారు ఇప్పుడు తమను విమర్శిస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఇప్పటిదాకా ఎందుకు వెల్లడించలేదని సీఎం ప్రశ్నించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పటిష్టంగా, శాస్త్రీయంగా కుల గణన సర్వే చేయించామని తెలిపారు.

ప్రణాళిక ప్రకారమే ముందుకుపోతాం

కులగణనపై ప్రణాళిక ప్రకారమే ముందుకెళామని సీఎం స్పష్టం చేశారు. మైనార్టీల లెక్క ఎలా తీశారని కొందరు ప్రశ్నిస్తున్నారనీ, ...17లో

105 ఇంటిగ్రేటెడ్ గురుకులాల పనులు రెండేండ్లలో పూర్తి చేయాలి

స్థలాల గుర్తింపునకు సంబంధించి వారంలో నివేదిక అందించాలి

కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు చేపట్టాలి

అనువైన స్థలం లేకుంటే ప్రత్యామ్నాయం చూడాలి

స్థలాలున్న చోట పనులను వెంటనే ప్రారంభించాలి : అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

వివరాలు 10లో

ఆదాయం, ఉపాధి వనరుగా పర్యాటకం

సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ప్రోత్సాహకాలు

అటవీ, ఐటీ, టీజీఐఐసీ, మెడికల్, స్పోర్ట్స్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి : సమీక్షలో ముఖ్యమంత్రి

వివరాలు 10లో

సహకార సంఘాల గడువు పొడిగింపు

పీఏసీఎస్‌ల పదవీకాలం మరో ఆరు నెలలు పెంపు

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాల కాలపరిమితి, 9 డీసీసీబీ చైర్మెన్ల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గ పదవీకాలానికి ఆరు నెలల ముందే ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. ఫిబ్రవరి 15 నాటికే గడువు ముగుస్తున్నా ఇంత వరకు రాష్ట్ర ...17లో

దివాలా తీసిన డబుల్ ఇంజిన్ సర్కార్

రాష్ట్రపతి పాలన పరిష్కారం కాదు

శాంతిస్థాపనకు అవసరమైన సంప్రదింపులు జరపాలి 17లో

ప్రజల ప్రజాస్వామిక హక్కులకు రక్షణ కల్పించాలి : మణిపూర్‌పై సీపీఐ (ఎం) వ్యాఖ్య

కేంద్రానిది జుమ్లా బడ్జెట్

వర్గపోరాటాలకు మళ్లీ అవకాశం



మాట్లాడుతున్న డి. పాపారావు

ఈజీ మనీ కల్చర్ ప్రమాదం

విద్యా,వైద్యం,పీడీఎస్‌లకు కేటాయింపులు పెరగాలి

ఆర్థిక సర్వే ఒకలా.. బడ్జెట్ మరోలా : 'కేంద్ర బడ్జెట్-కార్మికవర్గంపై ప్రభావం' సీఐటీయూ సెమినార్‌లో వక్తలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ సర్కారు 2025-26 ఏడాదికిగాను ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను ఆదుకునేదిగా లేదని వక్తలు వ్యాఖ్యానించారు. అదొక 'జుమ్లా' బడ్జెట్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు వత్తాసు పలికిందనీ, పేదలను నిర్లక్ష్యం చేసిందని నిరసన తెలిపారు. విద్యా, వైద్యం, పీడీఎస్‌లకు నిధుల కేటాయింపు తగినంతగా లేదని అభిప్రాయపడ్డారు. ఆర్థిక సర్వే ఒకలా ఉంటే, బడ్జెట్‌లో కేటాయింపులు మరోలా ఉన్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'కేంద్ర బడ్జెట్-కార్మికవర్గంపై ప్రభావం' అనే అంశంపై సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సెమినార్ జరిగింది. దీనికి ...18లో

మిర్చికి కనీస మద్దతు ధర రూ. 25 వేలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ






నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ.25 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'రాష్ట్రంలో రైతులు పండించిన మిర్చికి ధర దారుణంగా పడిపోతున్నది. క్వింటాల్‌కు రూ25,000 వుండాల్సిన పరిస్థితి నుంచి రూ.12,000లకు తగ్గించి వ్యాపారులు రైతులకు గిట్టుబాటు లేకుండా చేస్తున్నారు. ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఒక రైతు ...17లో

నూతన సీఈసీగా జ్ఞానేశ్ కుమార్?



18న పదవీ విరమణ చేయనున్న రాజీవ్ కుమార్

17న సమావేశం కానున్న సెలక్షన్ కమిటీ

వివరాలు 17లో

పేదల బతుకు పోరాటాన్ని గుర్తించలేకపోయారు

ఉచితాల పట్ల జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలపై బృందా కరత్ లేఖ

న్యూఢిల్లీ : పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం, ప్రమాదకరమైన పని పరిస్థితులు, తక్కువ వేతనాలు వంటి సమస్యలు ఎదుర్కొంటూ భారతదేశంలో కార్మిక వర్గం తమ మనుగడ కోసం సాగిస్తున్న పోరాటాన్ని గుర్తించడంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ విఫలమయ్యారని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ విమర్శించారు. ఉచితాలు వద్దని, దానివల్ల ప్రజలు సోమరిపోతులుగా మారిపోతారంటూ న్యాయమూర్తి గవాయ్ వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బృందాకరత్ శుక్రవారం గవాయ్‌కు బహిరంగ లేఖ రాశారు. ఈ వ్యాఖ్యలతో, ప్రభుత్వం నుండి సామాజిక ప్రయోజనాలు అందుకునే వారిపై సమాజ అభిప్రాయాలు మారిపోయే పరిస్థితులు ఎదురవుతాయని పేర్కొన్నారు. దేశ రాజధానిలో పట్టణ ప్రాంత నిరాశ్రయులకు రాత్రుళ్ళు షెల్టర్ల కొరతపై దాఖలైన పిటిషన్లు విచారిస్తూ బుధవారం జస్టిస్ గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అపరిమితమైన ఉచితాలు నిరుపేదలను ఎలాంటి పనీపాటా చేయని సోమరిపోతుల్లా మార్చేస్తాయని, వారు పని వెతుక్కోవడానికి కూడా ఎలాంటి చొరవ తీసుకోరని వ్యాఖ్యానించారు.

ఈ వ్యాఖ్యలు దేశంలో చెమటోడ్చి పనిచేసే మహిళలకు ఎలాంటి న్యాయం చేవని బృందా కరత్ అన్నారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు నేరుగా నగదు బదిలీ చేసే పథకం గురించి ప్రస్తావిస్తూ ఆమె, మహిళలకిచ్చే ఇటువంటి స్టయిఫండ్‌ను సామాజిక నష్టపరిహారంగా పరిగణించాలని, అంతేకానీ ప్రభుత్వమిచ్చే ఉచితంగా పరిగణించరాదని సూచించారు. సగటున భారతీయ మహిళలు రోజు ఇంట్లో ఏడున్నర గంటలు పనిచేస్తున్నారని, ఇదంతా కూడా జీతం బత్తెం లేని పనేనని అంటే మొత్తంగా వారానికి దాదాపు 50 గంటలైందని చెప్పారు. బయటచేసే పనికి ఆ మహిళలకు వేతనం వస్తుందని, కానీ ఇంట్లో చేసేపని వల్ల ఆమె పనిగంటలు పెరుగుతాయంతేనని అన్నారు. 2023-24లో ఎస్‌బిఐ చేసిన సర్వే ప్రకారం, మహిళలకు ఎలాంటి చెల్లింపులు లేని ఆ పనికి గనక డబ్బులిచ్చినట్లైతే, ఏడాదికి ఏకంగా 22లక్షల కోట్ల రూపాయిలు అయ్యేదని బృందా కరత్ ఆ లేఖలో పేర్కొన్నారు. అంటే ఇది ఆ ఏడాది జీడిపిలో దాదాపు 7శాతంగా వుంది. ఇలా మహిళలు చేసే పనికి సామాజికంగా ఎలాంటి గుర్తింపు ...6లో





వేగంగా తెలంగాణ అభివృద్ధి

తలసరి ఆదాయం రూ.3.56 లక్షలు

రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి, భూగర్భ జలవనరుల పెరుగుదల

హైదరాబాద్ పరిసరాల్లో 6లో..

పూల సాగును ప్రోత్సహించాలి

నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణలో ఉప ముఖ్యమంత్రి భట్టి

తునికాకు సేకరణకు ఆదేశాలివ్వాలి

ఇప్పటివరకూ టెండర్లు పిలవకపోవడం దారుణం

మంత్రి సీతక్క జోక్యం చేసుకోవాలి

ఫిబ్రవరి మొదటి వారంలో కొమ్మకొడితేనే నాణ్యమైన ఆకు

17న ఐటీడీఏలు, డీఎఫ్ఓ కార్యాలయాల ఎదుట నిరసనలు : వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

వివరాలు 17లో

గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు



ప్రజాభిప్రాయానికి భిన్నంగా డంపింగ్ యార్డు పెట్టొద్దు

అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం

గ్రామాల్లేని ప్రాంతంలో పెట్టండి

దీక్షల్లో పాల్గొని మాట్లాడిన మాజీ మంత్రి హరీశ్‌రావు

వివరాలు 17లో

ప్రధానిపై రేవంత్‌రెడ్డివి అవగాహనారాహిత్య వ్యాఖ్యలు

సీఎం హోదాలో ఉన్నానని రేవంత్‌రెడ్డి గుర్తెరుగాలి : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్రమోడీపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవగాహనా రాహిత్యంతో కూడుకున్నవని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తప్పుబట్టారు. బీసీగా మోడీకి రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదని తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ విమర్శలు చేసేటప్పుడు సీఎం హోదాలో ఉన్నానన్న విషయాన్ని రేవంత్‌రెడ్డి గుర్తెరగాలని సూచించారు. మోడీని ప్రజలు ఆదరిస్తుంటే కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. కేంద్రమంత్రివర్గంలో 27 మంది ఓబీసీలకు, 12 మంది ఎస్సీలకు, 8 మంది ఎస్టీలకు, ఐదుగురు మైనార్టీలకు అవకాశం కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇలా చేశాయా? అని ప్రశ్నించారు. అట్టహాసంగా సర్వే చేసి తమకు అన్యాయం చేశారని బీసీ సంఘాలే విమర్శలు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో బీసీలకిచ్చిన హామీలేమయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీల పురోగతికోసం రాష్ట్ర బడ్జెట్‌లో రేవంత్ సర్కారు ఎంత కేటాయించింది? ఎంత విడుదల చేసింది? అని నిలదీశారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా? అని ప్రశ్నించారు. 75 ఏండ్లలో ఒక్క బీసీనైనా కాంగ్రెస్ పార్టీ సీఎంని చేసిందా? అని నిలదీశారు. మోడీని విమర్శిస్తే బీసీ సమాజమే సరైన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

వెంటనే ఎరువులను అందుబాటులో ఉంచాలి

తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. రైతులను నష్టపరిచే విధంగా ఎరువుల ధరలు పెంచడం, బ్లాక్ మార్కెట్ చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం...తదితర కారణాలనతో ఉత్పత్తికి నష్టం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, టి. సాగర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎరువుల బ్లాక్ మార్కెట్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారులు (జేడీఏ)లు కూడా బాధ్యత వహించాలని తెలిపారు. ప్రభుత్వ సంస్థలు, సహకార సంఘాల ద్వారా ముందస్తుగా ఎరువుల నిల్వలను చేపట్టాలని సూచించారు. వ్యవసాయ, సహకార, వాణిజ్య శాఖల సమన్వయంతో వరి పంట వేసిన ప్రాంతాల్లో రైతులకు కావాల్సిన ఎరువులను అందించాలని వారు కోరారు.

బరాబర్ సుంకాలేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అక్రమ వలసలు కూడా తమ మధ్య చర్చకు వచ్చాయని, ఇవి కేవలం భారత్‌కే పరిమితం కాలేదని మోడీ చెప్పారని అన్నారు. మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు తామిద్దరం కృషి చేస్తామని తెలిపారు.

వాణిజ్య లోటును పూడ్చుకుంటాం

చమురు, గ్యాస్ అమ్మకాలతో వాణిజ్య లోటును సులభంగా పూడ్చుకోగలమని ట్రంప్ అన్నారు. దీనిపై తాను, మోడీ ఓ ముఖ్యమైన ఒప్పందం కుదుర్చుకున్నామని ఆయన చెప్పారు. భారత్‌కు చమురు, గ్యాస్ సరఫరా చేసే ప్రపంచ దేశాల జాబితాలో అమెరికాది ప్రథమ స్థానం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 'భారత్‌తో అమెరికా వాణిజ్య లోటు సుమారు 100 బిలియన్ డాలర్లకు చేరింది. గత నాలుగు సంవత్సరాల కాలంలో చోటుచేసుకున్న అసమానతలపై చర్చించి పరిష్కారాన్ని సాధించాలని నేను, మోడీ అంగీకారానికి వచ్చాం. వీటిపై ఇప్పటికే చర్చించి ఉండాల్సింది. కానీ అలా జరగలేదు' అని ట్రంప్ వివరించారు.

2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు...అంటే 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని మోడీ వివరించారు. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాల బృందాలు త్వరలోనే అంగీకారానికి వస్తాయని చెప్పారు. ఇంధన భద్రత కోసం చమురు, గ్యాస్ వాణిజ్యంపై దృష్టి సారిస్తామని, ఇంధన మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు అణు ఇంధనాన్ని కూడా పెంచుతాయని అన్నారు. చిన్న మాడ్యులర్ రియాక్టర్లపై సహకారాన్ని పెంచుకునే విషయంపై కూడా ట్రంప్‌తో చర్చించానని తెలిపారు. కాగా అణు సహకారంపై ట్రంప్ కూడా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దీనివల్ల లక్షలాది మంది భారతీయులకు సురక్షితమైన, స్వచ్ఛమైన విద్యుత్ అందు బాటు ధరలో లభిస్తుం దని చెప్పారు.

ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

ఉగ్రవాదంపై పోరు విషయంలో భారత్, అమెరికా దేశాలు కలిసి కట్టుగా వ్యవహరి స్తాయని మోడీ చెప్పారు. సీమాం తర ఉగ్రవాదాన్ని అంతం చేయాలంటే పటిష్ఠ చర్యలు అవసరమని తాము అభిప్రాయ పడ్డామని అన్నారు. ముంబయి ఉగ్ర దాడి నిందితుడైన రాణా అప్పగింత అంశాన్ని ఆయన ప్రస్తావించారు. భారత్‌లో మారణకాండ సాగించిన వ్యక్తిని అప్పగిస్తున్నందుకు ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




సాంకేతిక సహకారంపై...

వ్యూహాత్మకమైన, విశ్వసనీయ భాగస్వామిగా భారత రక్షణ సన్నద్ధతల్లో అమెరికా ముఖ్య పాత్ర పోషిస్తోందని మోడీ తెలిపారు. రాబోయే కాలంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉమ్మడిగా అభివృద్ధి చేసుకుంటామని, ఉత్పత్తి చేస్తామని, బదిలీ చేస్తామని చెప్పారు. 21వ శతాబ్దం సాంకేతికతతోనే ముడిపడి ఉన్నదని అంటూ ఈ రంగంలో రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం ప్రజాస్వామిక విలువలపై విశ్వాసంతో, నూతన దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ఖనిజాలు, ఔషధాల విషయంలో బలమైన సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేసుకునే విషయంపై రెండు దేశాలు దృష్టి సారిస్తాయని మోడీ చెప్పారు. అంతరిక్ష సహకారం విషయంలో కూడా తమ మధ్య సన్నిహిత సహకారం నెలకొని ఉన్నదని అంటూ ఇస్రో, నాసా మధ్య పరస్పరం మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. భారతీయ ఉపగ్రహంపై రెండు దేశాలు త్వరలోనే అంతరిక్షంలోకి వెళతాయని చెప్పారు.

చైనాతో సంబంధాలపై...

భారత్-చైనా సరిహద్దులో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయని, అవి ఆగిపోవాల్సిన అవసరం ఉన్నదని మోడీ చెప్పారు. ఈ విషయంలో తన సాయం అవసరమైతే చేస్తానని అన్నారు. 'మాకు చైనాతో మంచి సంబంధాలు ఉంటాయని అనుకుంటున్నాను. కోవిడ్ వచ్చే వరకూ దేశాధ్యక్షుడు క్సితో బాగానే సంబంధాలు నెరిపాను. అప్పటి వరకూ మేము బాగా సన్నిహితంగా గడిపాం. ప్రపంచంలో చైనా ఓ ముఖ్య పాత్ర పోషిస్తోందని నేను విశ్వసిస్తున్నాను. ఉక్రెయిన్, రష్యా యుద్ధ నివారణకు వారు కృషి చేసి ఉండవచ్చు. భారత్-చైనా సరిహద్దులో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. అవి కొనసాగుతూనే ఉన్నాయని అనుకుంటున్నా. ఈ విషయంలో నేనేమైనా చేయగలిగేది ఉంటే చేస్తా. ఎందుకంటే ఘర్షణలు ఆగిపోవాలి. అవి చాలా కాలం నుండి కొనసాగుతున్నాయి. హింస జరుగుతోంది. చైనా, రష్యా, భారత్...మేమందరం కలిసి ముందుకు సాగగలం. అది చాలా ముఖ్యం' అని మోడీ వివరించారు. అంతకుముందు ట్రంప్ ఓవల్ కార్యాలయంలో మోడీని కలిశారు. ఆయనతో కరచాలనం చేసి హత్తుకున్నారు. ప్రధాని మోడీని 'దీర్ఘకాల స్నేహితుడి'గా అభివర్ణించారు.



అంతర్జాతీయ అంశాలపై...

ఇండో-పసిఫిక్‌లో శాంతి, సుస్థిరత, సౌభాగ్యాన్ని పెంచేందుకు భారత్, అమెరికా కలసికట్టుగా కృషి చేస్తాయని మోడీ తెలిపారు. ఈ విషయంలో క్వాడ్ ప్రత్యేక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. భారత్-మధ్య ప్రాచ్య యూరప్ ఆర్థిక కారిడార్‌ను కూడా ఆయన ప్రస్తావిస్తూ ఈ ప్రాంతంలో ఆర్థిక కారిడార్ల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. చరిత్రలోనే అతి పెద్ద వాణిజ్య రహదారిని నిర్మించేందుకు సహకరిస్తామని తెలిపారు. ఈ రహదారి భారత్ నుండి ఇజ్రాయిల్, ఇటలీ, అమెరికా వరకూ ఉంటుందని చెబుతూ ఓడరేవులు, రైల్వేలు, సముద్ర గర్భంలోని కేబుల్స్ ద్వారా భాగస్వాములను కలుపుతామని వివరించారు. దీనిపై పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుందని అన్నారు.

అమెరికా చేతిలో భారత్

ఆయుధాలు, యుద్ధ విమానాల కొనుగోలుకే రూ.కోట్లు వ్యయం

రక్షణ రంగం మీదే దృష్టి.. మిగతా రంగాలపై చిన్న చూపు

యూఎస్‌లో పాలన ఎవరిదైనా.. మోడీ సర్కారు తీరు మాత్రం ఇదే

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు అమెరికా చేతిలో పావుగా మారుతున్నది. 2014లో కేంద్రంలో తొలిసారిగా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. అమెరికా నుంచి ఆయుధాలు, యుద్ధవిమానాల వంటివి కొనుగోలు చేయటంపైనే ప్రధానంగా దృష్టిని సారించింది. ఇందుకోసం వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తోంది. రక్షణ రంగం పైనే దృష్టి పెట్టిన మోడీ సర్కారు.. ఇతర రంగాలను విస్మరిస్తున్నదని ఆరోపణలూ వినిపిస్తున్నాయి.

వాస్తవానికి అమెరికా ఆర్థిక వ్యవస్థ ఆధారపడేది ఆయుధ ఎగుమతుల పైనే. ప్రపంచంలో ఏవేని రెండు దేశాల మధ్య యుద్ధం జరిగే పరిస్థితి ఏర్పడినా, ఘర్షణ వాతావరణం వచ్చినా..అక్కడ వెంటనే అమెరికా దిగిపోతుంది. ఆయా దేశాల సార్వభౌమత్వానికి భంగం కలిగేలా వ్యవహరిస్తుంది. ఉక్రెయిన్-రష్యా, ఇజ్రాయిల్-పాలస్తీనా.. వంటి దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్న పరిస్థితుల్లో అమెరికా వ్యవహరించిన తీరే ఇందుకు నిదర్శనం. భారత్-పాక్ దేశాల విషయంలోనూ అమెరికా ఈ విధంగానే వ్యవహరిస్తోంది. రెండు దేశాలకూ ఆయుధాలను విక్రయిస్తూ తన ఖజానాను నింపుకుంటోంది. కేంద్రంలో మోడీ సర్కారు వచ్చిన తర్వాత భారత్ అమెరికా ఊబిలో చిక్కుకున్నది. ముఖ్యంగా, పొరుగు దేశాలతో భారత్‌కు సఖ్యత లేదనే చెప్పాలి. ప్రత్యేకించి, పాక్‌ను.. మోడీ ప్రభుత్వం శత్రుదేశంగా చూపెడుతూ ఎన్నికలలో రాజకీయంగా లబ్ది పొందుతోంది. అమెరికాకు అన్ని రంగాల్లో పోటీ ఇస్తున్న చైనాతో పాటు బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులతోనూ భారత్‌కు సరైన సంబంధాలు లేవనే చెప్పాలి. ఇవన్నీ అమెరికాకు కలిసి వచ్చే అంశాలు అని విశ్లేషకులు చెప్తున్నారు. ఇటీవల అమెరికా పర్యటనలో బంగ్లాదేశ్ విషయాన్ని ప్రధాని మోడీకే వదిలేస్తున్నానన్న ట్రంప్ వ్యాఖ్యలూ చర్చనీయాంశంగా మారాయి.



అమెరికాలో అధ్యక్షుడిగా ఎవరు వచ్చినా.. ఆయుధాల కొనుగోలు విషయంలో మోడీ సర్కారు తీరు మారలేదు. ఒబామా నుంచి ట్రంప్ వరకు.. ఇలా అమెరికా నుంచి ఆయుధాలు, యుద్ధ విమానాలను భారత్ సమకూర్చుకున్నది. స్టాకహోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రి) ప్రకారం.. 2019-23 మధ్య ప్రపంచంలోనే భారత్(9.8 శాతం) అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉన్నది. ఇందులో 13 శాతం యూఎస్ వాటానే కావటం గమనార్హం.

విశ్వగురు ఊహించలే..

నిన్న మెన్నటి వరకూ ఏదేశమేగినా.. ఎందుకాలిడినా..అంతా నా మాటే అనుకుంటున్న (విశ్వగురు) ప్రధాని మోడీకి యూఎస్ పర్యటన నిరాశజనకంగా మారిందనే చర్చ నడుస్తోంది. అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ స్వరం గతానికి భిన్నంగా వ్యక్తం కావటంతో ప్రధాని మోడీకి చిరునవ్వే కరువైనట్టు స్పష్టమైంది. ఫ్రాన్స్ టూర్ నుంచి యూఎస్‌లో మోడీ అడుగుపెడుతున్నారు కదా... మా సమస్యలు పరిష్కారమవుతాయని అక్కడి భారతీయులు భావించారు. హెచ్ 1 బీ వీసాలు, అక్రమ వలసలపై ట్రంప్‌తో మోడీ మాట్లాడుతారను కున్నారు. కానీ ట్రంప్ మోడీకి ఎలాంటి ఛాన్స్ ఇవ్వకుండా పలు అంశాలపై తెగేసిచెప్పటంతో ప్రధాని షాక్‌కు గురైనట్టు ఇండో అమెరికన్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్‌పై సుంకాల విషయం గురించి..బారాబర్ సుంకాలేస్తామని ట్రంప్ తెగేసిచెప్పటం గమనార్హం.

అక్రమవలసదారులంటూ భారతీయులను రెండు విడుతలుగా పంపిన అమెరికా, ఇంకా ఏరివేత కార్యక్రమాన్ని విస్తృతం చేసింది. అటు యూకే సైతం అక్రమవలసలపై వేటు వేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ నోరువిప్పుతారని అక్కడి భారతీయులు ఆసక్తిగా ఎదురుచూశారు. ట్రంప్‌పై వత్తిడి తేలేమని గమనించిన మోడీ .. అక్రమ వలసదారులను భారత్‌కు తీసుకు వస్తామని చెప్పుకోక తప్పలేదు. ఎలాగో అమెరికాలో ఆందోళనలో ఉన్న భారతీయుల సంగతి పట్టించు కోవటంలేదు కాబట్టి.. కనీసం అదానీ ఇష్యూ మాట్లాడితే సరిపోతుందనేలా టూర్ సెట్ అయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

భారత్‌తో ఉన్న ఆయుధడీల్ పై సంతకాలు చేశాక..ఓ ఆల్బమ్‌ను మోడీ చేతిలో పెట్టి..ఇక సెలవ్ అన్నట్టుగా ట్రంప్ వ్యవహరించిన తీరు బీజేపీ వర్గాల్లో సైతం చర్చనీయాంశంగా మారింది.



అదానీపై కేసు గురించి ట్రంప్‌తో చర్చించారా?

మిత్రుడి అవినీతిని కప్పిపుచ్చే చర్యగా ప్రతిపక్షాల విమర్శ

వాషింగ్టన్ : దేశాన్ని ఒక కుదుపు కుదిపేసిన అదానీ గ్రూపు సంస్థల కుంభకోణంపై అమెరికాలో నమోదైన కేసు గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దాటవేత వైఖరి అవలంబించారు. అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సమావేశంలో గౌతమ్ అదానీ కేసును ప్రస్తావించారా? ఈ కేసులో చర్యలు తీసుకోవాలని ఆయనను అడిగారా?'....అని చర్చల అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మోడీని ఒక జర్నలిస్టు ప్రశ్నించగా..ద్వైపాక్షిక చర్చల్లో వ్యక్తిగత అంశాలు ప్రస్తావనకు రావని దాటవేశారు. 'ఆసియాలోని సంపన్నుల్లో ఒకరు, ప్రధాని నరేంద్ర మోడీకి సన్నిహితుడిగా భావించే అదానీకి వ్యతిరేకంగా అమెరికాలో దాఖలైన కేసు గురించి ట్రంప్‌తో చర్చించారా అని మిమ్మల్ని అడగవచ్చా? ఈ కేసు విషయంలో చర్య తీసుకోవాల్సిందిగా మీరు అధ్యక్షుడిని అడిగారా?' అని ఆ విలేకరి ప్రధానిని ప్రశ్నించారు. దీనికి మోడీ స్పందిస్తూ 'గౌతమ్ అదానీ వ్యవహారం వ్యక్తిగతమైన అంశం. రెండు దేశాల నేతల మధ్య జరిగే సమావేశంలో అలాంటి వ్యక్తిగత అంశాలు చర్చకు రావు. భారత్ ప్రజాస్వామిక దేశం, వసుధైక కుటుంబం మన సంస్కృతి. ఈ ప్రపంచాన్నం తటినీ ఒక కుటుంబంగా చూస్తాం. ప్రతి భారతీయుడూ నా వారేనని నమ్ముతాం' అని ఇలా ఏవేవో చెప్పుకుంటూ వెళ్లిన మోడీ..ఇరు దేశాల ద్వైపాక్షిక చర్చల్లో వ్యక్తిగత అంశాలు ప్రస్తావనకు రావని ముక్తాయింపు ఇచ్చారు.

అవినీతిని కప్పి పుచ్చుకోవడమే : రాహుల్

విదేశాల్లో అదానీ అవినీతి కప్పిపుచ్చేందుకే మోడీ ఇదంతా చేశారని ప్రతిపక్షాలు విమర్శించాయి. "దేశంలో దీని గురించి ప్రశ్నిస్తే మౌనం, విదేశాల్లో ప్రశ్నిస్తే వ్యక్తిగత అంశం. అమెరికాలో కూడా అదానీ అవినీతిని కప్పిపుచ్చడానికి ప్రధాని ప్రయత్నిస్తున్నారు. మోడీకి మిత్రుడి జేబు నిండడమే జాతి నిర్మాణమైనపుడు దేశ సంపదను దోపిడీ చేస్తూ ఆయన తీసుకునే లంచాలు, ముడుపులు వ్యక్తిగత అంశాలే అవుతాయి." అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. అదానీతో గల స్నేహాన్ని అమెరికాలో మోడీ ప్రదర్శించారని ఆప్ వ్యాఖ్యానించింది. బలవంతంగా పత్రికా సమావేశంలో పాల్గొనాల్సి రావడంతో మోడీకి కోపం, అసహనం పెరిగాయని తృణమూల్ కాంగ్రెస్ వ్యాఖ్యానించింది.

ట్రంప్ రావడంతో పరిస్థితి మారింది

భారత్‌లో సౌర విద్యుత్ కాంట్రాక్టులకు సంబంధించి వెలుగులోకి వచ్చిన 250 మిలియన్ డాలర్ల ముడుపుల కేసు, సెక్యూరిటీల కుంభకోణంలో గౌతమ్ అదానీ, ఆయన వ్యాపార సంస్థకు చెందిన పలువురు ఎగ్జిక్యూటివ్‌లపై అమెరికా అధికారులు గత సంవత్సరం నవంబర్ 20న అభియోగాలు మోపారు. అమెరికా న్యాయ శాఖ మోపిన అభియోగాల్లో గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీ, ఇతర భాగస్వాముల పేర్లు ఉన్నాయి. అమెరికా పెట్టుబడి దారులను అదానీ గ్రూప్ తప్పు దోవ పట్టించిందని, పెద్ద ఎత్తున లాంచాలు ఇవ్వజూపిందని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులు పొందేం దుకు అదానీ, ఆయన భాగస్వా ములు 265 మిలియన్ డాలర్లు (సుమారు రూ.2,236 కోట్లు) ఇచ్చేందుకు కుట్ర పన్నారని వివరించింది. అయితే ఈ ఆరో పణలను అదానీ గ్రూప్ తోసి పుచ్చింది. వాటికి ఆధారాలే లేవని తెలిపింది. కాగా జో బైడెన్ అమెరికా అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ కేసు నమోదైంది. అయితే ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. అదానీ కేసుకు వర్తించే విదేశీ అవినీతి చర్యల చట్ట నిబంధనల అమలును ట్రంప్ ప్రభుత్వం నిలిపివేసింది. ఆ తర్వాత అదానీపై అభియోగాలు మోపా లన్న అప్పటి బైడెన్ ప్రభుత్వ 'ప్రశ్నించదగిన' నిర్ణయాలను ఆరుగురు అమెరికా కాంగ్రెస్ సభ్యులు విమర్శించారు. వీటిని సమీక్షించాలని కొత్తగా నియమితులైన అటార్నీ జనరల్ పమేలా బాండీని కోరారు.

ముచ్చటగా మూడుసార్లే...

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మోడీ ఆ దేశంలో పర్యటించడం ఇదే మొదటిసారి. శ్వేతసౌధంలో నాలుగు గంటల పాటు ఇరువురి మధ్య జరిగిన చర్చల్లో పలు ద్వైపాక్షిక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. పరస్పర ప్రయోజనమున్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై వారు చర్చించారు. స్వదేశంలో పాత్రికేయుల సమావేశాలకు ఆమడ దూరంలో ఉండే మోడీ, అమెరికా పర్యటన సందర్భంగా ట్రంప్‌తో కలిసి విలేకరులతో ముచ్చటించారు. గత 16 సంవత్సరాలలో మోడీ విలేకరుల సమావేశానికి హాజరవడం ఇది కేవలం మూడోసారి మాత్రమే. అవన్నీ విదేశీ గడ్డపై జరిగిన సమావేశాలే కావడం గమనార్హం. 2015 నవంబరులో బ్రిటన్ ప్రధాని డేవిడ్ కామెరూన్, 2023 జూన్‌లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, తాజాగా అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి విలేకరులతో ముచ్చటించారు.

2016-25 మధ్య యూఎస్, భారత్ మధ్య చోటు చేసుకున్న పరిణామాలను చూస్తే..

2016

వార్షిక నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్‌లో భారత్‌ను మేజర్ డిఫెన్స్ పార్ట్‌నర్‌గా గుర్తించారు. ఇది భారత్‌కు ఆయుధాల అమ్మకాన్ని వేగవంతం చేస్తుంది.

2017

ఎనిమిదేండ్ల నిష్క్రియాత్మకత తర్వాత క్వాడ్(క్వాడ్రిలాటరల్ సెక్యూరిటీ డైలాగ్) పునరుద్ధరణకు దారి తీసేలా యూఎస్, జపాన్, ఇండియా, ఆస్ట్రేలియాలు మధ్య మనీలాలో చర్చలు జరిగాయి. పసిఫిక్‌లో చైనా ప్రభావాన్ని ఎదుర్కోవటానికి క్వాడ్ అనే ఒక మిలిటరీ కోఆపరేషన్ ఇనిషియేటివ్ ఏర్పాటైంది.

2018

హిందూ, పసిఫిక్ మహాసముద్రాల కనెక్టివిటీ పెరుగుదలను గుర్తిస్తూ యూఎస్ పసిఫిక్ కమాండ్ (యూఎస్‌పీఏసీఓఎం) ను యూఎస్ ఇండో పసిఫిక్ కమాండ్ (యూఎస్ఐఎన్‌డీపీఏసీఓఎం)గా పేరు మారుస్తున్నట్టు మే 30న యూఎస్ డిఫెన్స్ సెక్రెటరీ జేమ్స్ మాట్టిస్ ప్రకటించారు. ఆసియాపై ఒక వ్యూహాత్మక చర్యలో భాగంగా భారత్‌ను ఆకర్షించేందుకు అమెరికా ఇలా చేసిందన్నది నిపుణుల విశ్లేషణ.

2019

భారత్-పాక్‌ల మధ్య సరిహద్దు ఘర్షణలు చర్చనీయాంశంగా మారాయి. యూఎస్‌తో పాటు ఇతర దేశాల నుంచి ఈరెండు దేశాలకు దశాబ్దాలుగా జరుగుతున్న ఆయుధ వాణిజ్య ప్రభావం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. అదే ఏడాది జమ్మూకాశ్మీర్ ప్రత్యేక హెూదాను మోడీ సర్కారు రద్దు చేసి.. పాక్‌తో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించింది. పెద్ద ఎత్తున ఆర్మీని దించింది. ఆ ప్రాంతంలో ఇంటర్నెట్ షట్‌డౌన్‌ను విధించింది. ఫోన్ సర్వీసులను నిలిపివేసింది.

2020

ఫిబ్రవరి 25 భారత ప్రధాని మోడీతో న్యూఢిల్లీలో పర్యటించిన అప్పటి అమెరికా అధ్యక్షుడు 3 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధ ఒప్పందాలను ప్రకటించారు. 2017-20 మధ్య భారత్‌కు 7.9 బిలియన్ డాలర్ల విలువైన ఫారీన్ మిలిటరీ సేల్స్(ఎఫ్ఎంఎస్)ను ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ కాంగ్రెస్‌కు తెలిపింది.

2021

హార్పూన్ జాయింట్ కామన్ టెస్ట్ సెట్ (జేసీటీఎస్)ను 82 మిలియన్ డాలర్లకు అమ్మే అవకాశమున్నదని బైడెన్ యంత్రాంగం కాంగ్రెస్‌కు ఆగస్టు 2న తెలిపింది. ఆరు పీ-8ఐ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, సంబంధిత ఎక్విప్‌మెంట్‌ను 2.42 బిలియన్ డాలర్ల అంచనా ధరకు విక్రయించనున్నట్టు వివరించింది.

2022

సెక్యూరిటీ అసిస్టెన్స్ మానిటర్ క్రోడీకరించిన సమాచారం ప్రకారం.. 2022 ఆర్థిక సంవత్సరంలో అమెరికా నుంచి భారత్‌కు డెలివరీ అయిన మొత్తం ఆయుధాల విలువ 564 మిలియన్ డాలర్లకు పైనే. రష్యా ఆయుధాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు భారత్‌కు అమెరికా 500 మిలియ్ డాలర్ల మిలిటరీ ఎయిడ్ ప్యాకేజీని ప్రకటించింది.

2023

జీ20 సమ్మిట్‌లో భాగంగా భారత్‌లో పర్యటించిన బైడెన్.. జీఈ ఎఫ్-414 జెట్ ఇంజిన్ల ఉత్పత్తి కోసం చర్చలు, రెండో మాస్టర్ షిప్ రిపేర్ అగ్రిమెంట్ ముగింపును తెలియజేశారు. 31 ఎంక్యూ-9బీ కొనుగోలు అభ్యర్థన లేఖ జారీని ఆయన ఆహ్వానించారు.

జూన్ 23 మోడీ వాషింగ్టన్‌లో పర్యటించారు. భారత్‌లో జీఈ ఎఫ్-414 జెట్ ఇంజిన్లు, హెచ్ఏఎల్ యుద్ధ విమానం ఎంకె 2 తయారీకి ఒప్పందాలను ప్రకటించారు.

2024

30 రేడియో సిస్టమ్‌లు, ఇతర ఎక్విప్‌మెంట్, ఎంహెచ్-60ఆర్ మల్టీ మిషన్ హెలికాప్టర్‌కు సపోర్ట్‌ను 1.17 బిలియన్ డాలర్లకు విక్రయించే అవకాశమున్నదని కాంగ్రెస్‌కు బైడెన్ యంత్రాంగా తెలిపింది. అలాగే, 175 మిలియన్ డాలర్ల విలువ చేసే 53 ఎంకె54ఎంఓడీ0 లైట్‌వెయిట్ టోర్పెడోలను విక్రయించనున్నట్టు వివరించారు.



2025

ప్రధాని మోడీతో సమావేశం అనంతరం.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. భారత్‌కు యూఎస్ మిలిటరీ సేల్స్‌ను పెంచుతుందని చెప్పారు. ఆశ్చర్యకరంగా.. భారత్‌కు ఎఫ్-35 యుద్ధ విమానాలు ఆఫర్ చేశారు.

రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

మిర్చి రైతులకు ధర లేక నష్టపోతున్నారు

క్వింటాకు కనీసం రూ.25 వేలు అమలు చేయాలి

ఫార్మా రైతులపై ప్రభుత్వ ప్రతాపం వద్దు

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

పేదలకు ఇండ్ల స్థలాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ జనాభాకు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లపై వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టి అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే ఆ దిశగా ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. తద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. రాష్ట్రంలో మిర్చి రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.25 వేలు పలికిన క్వింటా మిర్చి ధర ప్రస్తుతం మార్కెట్‌లో రూ. 10 వేలకు పడిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కనీసం క్వింటాకు రూ.25వేలు చెల్లించి మిర్చి రైతులను ఆదుకోవాలన్నారు. రంగారెడ్డి జిల్లాలో అమలు చేస్తున్న ఫార్మా కోసం మరింత భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటున్నదనీ, రైతుల అంగీకారం లేకుండా భూములు తీసుకునే హక్కు సర్కారుకు లేదని తెలిపారు. ఫార్మాను రద్దు చేస్తామని గత ఎన్నికల్లో చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రద్దు చేయకపోగా, ఇప్పుడు భూసేకరణ చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దనీ, ఒకవేళ కాదని ప్రభుత్వం ముందుకు సాగితే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



పేదలకు ఇండ్ల స్థలాల కోసం ఇచ్చిన భూములను రామోజీ తన ఆధీనంలో పెట్టుకొని పేదలను అడ్డుకుంటున్నారనీ, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పేదలందరికీ ఇండ్ల స్థలాలు చూపించాలని తెలిపారు. లేకుంటే ఆ భూముల్లో ఎర్రజెండాలు పాతి అక్కడే గుడిసెలు వేసి నివాసం ఉంటామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను రద్దు చేశారన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ అమలు చేస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందనీ, వెంటనే దానిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. అనేక హామీల అమలు కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి. యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, సామెల్, రామ్‌చందర్, నరసింహ, కందుకూరి జగన్, జగదీశ్, జిల్లా నాయకులు జంగయ్య, అలంపల్లి నరసింహ, బుగ్గ రాములు, జగన్, బాలరాజ్, దేవేందర్, పెంటయ్య, శేఖర్ పాల్గొన్నారు.

సంపాదకీయం

కార్పొరేట్లకు రెడ్ కార్పెట్

చట్టాలన్నీ ఉన్నోళ్ల చుట్టాలేననేది మనం తరచూ వింటున్న మాటే కాదు, పదే పదే నిజమవుతున్న మాట కూడా. అయితే చీకట్లో దీపంలా ఈ చట్టాలను ప్రజాపక్షం చేస్తున్న ఘటనలూ లేకపోలేదు. కానీ ఇలాంటివి బహు అరుదు. ప్రగతిశీల, వామపక్ష శక్తుల పాలనలో తప్ప బూర్జువా పార్టీల పాలనలో వాటిని చూడలేం. ఇటీవల వెలువడిన తాజా వార్తలు కొన్ని దీన్ని మరోసారి రుజువు చేస్తున్నాయి. అందులో మొదటిది.. అమెరికాలో విదేశీ అవినీతి కార్యకలాపాల చట్టం (ఎఫ్‌సీపీఏ-1977) అమలును నిలిపివేయడం. రెండవది, ఒక సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం ఏకంగా సరిహద్దు భద్రతా నిబంధనలనే సవరించడం. మూడవది, శ్రీలంకలోని పవన విద్యుత్ ప్రాజెక్టుల నుంచి అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ వైదొలగడం. ఈ మూడు వార్తలూ భారత అపర కుబేరుడు అదానీకి సంబంధించినవే కావడం గమనార్హం.

సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం ఆంధ్రా, ఒడిశా, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జమ్మూకశ్మీరు అధికారులకు అదానీ గ్రీన్ సంస్థ రూ.2,100 కోట్లు ముడుపులుగా ఇచ్చిందని.. లంచాల వ్యతిరేక చట్టాలకు కట్టుబడి ఉంటామని ఇచ్చిన హామీని అతిక్రమించి ఈ ప్రాజెక్టుల కోసం అమెరికాలో రుణసేకరణ చేసిందని.. గతేడాది నవంబరులో జో బైడెన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెరికా న్యాయశాఖ గుర్తించడం, ఆమేరకు తమ విదేశీ అవినీతి కార్యకలాపాల చట్టం కింద కేసులు నమోదు చేయడం తెలిసిందే. కానీ అమెరికా తాజా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్..ఏ చట్టం కింద అదానీని ప్రాసిక్యూట్ చేయాల్సివుందో ఆ చట్టం అమలునే ఇప్పుడు నిలిపివేశారు. ఈ కేసులతో స్వదేశంలో, విదేశాల్లో తీవ్ర ఇరకాటంలో పడిన అదానీకి భారీ ఊరట కలిగించారు. సరిగ్గా మోడీ అమెరికా పర్యటనకు ముందే ఈ చర్య చోటుచేసుకోవడంతో.. ఇది ప్రధాని ఆప్తమిత్రుడైన అదానీ కోసం ట్రంప్ ఇచ్చిన "అడ్వాన్స్ గిఫ్ట్" అంటూ వెల్లువెత్తుతున్న విమర్శలు సత్యదూరమేమీ కాదు. నరేంద్ర దామోదర మోడీ, డొనాల్డ్ ట్రంపుల "అపూర్వ మైత్రి" కారణంగా అదానీకి లభించిన ఈ ఉపశమనం... పొట్టకూటికోసం అమెరికా వెళ్లిన అసంఖ్యాకులైన వలసదారులకు లభించకపోవడం వైచిత్రి!

> కేవలం ఒక వ్యక్తి కోసం చట్టాల అమలును నిలిపివేయడం, భద్రతా నిబంధనలనే సవరించడం సంపన్నుల కోసం తప్ప సామాన్యుల కోసం సాధ్యమవుతుందా? మిశ్రమ ఆర్థికవ్యవస్థతో మొదలైన స్వతంత్ర భారత ప్రస్థానం.. కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ స్వాగతాలు పలికే దశకు చేరుకుంది. దేశానికి కీలకమైన రంగాల్లో ఒకప్పుడు ప్రభుత్వమే కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ప్రపంచీకరణ, సరళీకరణ పేరుతో పూర్తిగా ఆ కాడిని పక్కన పడేశాక బడా కార్పొరేట్లదే రాజ్యమైపోయింది. కోటానుకోట్ల పెట్టుబడులతో దేశ ఆర్థికవ్యవస్థను, ప్రభుత్వాలనే శాసించే స్థాయికి అవి విస్తరించాయి.



ఇదిలావుంటే భారత ప్రభుత్వమేమైనా తక్కువతిందా... ఇదే అదానీకి చెందిన సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం సరిహద్దు భద్రతా నిబంధనలనే సవరించేసింది! ఈ విషయమై 'గార్డియన్' పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. అదానీ సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద సౌర విద్యుదుత్పత్తి ప్లాంటును గుజరాత్ లోని ఖావ్‌డాలో నిర్మిస్తోంది. 2020 లో ప్రధాని మోడీ స్వయంగా ఈ ప్రాజెక్టును ఆవిష్కరించారు. అయితే, రక్షణ శాఖ నిబంధనల ప్రకారం దేశసరిహద్దు నుంచి పది కిలోమీటర్ల వరకు ఎలాంటి భారీ ప్రాజెక్టులు, నిర్మాణాలు, రోడ్లు నిర్మించడానికి వీల్లేదు. కానీ ఈ ఖావ్‌డా ప్రాజెక్టు పాకిస్థాన్ సరిహద్దుకు కేవలం కిలోమీటరు దూరంలోనే ఉంది. అయినప్పటికీ అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాలే ఉండటంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన అనుమతులను, భూములను కేటాయించటమేగాక.. కఠినమైన జాతీయ భద్రతా నిబంధ నలను కూడా సవరించాయని 'గార్డియన్' తన కథనంలో పేర్కొంది. ఇలా కేవలం ఒక వ్యక్తి కోసం చట్టాల అమలును నిలిపివేయడం, భద్రతా నిబంధనలనే సవరించడం సంపన్నుల కోసం తప్ప సామాన్యుల కోసం సాధ్యమవుతుందా? మిశ్రమ ఆర్థికవ్యవస్థతో మొదలైన స్వతంత్ర భారత ప్రస్థానం.. కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ స్వాగతాలు పలికే దశకు చేరుకుంది. దేశానికి కీలకమైన రంగాల్లో ఒకప్పుడు ప్రభుత్వమే కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ప్రపంచీకరణ, సరళీకరణ పేరుతో పూర్తిగా ఆ కాడిని పక్కన పడేశాక బడా కార్పొరేట్లదే రాజ్యమైపోయింది. కోటానుకోట్ల పెట్టుబడులతో దేశ ఆర్థికవ్యవస్థను, ప్రభుత్వాలనే శాసించే స్థాయికి అవి విస్తరించాయి. ఈ తిమింగలాల ధాటిని తట్టుకుని నిలబడగల దమ్మూధైర్యం ప్రభుత్వాలకు లేకపోగా వారి కనుసన్నల్లో మెలుగుతూ వారి అనుకూల విధానాలతో "జీ హుజూర్" అంటున్నాయనడానికి ఇవి తార్కాణాలు.

ఇక మూడవది ఇందుకు భిన్నమైనది. శ్రీలంకలోని పవన విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వైదొలుగుతున్నట్టు అదానీ గ్రూపు వెల్లడించింది. లంచాలు ముట్టజెప్పి విద్యుత్ ఒప్పందాలు చేసుకుందని అదానీ గ్రూపుపై అమెరికాలో కేసులు నమోదవ డమేగాక, ఈ ప్రాజెక్టుల కోసం భారత ప్రధాని మోడీ గత శ్రీలంక ప్రభుత్వాలను పరోక్షంగా ప్రభావితం చేశారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆ దేశ నూతన అధ్యక్షుడు, వామపక్ష నేత దిసనాయకే ప్రభుత్వం అదానీ సంస్థతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు ప్రకటించింది. అవినీతిని నిర్మూలించి, దేశాన్ని వృద్ధి పథంలో నడిపిస్తాననే హామీకి అనుగుణంగా అదానీ ప్రాజెక్టులపై సమీక్ష ప్రారంభించింది. ఇది అదానీ గ్రూప్‌నకు ఊహించని భారీ ఎదురుదెబ్బ. అందుకే అదానీ గ్రూపు తాజాగా శ్రీలంకలో విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అయినా అదానీ గ్రూప్ కంపెనీలు ప్రతిపాదిస్తున్న ఖర్చులో దాదాపు మూడింట రెండొంతుల ధరకే చిన్నచిన్న పునరుత్పాదన ఇంధన సంస్థలు విద్యుత్తును అందిస్తుంటే.. అదానీతో అంటకాగడానికి అదేమీ మోడీ సర్కారు కాదు కదా..! ప్రజాపక్షం వహించే ఏ ప్రభుత్వమూ అలా చేయదని శ్రీలంక ప్రభుత్వం నిరూపించింది. చట్టాలు అసంఖ్యాకులైన ప్రజల ప్రయోజనం కోసమా? లేక గుప్పెడుమంది పెట్టుబడిదారుల కోసమా? అన్నది వాటిని ఉపయోగించే పాలకపార్టీల వర్గస్వభావాన్ని, విధానాలను బట్టి ఉంటుందనడానికి ఇదో నిదర్శనం.

కార్మికవర్గం - కార్మికవర్గ పార్టీ



డా॥ కె.హేమలత

మోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2025 ఏప్రిల్‌లో కార్మిక కోడ్(లేబర్‌కోడ్)లను ప్రకటించేందుకు ఏర్పాట్లు ప్రారంభించింది. 2019లో రెండోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం వెంటనే "కార్మిక చట్టాల సంస్కరణలను"దాని అత్యంత ప్రాధాన్యతలలో ఒకటిగా గుర్తించింది. ప్రస్తుతం ఉనికిలో ఉన్న 29 కార్మిక చట్టాల్ని నాలుగు లేబర్‌కోడ్‌లుగా విలీనం చేసి, తనకున్న ఆధిక్యతనుపయోగించి 2019-20లో పార్లమెంట్‌లో వాటిని ఆమోదించింది. కానీ కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక, స్వతంత్ర అఖిల భారత సమాఖ్యలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్మిక వర్గ తీవ్ర ప్రతిఘటన కారణంగా, ప్రభుత్వం, లేబర్‌కోడ్‌లను ప్రకటించి, ఇప్పటికీ అమలు చేయలేకపోయింది. మూడోసారి అతితక్కువ పార్లమెంట్ స్థానాలతో అధికారంలోకి వచ్చినప్పటికీ, మోడీ ప్రభుత్వం లేబర్‌కోడ్‌లను అమలును వేగవంతం చేయడానికి ముందుకెళ్తోంది. మోడీ ప్రభుత్వం మనుగడ సాగించడానికి ఊతమిస్తున్న టీడీపీ, జేడీ(యు)లాంటి ప్రాంతీయ పార్టీలు ఈ ప్రభుత్వ చర్యలకు మద్దతిస్తున్నాయి.అందుకే బీజేపీ ప్రభుత్వం కార్మికవర్గ వ్యతిరేకతను విస్మరించి, కార్మికుల ప్రాథమిక హక్కుల్ని కాలరాసే ధైర్యం చేస్తోంది.

"కార్మిక చట్ట సంస్కరణలు" నయా ఉదారవాద విధానాల్లో ఒక ప్రధానమైన భాగమనీ, 1991 కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానాలను అధికారికంగా అమలు చేసిన నాటినుండి ఇవి ప్రభుత్వ ఎజెండాలో ఉంటున్నాయని గమనించాల్సిన అవసరం ఉంది. కేంద్రంలో వరుసగా ఉన్న కాంగ్రెస్ లేదా బీజేపీ ప్రభుత్వాలు పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాల కోసం కార్మికులు కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కుల్ని లేకుండా చేసేందుకు కార్మికచట్టాల్ని సవరించడానికి ప్రయత్నిస్తున్నాయి. యాజమాన్యాలకు "నియామకం, తొలగింపు"ను సులభతరం చేయడానికి, రోజుకు పన్నెండు గంటల వరకు పనిని పెంచడానికి, లేబర్‌కోడ్‌లను అధికారికంగా ప్రకటించడానికి ముందే కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం మినహా, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టీల నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక వివాదాల చట్టాన్నిఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాయి.

కార్మిక చట్ట సంస్కరణలపై వ్యతిరేకత

కేవలం వామపక్ష పార్టీలు మాత్రమే పార్లమెంట్ లోపల, బయట కూడా కార్మిక వ్యతిరేక కార్మిక చట్ట సంస్కరణల్ని, నయా ఉదార వాద విధానాలను వ్యతిరేకిస్తున్నాయి. గడచిన మూడు దశాబ్దాల కాలంలో ఈ విధానాలకు వ్యతిరేకంగా ఉమ్మడి కార్మికోద్యమం నిర్వ హించిన 22 సాధారణ సమ్మెలతో సహా కార్మిక వర్గ పోరాటాలకు, వామపక్షాలు ముఖ్యంగా సీపీఐ(ఎం)అండగా నిలిచాయి.పార్టీ 24వ అఖిల భారత మహాసభల సందర్భంగా ఇటీవలే విడుదల చేయబడిన రాజకీయ ముసాయిదా తీర్మానం, నయా ఉదారవాద పాలనలో పెరిగిన కార్మిక వర్గ దోపిడీని ప్రత్యేకంగా ప్రస్తావించింది."కార్మిక వర్గం కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడిని" కూడా అది గుర్తించింది. అదే విధంగా ఐక్య కార్మిక సంఘాల పోరాటబలంతో అపఖ్యాతి పాలైన నాలుగు లేబర్ కోడ్ల అమలు నిలిచి పోయినప్పటికీ,మోడీ ప్రభుత్వం, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు వాటి విధానాల ద్వారా కార్మికుల నియామకపు విధానాల్లో దోపిడీతో కూడిన మార్పుల్ని ఖాయం చేసిన విషయాన్ని కూడా ముసాయిదా గుర్తించింది. నయా ఉదారవాద విధానాల్లో ప్రధాన భాగంగా ఉన్న ఒప్పంద కార్మిక నియామక (కాంట్రాక్టురైజేషన్ ఆఫ్ లేబర్) ప్రక్రియ, సంఘటిత ఉత్పాదక కార్మిక శక్తిలో కాంట్రాక్ట్ కార్మికుల పెరుగుదలతో తీవ్రమైంది.

కార్మికులకు ప్రమాదకరమైన పని పరిస్థితులకు దారితీసే విధంగా, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కుపై దాడి చేయడం, ఓవర్ టైం లేకుండా ఏకపక్షంగా పని గంటలు పెంచడం, కనీస వేతనాలను నిర్ధారించక పోవడం ద్వారా సులభ వ్యాపారం పేరుతో బూర్జువా పార్టీల నాయకత్వంలోని ప్రభుత్వాలు పెద్ద పెద్ద కంపెనీలకు ఏ విధంగా మద్దతిస్తున్నాయో రాజకీయ ముసాయిదా తీర్మానం ఎత్తిచూపింది.కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు ఉదాహరణగా: స్కీం వర్కర్లు, అంగన్వాడీ ఉద్యోగులు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికుల లాంటి వారు ఎక్కువగా మహిళలే ఉన్నారు, కానీ వీరిని



కనీసం కార్మికులుగా గుర్తించడం లేదని కూడా రాజకీయ ముసాయిదా తీర్మానం ఎత్తిచూపింది.

సీపీఐ(ఎం) రాజకీయ ముసాయిదా తీర్మానం, కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడానికి, సంఘటిత రంగంలోని కాంట్రాక్ట్ కార్మికులకు, ఉత్పాదక, వ్యూహాత్మక పరిశ్రమల్లోని కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీలు, కార్యకర్తలకు పిలుపునిచ్చింది. ప్రత్యామ్నాయ విధానాల కోసం నిరంతర ప్రజా, వర్గ పోరాటాలను నిర్మించాలనీ, జీవనోపాధి హక్కు,లాభదాయకమైన ఉపాధి, న్యాయమైన వేతనాలు, గృహవసతి, సామాజిక భద్రత, సార్వత్రిక వృద్ధాప్య పెన్షన్, సమానపనికి సమాన వేతనంతో పాటు మహిళలకు సమాన హక్కులు, మహిళలపై జరుగుతున్న నేరాలకు కఠిన చర్యలు, రహస్య బ్యాలెట్ ద్వారా కార్మిక సంఘాల గుర్తింపు, యాజమాన్యంలో కార్మికులకు ప్రాతినిధ్యం, ముఖ్యంగా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయడంపై దృష్టి పెట్టాలని కూడా ముసాయిదా దిశానిర్దేశం చేసింది. నయా ఉదారవాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రచారాలు, పోరాటాలు నిర్వహించాలని, గ్రామీణ, పట్టణ పేదలు, కార్మిక వర్గం, వారి జీవనోపాధి సమస్యలపై పోరాటాలు తీవ్రతరం చేయాలని, ప్రజాస్వామ్యంపై జరిగే నిరంకుశ దాడికి, హిందూత్వ మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రచారం, పోరాటాలు నిర్వహించాలని రాజకీయ ముసాయిదా తీర్మానం ప్రతిపాదించింది. పెద్ద పెట్టుబడిదారుల లాభాల కోసం దోపిడీని పెంచడానికి ఉద్దేశించ బడిన నయా ఉదారవాద విధానాలను, లేబర్ కోడ్ లను వ్యతిరేకించడంలో సీపీఐ(ఎం) స్పష్టమైన వైఖరిని, కార్మికులు నేడు నాలుగు కార్మిక కోడ్‌ల అమలును ప్రతిఘటించడానికి పెద్దపోరాటానికి సిద్ధమవుతున్న తరుణంలో వారికి తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి కార్మిక సంఘాల వేదిక మార్చి 18న ఢిల్లీలో ఒక జాతీయ సదస్సును నిర్వహించి, దేశ వ్యాప్తంగా సాధారణ సమ్మె తేదీని ప్రకటించాలని నిర్ణయం తీసుకుంది. ప్రచారానికి, సమ్మెకు ఇచ్చే మద్దతు వల్ల కార్మిక వర్గంలో పార్టీని, పాలనలో ప్రస్తుత కార్పోరేట్, మతోన్మాదాల బంధం దూకుడుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా జరిగే ప్రజా పోరాటాలను బలోపేతం చేస్తుంది.

> తెలంగాణ రాష్ట్ర పార్టీ మహాసభ సందర్భంగా నిధుల కోసం ఇచ్చిన పిలుపునకు కార్మికుల స్పందన మంచి ఉదాహరణ. పార్టీ మహాసభ జరిగిన సంగారెడ్డిలో బహుళజాతి కంపెనీలతో పాటు కొన్ని పరిశ్రమల్లో కార్మిక సంఘాలకు నాయకత్వం వహిస్తున్న పార్టీ నాయకులు కార్మికుల ప్రతిస్పందనకు పొంగిపోయారు. పార్టీ బ్యానర్లు ప్రదర్శిస్తూ సమావేశాల్లో పార్టీ విధానాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పార్టీ వైఖరి, పాలకవర్గాల కార్మికవర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాల గురించి వివరించారు. ఇంతకు ముందు ఒక్కరోజు వేతనం లేదా వెయ్యి, రెండు వేల రూపాయల విరాళాలిచ్చిన కార్మికులు ఈ మహాసభ సందర్భంగా ఐదు వేల నుంచి పది వేలు, కొందరు తమ నెల వేతనాన్ని కూడా ఇచ్చారు. పారిశ్రామిక ప్రాంతంలో 30నుంచి 40 మంది కార్మికులు 38 రోజుల పాటు ఇంటింటికీ నిధి వసూలు చేసే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

మార్క్సిజం, లెనినిజాలకు కట్టుబడిన కార్మిక వర్గ పార్టీగా కార్మికవర్గానికి, పెట్టుబడిదారీ సమాజపు స్వతస్సిద్ధమైన దోపిడీ లక్షణం, పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభ సమయంలో దాని తీవ్రత గురించి పార్టీ అవగాహన కల్పించాలి. ప్రత్యామ్నాయ విధానాలతో పాటు ప్రత్యామ్నాయ సమాజాన్ని, సోషలిస్టు వ్యవస్థలు ఎలా ఉంటాయో తెలియజెప్పి, వీటిని సాధించడంలో కార్మికవర్గం తన పాత్రను పోషించేట్టు ప్రేరేపించాలి.

కార్మికుల్లో జరిగిన ప్రచారానికి స్పందన

కార్మిక వర్గం తన తక్షణ ఆర్థిక డిమాండ్ల పట్ల మాత్రమే ఆసక్తిగా ఉంటుంది, రాజకీయాల పట్ల ముఖ్యంగా వామపక్షాలంటే విముఖత కలిగి ఉంటుందనే అభిప్రాయం ఉంది. ఈ అవగాహన వల్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ విధానాలతో కార్మికుల్ని సంప్ర దించకుండా నిరుత్సాహపడుతున్నారు. అయితే ఇది వాస్తవం కాదని వివిధ రంగాల్లో, పలు సందర్భాల్లో ఇటీవలి కొన్ని అనుభవాలు తెలియ జేస్తున్నాయి. అధికారంలోని బూర్జువా పార్టీలనుసరిస్తున్న విధానాలతో అసంతృప్తితో ఉన్న కార్మికులకు ప్రత్యామ్నాయ విధానాలు లేకపోవడం వల్ల నిరాశ చెందుతున్నారు.కానీ వారిని కలిసి, వారి సమస్యలపై పార్టీ వైఖరిని వివరించినప్పుడు చాలా మంది ఆసక్తి చూపుతూ,పార్టీ పిలుపులకు స్పందిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర పార్టీ మహాసభ సందర్భంగా నిధుల కోసం ఇచ్చిన పిలుపునకు కార్మికుల స్పందన మంచి ఉదాహరణ. పార్టీ మహాసభ జరిగిన సంగారెడ్డిలో బహుళజాతి కంపెనీలతో పాటు కొన్ని పరిశ్రమల్లో కార్మిక సంఘాలకు నాయకత్వం వహిస్తున్న పార్టీ నాయకులు కార్మికుల ప్రతిస్పందనకు పొంగిపోయారు. పార్టీ బ్యానర్లు ప్రదర్శిస్తూ సమావేశాల్లో పార్టీ విధానాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పార్టీ వైఖరి, పాలకవర్గాల కార్మికవర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాల గురించి వివరించారు. ఇంతకు ముందు ఒక్కరోజు వేతనం లేదా వెయ్యి, రెండు వేల రూపాయల విరాళాలిచ్చిన కార్మికులు ఈ మహాసభ సందర్భంగా ఐదు వేల నుంచి పది వేలు, కొందరు తమ నెల వేతనాన్ని కూడా ఇచ్చారు. పారిశ్రామిక ప్రాంతంలో 30నుంచి 40 మంది కార్మికులు 38 రోజుల పాటు ఇంటింటికీ నిధి వసూలు చేసే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఇతర పార్టీల వారికి దగ్గరగా ఉండే కొందరు యూనియన్ నాయకులు, ఆ పార్టీకి చెందిన చురుకైన కార్యకర్తలు ఉదారంగా విరాళాలివ్వడమే కాకుండా వారి గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాలు మోస్తూ నిధి వసూలులో భాగస్వాములయ్యారు.

జపాన్ బహుళజాతి కంపెనీ తోషిబాలో గుర్తింపు సంఘ ఎన్నికల్లో యూనియన్ అధ్యక్షునిగా ఎన్నికైన మన పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పార్టీ రాష్ట్ర మహాసభ కోసం నిధులు ఇవ్వాలని అభ్యర్థిస్తూ ఒక లేఖ రాశడు. ఆ అభ్యర్థనకు ప్రతిస్పందిస్తూ 3600 మంది శాశ్వత, కాంట్రాక్ట్ కార్మికుల్లో మూడువేల మంది ఇరవై లక్షల రూపాయలు మహాసభ కోసం విరాళమిచ్చారు. చిన్న కంపెనీ అయిన చార్మినార్ బ్రివరీస్‌లో కేవలం 114 మంది శాశ్వత కార్మికులు ఒక్కొక్కరు పది వేల నుండి యాభై వేల రూపాయల వరకు మొత్తం 21 లక్షల విరాళం ఇచ్చారు. ఇటీవలే ఒప్పందం పై సంతకాలు అయిన సినర్జీలో కార్మికులు వారి నెల వేతనంపై పెరిగిన వేతనాన్ని విరాళంగా ప్రకటించి మొత్తం 19 లక్షల విరాళమిచ్చారు. దీనికి అదనంగా వారు ఓవర్ టైం పని చేసి, అందుకు వారు పొందిన అదనపు వేతనాన్ని మొత్తం ఐదు లక్షల విరాళం అందించారు. క్రౌన్, మహీంద్రా అండ్ మహీంద్రా, యునైటెడ్ బ్రివరీస్ లాంటి ఇతర అనేక కంపెనీల కార్మికులు కూడా ఇదే విధంగా స్పందించారు.సంఘటిత రంగంలోని కార్మికులు మాత్రమే కాక,స్కీం వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికులు కూడా పెద్ద మొత్తంలో విరాళాలు అందజేశారు. అనేకమంది ఆశాలు నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించారు.పార్టీ కార్యకర్తల నేతృత్వంలో ప్రతీ కార్మిక సంఘం నుండి నిధి వసూలు చేయాలనే లక్ష్యం పూర్తిగా నెరవేరడం గమనించదగిన విషయం. కర్నాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని ఐటీ ఉద్యోగుల సంఘం నుండి కూడా ఇలాంటి అనుభవాన్నే గమనించవచ్చు.

దేశవ్యాప్తంగా తమ డిమాండ్లపై మిలిటెంట్ పోరాటాల్లో భాగస్వాములవుతున్న అంగన్వాడీ ఉద్యోగులు, ఆశాలు కూడా ఇదే రీతిలో ప్రతిస్పందిస్తున్నారు. వారి పోరాటాలు, కృషికి అందిస్తున్న పార్టీ మద్దతు, పార్టీ విధానాల గురించి వారిలో అవగాహన కల్పిస్తుంది. దేశంలో ఉన్న మొత్తం కార్మికుల సంఖ్యతో పోల్చితే కార్మికుల జీవనోపాధి, వారి జీవన పరిస్థితులపై నయా ఉదారవాద విధానాల ప్రభావానికి వ్యతిరేకంగా జరుగుతున్న మిలిటెంట్ ఉద్యమాల్లో భాగస్వాములవుతున్న కార్మికుల సంఖ్య కచ్చితంగా తక్కువగానే ఉంటుంది. కానీ అవి కార్మికవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి, శ్రామిక జీవుల అనుకూల వర్గ శక్తుల పరస్పర సంబంధాల్ని మార్చే అవకాశాల్ని సూచిస్తాయి. పార్టీ 24వ మహాసభ రాజకీయ ముసాయిదా తీర్మానాన్ని యూనియన్ కార్యకర్తల్లోకి, సాధారణ కార్మికుల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలి. సాధారణ ప్రజల్ని ప్రభావితం చేసే వివిధ అంశాలపై పార్టీ వైఖరిని, దాని విధానాల్ని అర్థం చేసుకునే విధంగా వారికి సహాయపడాలి.


("పీపుల్స్ డెమోక్రసీ" సౌజన్యంతో)

అనువాదం : బోడపట్ల రవీందర్, 9848412451

బంజారాల మార్గదర్శి, ఆధ్యాత్మిక గురువు, తాత్వికవేత్త సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి నేడు. ఒకప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఆయన జయంతి ఉత్సవాలను బంజారా జాతి ప్రజలు నేడు గల్లీ నుంచి ఢిల్లీ దాకా జరుపుకుంటున్నారు. ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఎన్ఐటి వంటి విద్యాసంస్థల్లో, విదేశాల్లో చాలాచోట్ల ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని జరుపుతూ ప్రతియేటా కోటి రూపాయలు ఉత్సవాలకు కేటాయిస్తున్నది. బంజారా ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్సవాల్లో పాల్గొనడానికి స్పెషల్ హాలిడేను ప్రకటిస్తున్నది. అయితే సేవాలాల్ గురించి, ఆయన బంజారాలకు చేసిన బోధనల గురించి నేటితరం వారు తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది.

సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 1739 ఫిబ్రవరి 15న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాంజీ నాయక్ తండా గుత్తి, బళ్లారి ప్రాంతంలో భీమా నాయక్,ధర్మిణిబాయి దంపతులకు జన్మించాడు న్యాయాన్ని, నిజాయితీని, ధర్మబద్ధమైన జీవితాన్ని ప్రజల్లో ప్రోత్సహించారు. బంజారాలు మంచి మార్గంలో నడవాలని, దుర్మార్గాన్ని పాటించాలని ఉద్బోధించారు. అలాగే కుల, మత భేదాలను తొలగించి సమానత్వాన్ని కోరారు. బంజారా ప్రజల అభ్యున్నతికి ప్రత్యేకంగా తన బోధనలను

బంజారాల మార్గదర్శి సంత్ శ్రీ సేవాలాల్



అంకితమిచ్చారు. సమాజం అభివృద్ధి చెందాలంటే కష్టపడి పనిచేయాలని, అందుకు నిరంతరం ప్రయత్నించాలనే సందేశాన్ని ఇచ్చారు. మానవులు స్వశక్తితో జీవించాలి, శ్రమకే అధిక ప్రాముఖ్యత ఉంటుందని ఆయన హితబోధనలో సారాంశం. ప్రజలకు ఆరోగ్యం, జీవనోపాధి సాధించడానికి, దానికి అవసరమైన కృషి మేధస్సు, తెలివితేటల ద్వారా పొందు పర్చుకోవాలన్నారు. వృద్ధులు, అనాథలు, అవసరమైన వారికి సహాయం చేయాలని ఉపదేశించారు.

నేడు బంజారాల్లో ఉన్న ప్రధాన సమస్యలు భూములపై హక్కు లేకపోవడం, విద్యావిషయాల్లో అనుకున్నస్థాయి లేకపోవడం. ఇవన్నీ కూడా సేవాలాల్ చేసిన బోధనల ద్వారా స్ఫూర్తి పొందుతూ సాధించుకోవాలి. ఎందుకంటే, చాలా రాష్ట్రాల్లో కొంతమంది జంబారాలు తీవ్ర నిరాధారణకు గురవుతున్నారు. వారి అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. వారికి మౌలికమైన సమస్య భూమి, సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలిచ్చే వరకు పాలకులపై పోరాడాలి. అలాగే గోర భోలిని ఎనిమిదో షెడ్యూల్ చేర్చాలని, సేవాలాల్ మహరాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, ఆయన విగ్రహాన్ని పార్లమెంట్ ముందు ప్రతిష్టించాలని బంజారాలు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నారు.వాటిని అమలు చేసేలా పాలకులపై ఒత్తిడి తీసుకురావాలి.

సంత్ సేవాలాల్ మహరాజ్ బోధనలు కేవలం బంజారా సమాజానికే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆయన బోధనల్లో ఉన్న సత్యాలు నేటికీ ప్రాసంగికంగా ఉంటాయి.ఏకజాత్, ఏకవత్, ఏకసత్ నినాదంతో బంజారాలు మరింత ముందుకెళ్లి తమ హక్కులను కాపాడుకుంటూ సంస్కృతిని పరిరక్షించుకోవాలి. "స్వయం శ్రద్ధ, కృషి, న్యాయం ద్వారా మాత్రమే మానవ సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లగలము" అని చెప్పిన మహరాజ్ ఆశయాలను నెరవేర్చేందుకుగాను ఆయన చెప్పిన మార్గాలను అనుసరించాలి. విద్య, ఆర్థికాభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ఆయన ఆశయాల్ని సాకారం చేయాలి.

- ఎ.శంకర్‌నాయక్, 911071664

సహన హిందూమతం- విద్వేష హిందుత్వం



టి.హరికృష్ణ
9494037288

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు శ్రీ రంగరాజన్‌పై ఈనెల ఏడున కొందరు వ్యక్తులు ఆయన ఇంట్లోకి చొరబడి దాడి చేశారు. తమని తాము శ్రీరాముని వంశానికి చెందినవారమని చెప్పుకున్న ఆ గుంపు, 'రామరాజ్య స్థాపన కోసం మాకు ఆర్థికంగా సహాయం చేయాలని, మేము ఏర్పాటు చేసుకున్న శ్రీరామ సైన్యంలోకి ఇక్ష్వాకు వంశస్తులను ఎంపిక చేయించాలని' రంగరాజన్‌ని డిమాండ్ చేసి, దానికి ఆయన నిరాకరించి నందుకు ఆయనపై భౌతిక దాడి చేశారు. హిందూత్వ భావజాలానికి ప్రతినిధులుగా వ్యవహరించే వారంతా ఇలాంటి దాడులు గతంలో ఎన్ని జరిగినా నోరు మెదపలేదు, కానీ ఈరోజు రంగరాజన్ పైన జరిగిన దాడిని మాత్రం మూకుమ్మడిగా ఖండిస్తూ వస్తున్నారు కానీ,నిజానికి ఇది మొదటి దాడి కాదు, ఇలా విద్వేషంతో జరుగుతున్న దాడుల పరంపరలో చివరిది కూడా కాకపోవచ్చు. ఒకప్పుడు ఉత్తర భారతదేశంలో మాత్రమే ఇలాంటి మూక దాడులు జరిగేవి. అవి క్రమంగా దక్షిణభారతానికి కూడా దిగుమతి అయిపోతున్నాయి. హిందూధర్మ పరిరక్షణ కోసం, హిందూరాష్ట్ర స్థాపన కోసం తాము చేసే ప్రయత్నానికి సహకరించమని పలువురు హిందువులు గౌరవంగా చూసే, పేరు ప్రఖ్యాతులు గల వ్యక్తి పైన దాడి చేయడం ఈ ఘటనలో కొత్త అంశం.

ఎవరైనా హిందూ మతాన్ని అగౌరవ పరుస్తున్నారని, మతానికి నష్టం కలిగిస్తున్నారని ఆరోపించి, అలా నష్టం కలిగించిన వారిని శిక్షించే పని కూడా తామే చేయడం ఇప్పటివరకు చూశాం. ఇటీవల తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై జరిగిన దాడి కూడా మత విశ్వాసాలను ఆయన గౌరవించలేదన్న ఆరోపణ మీదనే. ఇప్పుడు మాత్రం హిందూ ధర్మాన్ని మనసా వాచా కర్మణా ఆచరించే అర్చకుడి పైనే దాడి జరిగిందంటే ఉన్మాద స్థితిలో ఉన్న మనుషులు ఏం



చేయగలరో గ్రహించవచ్చు. ఆ ఉన్మాదం తమ సొంత మార్గం, తమ సొంత ఆలోచన, తమకున్న అభిప్రాయాలు తప్ప మరో హేతుబద్ధమైన మాటను, భిన్నమైన అభిప్రాయాన్ని, పద్ధతిని వినదల్చుకోలేని స్థితికి చేరిందని అర్థం. మతోన్మాద మూకలు క్రమంగా విచక్షణ కోల్పోతూ తీవ్రవాద స్వభావాన్ని సంతరించుకుంటున్న సందర్భాన్ని కూడా ఈ దాడి తెలియజేస్తున్నది. ఒకసారి విద్వేషంతో కూడిన భావజాలాన్ని తలకెక్కించుకున్న వ్యక్తి ఇక ఆ ఉన్మాదానికి కారణమైన వ్యక్తులు నియంత్రించాలనుకున్నప్పటికి వీల్లేని స్థితిలోకి వెళ్తే సమాజం ఎంత సంఘర్షణాత్మకమైన దశలోకి చేరుతుందో చెప్పటానికి ఇదో తిరుగులేని ఉదాహరణ.

ఇది అత్యంత హేయమైన చర్య. బహుశా వారికి రంగరాజన్, అతను ఆలయాన్ని నడిపే పద్ధతి, ఆయనకి ఈ వ్యవస్థ పట్ల గల గౌరవం కూడా వారికి నచ్చలేదేమో! అంటే వచ్చిన వారికి భారత రాజ్యాంగంపైన, న్యాయవ్యవస్థ పైన విశ్వాసం లేదన్నది స్పష్టం. వారు తమ సొంత ఊహా ప్రపంచంలో,తమ సొంత రాజ్యాంగం అమలు కోసం ఒక ఉన్మాదంలో ఉన్న మూక. ఇది ఏ మత విశ్వాసాలనైనా కలిగి జీవించవచ్చని రాజ్యాంగం కల్పించిన హక్కుల పైన జరిగిన ప్రత్యక్ష దాడి. ఇది సాధారణ హిందూ మతస్తులపైన అదుపు తప్పిన హిందూత్వ విద్వేషం చేసిన దాడి. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి శిక్షపడేటట్లు చూసినంత మాత్రాన ఈ ప్రమాదం తప్పిపోదు. తెలంగాణలో ఇప్పటికీ ఇలాంటి విద్వేష దాడులు చాలాచోట్ల జరిగాయి. హేతువాదులపైన, అంబేద్కర్‌వాదులపైన ముస్లింలపైన, క్రిస్టియన్‌ల పైన చివరికి రంగరాజన్ లాంటి హిందూమత ప్రతినిధులపై కూడా దాడి జరిగే స్థితికి చేరుకున్నది. వీటిని విడివిడి ఘటనలుగా కాక దేశంలో ప్రబలుతున్న మత హింసా సంస్కృతిలో భాగంగా చూడాలి. తమకంటూ ఒక రామరాజ్య స్థాపన లక్ష్యంగా కలిగిన వీర రాఘవరెడ్డి ఈ దాడికి పాల్పడడానికి స్ఫూర్తి ఎక్కడి నుంచి వచ్చిందన్నది అసలు ప్రశ్న.ఈ రకమైన హింసాత్మక సంస్కృతి ఒక్కరోజులో ప్రబలింది కాదు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న ప్రధాన రాజకీయ భావజాలం ఉద్దేశపూర్వకంగా పెంచి పోషిస్తున్న సంస్కృతి ప్రతిఫలమిది.

హిందూమతంలో, ఇప్పుడు రెండు ప్రధాన ధోరణుల మధ్య తీవ్రమైన ఘర్షణ జరుగుతున్న చారిత్రక సందర్భంలో మనం ఉన్నాం. మనలో చాలామందికి మత విశ్వాసాలున్నాయి. ఆ విశ్వాసాలు అనేక విశ్వాసాల్లో భాగంగా ఉన్నాయి. అంతేకాదు భిన్నమైన విశ్వాసాలతో ఉన్న మనం, సామరస్యంతో ఎలా జీవించాలో కూడా మనం స్వతంత్ర ఉద్యమం నాటి నుంచి సాగైన ఒక సహన సంస్కృతికి అలవాటు పడి కూడా ఉన్నాం.స్వాతంత్ర్య ఉద్యమకాలం నాడు, ఉద్యమ ఆకాంక్ష అయిన స్వాతంత్ర్యం మాత్రమే కాదు, పరాయి పాలకులు ఉద్దేశపూర్వకంగా ప్రవేశపెట్టిన విభజన రాజకీయాలను ఎదుర్కోవలసి వచ్చింది. గాంధీతో సహా స్వాతంత్రోద్యమ నాయకత్వం చేసిన కృషి ఫలితంగా భిన్న వర్గాల మధ్య, భిన్న విశ్వాసాల మధ్య ఐక్యత సాధించటం ఎలా అన్నది కూడా ఒక ఆకాంక్షగా స్వాతంత్రోద్యమంలో అంతర్లీనంగా కొనసాగింది. పలుమార్లు భిన్న మతవిశ్వాసాల మధ్య ఘర్షణలు జరిగి విద్వేషం చెలరేగి మారణకాండకు దారితీసిన సందర్భాలనేకం. అయినప్పటికీ ఆనాటి నాయకత్వం వాటిని నిలువరించడానికి చేయవలసినంత కృషి చేసింది. తద్వారా మనం ఒక సహన సంస్కృతిని అలవర్చుకుని ఉన్నాం. ఇది మన దేశం, మన స్వతంత్ర ఉద్యమం మనకు నేర్పిన త్యాగనిరతి. దీనికి పూర్తి భిన్నంగా స్వతంత్ర ఉద్యమంతో, ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు విభజించటం, విద్వేషం నింపటం ద్వారా మాత్రమే అధికారంలో కొనసాగాలని చూస్తున్న దుస్థితి నేడు దాపురించింది.

ఇది ఒక వైపు ఇలా ఉండగానే రంగరాజన్‌పై దాడికి వచ్చిన శ్రీరామసేన ఏర్పాటు చేసిన వీర రాఘవరెడ్డి అనే వ్యక్తి తన యూ ట్యూబ్ ఛానల్‌లో చిత్రవిచిత్రమైన వీడియోలు పెట్టాడు. వాటిని చూసినప్పుడు అతను ఎలాంటి రాజ్యాన్ని స్థాపించడానికి ఆ సేన ఏర్పాటు చేశాడో మనం అర్థం చేసుకోవచ్చు. మన దేశానికి రాజ్యాంగం 1950 జనవరి 26న అమలైన నాటికంటే ముందే ఈ దేశంలో మనస్మృతి అనే రాజ్యాంగం ఉన్నదని, అది అసలు ఈ దేశపు రాజ్యాంగమని, ఇప్పుడు అమలవుతున్న రాజ్యాంగం మన భారతదేశపు విలువలకు సరిపోదని అతని ప్రగాఢ విశ్వాసం. నిజానికి ఈ విశ్వాసం అతనికి మాత్రమే లేదు ఈ దేశాన్ని ప్రస్తుతం పరిపాలిస్తున్న రాజకీయ పార్టీ సైద్ధాంతిక భావ జాలానికి కారణమైన సంస్థ కూడా ఇదే నమ్ముతూ ఉన్నది. అంటే ఏ సంస్థ అయితే రాజ్యాంగానికి వ్యతిరేకంగా, సమానత్వ సౌభ్రాతృత్వ, లౌకిక విలువలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నదో, గత వందేండ్లుగా ఏ భావజాలన్నీ అయితే నూరిపోస్తున్నదో దాన్ని వంట పట్టించుకున్నటువంటి యువత ఈరోజు ఈ దాడులకు పాల్పడుతున్నది.

ఈ ఘటనలు ఒక్క ఉత్తర భారతంలోనే జరగటం లేదు అవి దక్షిణాది కూడా క్రమంగా దిగుమతి అవుతున్నాయి. స్వాతంత్రోద్యమ ఆకాంక్ష అయిన సామరస్య పూర్వక సహజీవనం అనేది ఇంకెంత మాత్రమూ ఒక ఆదర్శం కాని స్థితికి దిగజారాం. ఎదుటి వ్యక్తుల విశ్వాసాలు మన విశ్వాసాలకు భిన్నమైనవి అయినందువల్ల మాత్రమే ద్వేషించాలి అన్న అభిప్రాయం సాధారణ హిందూ జన సామాన్యానికి ఎప్పు డూ లేదు. ఇప్పుడు యువతలోకి క్రమంగా వచ్చి చేరుతున్న అసహన వాతావరణం రంగరాజన్‌పైన జరిగిన దాడి ద్వారా మనకు స్పష్టమవుతున్నది. ఇప్పుడు దేశానికి కావాల్సింది, పరమత సహనంతో కూడుకున్న మతమా? లేదంటే 'హిందూత్వ' విద్వేషమా? తేల్చుకోవాల్సింది ప్రజలే.

తాండ్ర కుమార్ ఉద్యమస్ఫూర్తితో భూ పోరాటం కొనసాగిద్దాం

నవతెలంగాణ-మియాపూర్

తాండ్రకుమార్ ఉద్యమస్ఫూర్తితో భూపోరాటం కొనసాగిద్దామని ఎంసీపీఐయూ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డీజీ నర్సింగరావు తెలిపారు. హైదరాబాద్‌లోని మియాపూర్ టేక్ నర్సింహ నగర్‌లో అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ 3వ వర్ధంతి సభ తుడుం అనిల్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. అంతకుముందు మియాపూర్ చౌరస్తాలో కామ్రేడ్ తాండ్ర కుమార్ స్థూపానికి వీరితో పాటు సీపీఐ(ఎంఎల్-న్యూ డెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జేవీ చలపతిరావు, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. టేక్ నర్సింహనగర్‌లో నిర్మాణమైన తాండ్ర కుమార్ విగ్రహాన్ని ఎంసీపీఐయూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ ఓంకార్ ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. భూమి కోసం, ఇంటి స్థలం కోసం, ఇండ్ల నిర్మాణం కోసం ప్రజా పోరాటాలకు ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా భూమి సమస్యను పరిష్కరించడానికి బదులు పేదవారి భూములు, ఇండ్ల స్థలాలను కార్పొరేట్ సంపన్న వర్గాలకు, ఫార్మా కంపెనీల పేరుతో, రింగ్ రోడ్డు నిర్మాణం పేరుతో లక్షలాది ఎకరాల భూమిని ధారాదత్తం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా తాండ్ర కుమార్ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో యంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఎస్‌యూసీఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురహరి, బీఎల్ఎఫ్ చైర్మెన్ నల్ల సూర్యప్రకాష్, యంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గోనె కుమారస్వామి, వసుకుల ... తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర నాయకులు కుంభం సుకన్య, వి. తుకారాం నాయక్, మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు మైదరిశెట్టి రమేష్, పి.భాగ్యమ్మ, ఏ.పుష్ప, తాండ్ర కళావతి, మస్కుల సైదక్క, కన్నం వెంకన్న, పల్లె మురళి, పోతుగంటి కాశి, వి రాగ సుధా, కనకం సంధ్య, కర్రోల శ్రీనివాస్, ఏఐసీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయబండి పాండురంగ చారి, మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కర్ర దానయ్య, ఈ దశరథ్ నాయక్, తాండ్ర కుమార్ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షులు, శిలాఫలక దాత కప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సుష్మాస్వరాజ్ గొప్ప సోషలిస్టు

ఎమర్జెన్సీ కాలంలో జైలుకెళ్లారు
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆమెది కీలక పాత్ర :
బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్, యెండల లక్ష్మీనారాయణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సుష్మాస్వరాజ్ గొప్ప సోషలిస్టు అనీ, ఇందిరా గాంధీ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి ఎమర్జెన్సీ కాలంలో జైలుకెళ్లారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ కొనియాడారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్ జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, బీజేపీ సంఘటన మంత్రి చంద్రశేఖర్ తివారీ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్ మాట్లాడుతూ..కేంద్రమంత్రిగా, ఢిల్లీ ముఖ్యమంత్రిగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకురాలిగా అనేక సందర్భాల్లో అనేక అంశాలపై ధారాళంగా తన వాగ్ధాటితో సుష్మాస్వరాజ్ తనదైన ముద్ర వేశారని గుర్తుచేశారు. తెలంగాణ బిల్లుకు పార్లమెంట్‌లో అండగా నిలిచి తెలంగాణ చిన్నమ్మగా పేరుపొందారని చెప్పారు. బీజేపీకి ఆమె అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.

MANOR ESTATES AND INDUSTRIES LIMITED

S No 321, Kallakal Village, Medak Dst, TG- 502336
CIN: L45400TG1992PLC014389 Phone: 8897642711 Email: meilmedak@gmail.com Website: www.meilmedak.in

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31-12-2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9 నెలలు 31-03-2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంII కి 31-03-2024 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	-	-	141.67	-
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	(33.48)	(15.22)	81.54	(55.95)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(33.48)	(15.22)	81.54	(55.95)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(34.42)	(15.22)	77.69	(55.95)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(34.42)	(15.22)	77.69	(55.95)
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	823.50	823.50	823.50	823.50
రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా) (రివాల్యూయేషన్ రిజర్వ్‌ను మినహాయించి)	(1,105.97)	(1,050.02)	(1,105.97)	(1,105.97)
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)				
(ఎ) బేసిక్	(0.42)	(0.18)	0.94	(0.68)
(బి) డైల్యూటెడ్	(0.42)	(0.18)	0.94	(0.68)

గమనికలు: (1) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.02.2025న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. (2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజితో దాఖలుచేసిన ముగిసిన 9 నెలలకు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా వున్నవి. ముగిసిన 9నెలల ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com నందు మరియు కంపెనీ వెబ్‌సైట్: www.meilmedak.in పై అందుబాటులో ఉంటాయి. (3) కంపెనీ రియల్ ఎస్టేట్ & కన్‌స్ట్రక్షన్స్ ఆక్టివిటీను సింగిల్ బిజినెస్ సెగ్మెంట్‌లో నిర్వహిస్తున్నది. కంపెనీకి భారతదేశం వెలుపల ఆపరేషన్లు లేవు. (4) మినహాయింపుగల ఐటంలు లేవు. (5) గత కాలవ్యవధి/ సంవత్సరపు అంకెలు అనుసరి ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణను పోల్చుటకు వీలుగా అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.

ప్రదేశం: మెదక్
తేది: 14-02-2025

సం/-
రిషబ్ అగర్వాల్
పూర్తికాలిక డైరెక్టర్, DIN: 06963740

SAMPRE NUTRITIONS LIMITED

CIN: L15499TG1991PLC013515
Registered Office: Plot No. 133 Industrial Estate, Medchal - 501401, Telangana
Phone No.: +91-8418-222428 | Email ID: gurbani@gurbanigroup.in | Website: gurbanigroup.in

31డిసెంబర్,2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కోసం ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్,2015లోని రెగ్యులేషన్ 33తో పాటుగా చదవదగిన నిబంధన 47(1) ప్రకారం

సాంపియర్ న్యూట్రీషన్స్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు 13,ఫిబ్రవరి,2025 తేదీన నిర్వహించిన సమావేశంలో 31,డిసెంబర్,2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కోసం ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ఆమోదించడం జరిగింది ("ఫైనాన్షియల్ రిజల్ట్స్")
కంపెనీ యొక్క వెబ్‌సైట్‌పై ఆర్థిక ఫలితాలతో పాటుగా పరిమితి సమీక్షకు సంబంధించిన నివేదిక పోస్ట్ చేయబడింది, దీని కోసం https://sampreltd.com/investor.php వెబ్‌సైట్ వద్ద సందర్శించాల్సిందిగా కోరడమైనది లేదా దిగువ పేర్కొన్న క్యూఆర్ స్కాన్‌ను యాక్సిస్ చేయగలరు.

For Sampre Nutritions Limited
సం/-
బ్రహ్మ గుర్బాని
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00318180

తేది:14-02-2025
ప్రదేశం: హైదరాబాద్, టీజీ

IVRCL LIMITED

Regd.Off: "MIHIR", 8-2-350/5/A/24/1B, Road No. 2 Panchavati Colony, Banjarahills, Hyderabad. Website: www.ivrcl.com, Email: info@ivrinfra.com
CIN: L45201TG1987PLC007959

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో షేర్ డాటా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం Dec 31, 2024 ఆడిట్‌చేయనివి	Sep 30, 2024 ఆడిట్‌చేయనివి	Dec 31, 2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు Dec 31, 2024 ఆడిట్‌చేయనివి	Dec 31, 2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంII నికి March 31, 2024 ఆడిట్‌చేసినవి
I.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	256.48	2,847.89	1,809.17	4,618.78	6,606.05	8,069.51
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(79,782.37)	(74,249.72)	(69,940.14)	(2,26,351.84)	(1,96,938.93)	(2,69,457.22)
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(79,782.37)	(74,249.72)	(69,940.14)	(2,26,351.84)	(1,96,938.93)	(2,69,457.22)
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల & /లేదా అసాధారణ ఐటంలతరువాత)	(79,819.95)	(74,287.29)	(69,977.72)	(2,26,464.56)	(1,97,051.65)	(2,69,607.51)
5.	సంవత్సరం కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	(79,817.12)	(74,284.47)	(69,958.67)	(2,26,456.08)	(1,96,994.50)	(2,69,596.20)
6.	ఈక్విటీ వాటా మూలధనం	15,657.95	15,657.95	15,657.95	15,657.95	15,657.95	15,657.95
7.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (త్రైమాసిక ఫలితాల కొరకు వార్షికం కానివి)	(10.20)	(9.49)	(8.94)	(28.93)	(25.16)	(34.44)

సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజితో దాఖలుచేసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజి(ల) వెబ్‌సైట్లు అనగా., www.nseindia.com; www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.ivrcl.com వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13 ఫిబ్రవరి, 2025

సుతాను సిన్హా
IVRCL లిమిటెడ్ కొరకు లిక్విడేటర్
IBBI/IPA-003/IP-N00020/2017-18/10167

Pennar Industries Limited

PENNAR INDUSTRIES
CIN: L27109TG1975PLC001919 Regd Off: 2-91/14/8/PIL/10 & 11, 7th Floor, Whitefields, Kondapur, Serilingampally, Hyderabad, K.V.Rangareddy - 500084; Tel No: +91 40 41923108
Email: corporatecommunications@pennarindia.com; Website: http://www.pennarindia.com/

Statement of Unaudited Consolidated and Standalone Financial Results for the Quarter and Nine Months Ended 31st December, 2024

The Unaudited Consolidated and Standalone Financial Results for the quarter and nine months ended 31st December, 2024 ("Financial Results") have been reviewed and recommended by the Audit Committee at their meeting held on 13th February, 2025 and approved by the Board of Directors at their meeting held on 14th February, 2025.

The full format of Financial Results is available on the website of Stock Exchanges at www.bseindia com and www.nseindia.com and on the Company's website under Investors → Financial Information → Quarterly Reports at https://www.pennarindia.com/investors/financial-results/Q3FY25%20Standalone%20and%20Consolidated%20Financial%20Results.pdf. The same can be accessed by scanning the QR code.

for Pennar Industries Limited
Sd/-
Aditya Rao
Vice-Chairman and Managing Director
DIN 01307343

Place : Hyderabad
Date : 14.02.2025

Note: The above intimation is in accordance with Regulation 33 read with Regulation 47(1) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.

ZEN TECHNOLOGIES LIMITED

being there...
Regd. Office : B -42 Industrial Estate, Sanathnagar, Hyderabad - 500 018, Telangana, India.
E-mail: cosec@zentechnologies.com, Phone No: +91 40 23813281
CIN:L72200TG1993PLC015939

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31 మార్చ్, 2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31 మార్చ్, 2024 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి మొత్తం రెవెన్యూ	14,152.41	63,716.87	9,808.27	43,027.51	15,220.90	64,866.83	9,951.78	43,985.20
కాలవ్యవధిలో నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	5,336.16	23,980.27	4,605.71	18,200.08	5,946.50	25,208.21	4,356.15	18,374.49
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	5,336.16	23,980.27	4,605.71	18,440.98	5,946.50	25,208.21	4,356.15	18,615.39
పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	3,861.55	17,803.08	3,166.59	12,923.46	4,266.60	18,558.74	2,984.61	12,950.44
కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం/(నష్టం) (పన్ను తరువాత)	3,836.56	17,769.16	3,165.24	12,867.49	4,245.79	18,527.33	2,988.37	13,005.19
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (రూ. 1/- చొప్పున ఈక్విటీ వాటా)	902.90	902.90	840.44	840.44	902.90	902.90	840.44	840.44
రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)				44,472.21				44,022.37
వాటా ఒక్కింటికి రాబడి (రూ. 1/- చొప్పున)								
ఎ) బేసిక్ (రూ.ల్లో)	4.30	20.56	3.80	15.61	4.42	20.70	3.67	15.45
బి) డైల్యూటెడ్ (రూ.ల్లో)	4.30	20.56	3.80	15.51	4.42	20.70	3.67	15.34
	(వార్షికంకానివి)	(వార్షికంకానివి)	(వార్షికంకానివి)		(వార్షికంకానివి)	(వార్షికంకానివి)	(వార్షికంకానివి)	

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికపు ఆర్థిక ఫలితాలకు సంబంధించిన పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.zentechnologies.com మరియు స్టాక్ ఎక్చేంజీల వెబ్‌సైట్లు: www.nseindia.com మరియు www.bseindia.com పై అందుబాటులో ఉన్నాయి.

బోర్డు తరపున మరియు కొరకు
Zen Technologies Limited
సం/-
అశోక్ అట్లూరి
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
DIN:00056050

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14 ఫిబ్రవరి, 2025

VAMSHI RUBBER LIMITED

ISO 9001:2018 COMPANY
CIN: L25100TG1993PLC016634
Regd. Office: 'VAMSHI HOUSE', Plot No. 41, Jayabheri Enclave, Gachibowli, Hyderabad-500032, Telangana
E-Mail: info@vamshirubber.org, Website : www.vamshirubber.org

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నుండి సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి (Ind AS)	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి (Ind AS)	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి (Ind AS)
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2,052.12	1,897.68	7,781.45
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	10.81	25.40	82.38
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	10.81	25.40	82.32
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	9.12	15.02	61.08
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	9.12	15.02	78.66
6.	ఈక్విటీ వాటా మూలధనం	420.68	420.68	420.68
7.	రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లు రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	992.77	909.21	948.25
8.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/-ల చొప్పున) (ఎ) బేసిక్ (రూ.లలో)	0.22	0.36	1.87
	(బి) డైల్యూటెడ్ (రూ.లలో)	0.22	0.36	1.87

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజిలతో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజిల వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.vamshirubber.org నందు అందుబాటులో ఉంటాయి.
2) 1 ఏప్రిల్, 2017 నుండి కంపెనీల చట్టం, 2013 (ఇండ్ ఎఎస్)లోని సెక్షన్ 133 క్రింద ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను కంపెనీ ఆమోదించినది.

బోర్డు ఉత్తర్వుల మేరకు
for Vamshi Rubber Limited
సం/-
(ఎం.రమేష్ రెడ్డి)
చైర్మన్ & సిఎఫ్ఓ
DIN : 00025101

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2025

KNR CONSTRUCTIONS LIMITED

Regd. Office : KNR House , 3rd & 4th Floor, Plot No: 114, Phase-I, Kavuri Hills, Hyderabad - 500033. Ph: 040 -40268759 / 61/ 62, Fax: 040-40268760; website : knrcl.com; E-mail : investors@knrcl.com CIN: L74210TG1995PLC130199

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేసిన స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూపాయలు లక్షల్లో, షేర్ డాటా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.12.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9 నెలలు 31.12.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9 నెలలు 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.12.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9 నెలలు 31.12.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9 నెలలు 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	74,347.33	88,380.25	90,542.51	250,745.53	277,648.29	409,097.84	84,809.92	194,485.99	99,601.47	377,795.64	301,548.29	442,948.64
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	24,220.20	43,714.93	11,362.33	86,441.28	39,501.42	68,933.43	31,308.59	69,020.98	16,409.08	123,559.77	50,778.20	92,994.13
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	24,220.20	42,213.72	11,362.33	84,940.07	39,501.42	68,933.43	31,308.59	67,519.77	16,409.08	122,058.56	50,778.20	92,994.13
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	18,219.44	33,439.88	8,553.49	65,048.58	29,565.39	49,383.12	25,056.97	58,506.08	13,583.89	101,328.94	40,626.47	73,377.77
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	18,226.93	33,451.10	8,562.34	65,086.00	29,603.16	49,841.48	24,834.71	58,013.76	13,578.16	99,465.15	41,206.37	75,687.67
6	ఈక్విటీ వాటా మూలధనం	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70
7	ఇతర ఈక్విటీ						316,941.21						348,940.06
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్ (రూ.)	6.48*	11.89*	3.04*	23.13*	10.51*	17.56	8.84*	15.70*	4.96*	30.67*	15.08*	27.64
	2. డైల్యూటెడ్ (రూ.)	6.48*	11.89*	3.04*	23.13*	10.51*	17.56	8.84*	15.70*	4.96*	30.67*	15.08*	27.64

గమనికలు:
1) పై పేర్కొన్న స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13 ఫిబ్రవరి, 2025న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) గత సంవత్సరం /కాలవ్యవధి కొరకు అంకెలు ప్రస్తుత కాలవ్యవధి యొక్క అంకెలకు నిర్ధారణకు రీగ్రూప్/ రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.
3) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజీలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం/ తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం/ తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజ్ వెబ్‌సైట్లు అనగా బిఎస్ఇ లిమిటెడ్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.knrcl.com పై అందుబాటులో ఉంటాయి.

For KNR Constructions Ltd.,
సం/-
కె. నరసింహా రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00382412

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-02-2025



చిల్కూరు రంగరాజన్‌కు 'ఐలు' పరామర్శ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు), తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధి బందం శుక్రవారం చిల్కూరు బాలాజీ ఆలయ పూజారి సీఎస్ రంగరాజన్‌కు సంఘీభావం తెలిపారు. వీరరాఘవరెడ్డి, అతని గూండాలు రంగరాజన్‌పై అక్రమంగా డబ్బులు డిమాండ్ చేసి దాడి చేయడాన్ని ఖండించారు. తమ మాట వినకుంటే తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించాడని 'ఐలు' బృందానికి రంగరాజన్ వివరించారు. పూజారిపై జరిగిన దాడిని ఐలు తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అర్చకుడికి తన సహాయాన్ని అందజేస్తానని హామీ ఇచ్చింది ఈ ఆందోళనలో అవసరమైనప్పుడు ఐలు న్యాయ సహాయం చేయాలని అర్చకుడు అభ్యర్థించారు. ఏఐఎల్‌యూ మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనమనీ, చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోరాదని బృందం అభిప్రాయపడింది. ఐలు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కె. పార్థసారధి నేతత్వంలోని ప్రతినిధి బందంతోపాటు హైదరాబాద్ కమిటీ కార్యదర్శి సి రామచంద్రారెడ్డి, మాధవ రెడ్డి, సుదర్శన్, అలీ హైదర్ తదితరులు కూడా పాల్గొన్నారు.

దురదృష్టకరం, అప్రజాస్వామ్యకం

రాష్ట్రపతి పాలనపై మెయితీ గ్రూపు

ఇంఫాల్ : మణిపూర్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలనను విధించడాన్ని కోర్డినేటింగ్ కమిటీ ఆన్ మణిపూర్ ఇంటిగ్రిటీ (సీఒసీఒఎంఐ) అనే మెయితీ గ్రూపు తీవ్రంగా ఖండించింది. అత్యంత దురదృష్టకరం, అప్రజాస్వామ్యకమని విమర్శించింది. అలాగే రాష్ట్రపతి పాలనను 'రాష్ట్రాన్ని మరింత గందరగోళానికి నెట్టే కుట్ర'గా పేర్కొంది. 'మణిపూర్‌లో బీజేపీకి పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆకస్మాత్తుగా, అకారణంగా రాష్ట్రపతిపాలనను విధించడం.. రాష్ట్రాన్ని మరింత గందరగోళంలోకి నెట్టడానికి ఉద్దేశపూర్వక కుట్రగా కనిపిస్తోంది' సీఒసీఒఎంఐ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించింది. రాష్ట్రపతి పాలన విధించడం కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధిపై అనేక తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోందని ఆరోపించింది. కీలకమైన అసెంబ్లీ సమావేశాలకు ముందు, ప్రజలకు ఎలాంటి సరైన వివరణ లేకుండా ముఖ్యమంత్రి 'బలవంతంగా' రాజీనామా చేయడం ప్రజాస్వామ సూత్రాలకు సంపూర్ణంగా ద్రోహం చేయడమేనని పేర్కొంది. ఈ అధికారిక పన్నాగం మణిపూర్‌ను ముఖ్యంగా మెయితీ సమాజాన్ని సైనిక నియంత్రణ గుప్పెటలో ఉంచే ఎజెండాను సూచిస్తుందని విమర్శించింది.

మణిపూర్ అసెంబ్లీ పదవీకాలం 2027 వరకూ ఉన్నా బీజేపీ ఎమ్మెల్యేలు కొత్త నాయకుడ్ని ఎన్నుకోవడంలో విఫలమవ్వడాన్ని సీఒసీఒఎంఐ తీవ్రంగా ఖండించింది. 'ఎమ్మెల్యేల వైఫల్యంతో కేంద్ర నాయకత్వం జోక్యం చేసుకుని రాష్ట్రపతి పాలన విధించడానికి అవకాశాన్ని సృష్టించింది' అని పేర్కొంది. అప్రజాస్వామ్యికంగా రాష్ట్రపతి పాలనను విధించడం అమోదయోగ్యం కాదని, ఇది భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అల్లికకు వ్యతిరేకమని ఆరోపించింది. ఎమ్మెల్యేలు తక్షణమే కొత్త నాయకుడ్ని ఎన్నుకుని, వీలైనంత త్వరగా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడానికి ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేసింది. అలాగే మణిపూర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైనిక పాలన ముసుగులో తమను లొంగదీసుకునే ప్రయత్నాలను ఐక్యంగా ఎదరించాలని పిలుపునిచ్చింది. ఈ సంక్షోభం కేవలం నాయకత్వానికి సంబంధించిదని కాదని, మణిపూర్ భవిష్యత్, ప్రజాస్వామ్య హక్కుల మనుగడకు సంబంధించిందని సీఒసీఒఎంఐ పేర్కొంది.

పేదల బతుకు పోరాటాన్ని గుర్తించలేకపోయారు

(మొదటిపేజీ తరువాయి)

వుండడం లేదన్నారు. పైగా ఆ మహిళలు ఏమీ పనిచేయడం లేదంటూ అవమానిస్తారని అన్నారు. న్యాయమూర్తి కూడా అలాంటి వ్యాఖ్యలే చేసి ఇటువంటి భావనకు తోడ్పడడం విచార కరమని అన్నారు. ఉచిత రేషన్ గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచం లోకెల్లా భారతదేశం అతిపెద్ద పోషకాహార లోపం కలిగిన దేశమని అన్నారు. ఈ కారణంగానే ప్రజలు, సంఘాలు రేషనింగ్ వ్యవస్థలో అదనపు వస్తువులు చేర్చాలని కోరుతూ వుంటారన్నారు. అందుబాటు ధరల్లో మరింత ఎక్కువగా ప్రోటీన్ అందేలా, పోషకాహారం సమకూరేలా చూడాలని భావిస్తు వుంటారని ఆ లేఖ పేర్కొంది. అయినా సరే, ఎవరూ కూడా కేవలం ఉచిత రేషన్‌లపైనే బతకలేరని చివరగా ఆమె వ్యాఖ్యానించారు.

భారత్ చేరుకున్న ప్రధాని

న్యూఢిల్లీ : ఫ్రాన్స్, అమెరికా పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీలోని పాలం విమానాశ్రయానికి చేరుకున్న ఆయన్ను కేంద్రమంత్రులు, అధికారులు స్వాగతం పలికారు. ప్రధాని వెళ్లిన నాలుగురోజుల పర్యటనలో పలు కీలకాంశాలపై చర్చలు జరిగాయని కేంద్రఅధికారవర్గాలు తెలిపాయి.

మార్పు కోసం పునాది వేయాలి

విలువలతో కూడిన రాజకీయాలు ముందుకు రావాలి

- ప్రజాకోణంలో తెలంగాణ ఉద్యమ చరిత్ర ఆవిష్కృతం కావాలి : 'విజయ తెలంగాణ' పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విలువలతో కూడిన రాజకీయాలను ముందుకు తెచ్చేందుకు ఏక్కడో దగ్గర మార్పుకు పునాది వేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకప్పటి గౌరవప్రదమైన రాజకీయలు ఇప్పుడు లేవనీ, ముఖ్యమంత్రి మొదలు ఎవరు తప్పుచేసినా, మీరు చేస్తున్నది తప్పు అని ముఖంమీద చెప్పి, సక్రమమార్గంలో నడిపే రాజనీతిజ్ఞుల అవసరం ఉన్నదని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మాజీ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ రచించిన 'విజయతెలంగాణ' పుస్తకాన్ని శుక్రవారంనాడిక్కడి జలవిహార్‌లో సీఎం ఆవిష్కరించారు. ఒకప్పటి టెస్ట్‌మ్యాచ్‌ల తరహా రాజకీయాలు ఇప్పుడు లేవనీ, ఇప్పుడంతా 20-20 మ్యాచ్‌లే ఆడాల్సి వస్తున్నదని ఉదహరించారు. ఆటే అలా ఉన్నప్పుడు ఆ ఫార్మాట్‌లో ఆడకుంటే ఔట్ అవ్వాల్సి వస్తుందన్నారు. ఇష్టం ఉండి అలా మాట్లాడట్లేదనీ, పోటీలో ఉండటం కోసం తప్పనిసరై మాట్లాడాల్సి వస్తున్నదని చెప్పారు. దేవేందర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి వంటి దిగ్గజ రాజకీయనాయకులు క్రియాశీల రాజకీయాల్లో లేకపోవడం తెలంగాణకు నష్టమేనని అన్నారు. సీనియర్ రాజకీయనాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు తమ అనుభవాలను పుస్తకరూపంలో తీసుకురావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమాన్ని ఒక కుటుంబ విజయంగా చిత్రీకరించే ప్రయత్నాలు గడచిన పదేండ్లలో జరిగాయని చెప్పారు. ఉద్యమ చరిత్రను తమకు అనుకూలంగా మలుచుకున్నారనీ, ఒక వ్యక్తి, ఒక కుటుంబం, ఒక రాజకీయ పార్టీనే తెలంగాణ అని చరిత్రలో రాసే ప్రయత్నం చేశారని విమర్శించారు. కానీ 'విజయ తెలంగాణ' పుస్తకంలో దేవేందర్‌గౌడ్ తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రజల కోణంలో పొందుపర్చారని వివరించారు. తెలంగాణ కోసం దేవేందర్‌గౌడ్ ఆనాడు తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదనీ, ఆనాడు ఆయన ఉన్న పార్టీలో నాయకుడి తర్వాత సరి సమానంగా చలామణి అయ్యారని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ కోసం మంచి జీవితాన్ని త్యాగం చేసి బయటకు వచ్చారనీ, గోదావరి జలాలతోనే తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని ఆనాడు పాదయాత్ర చేశారనీ, దానివల్లే ఆనాటి పాలకులు చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును చేపట్టారని వివరించారు. తెలంగాణ అంటే 'టీజీ' అని ఉద్యమంలో యువకులు బండ్ల పైనా, గుండెలపైన రాసుకున్నారనీ, దేవేందర్ గౌడ్ ఆనాడు గోడలపైన టీజీ అని రాయించారని చెప్పారు. ఆ ప్రజల ఆకాంక్ష మేరకు తమ ప్రభుత్వం రాగానే టీఎస్‌ను టీజీ గా మార్చామన్నారు. జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర అధికారిక గీతంగా తీసుకొచ్చామనీ, ఇవేవీ తన ఆలోచనలు కావనీ, ప్రజల ఆలోచనలనీ, వాటినా తాము గుర్తిస్తున్నామని తెలిపారు. పుస్తక రచయిత టీ దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణకు ఏదీ ఉచితంగా రాలేదనీ, ఆది నుంచీ ఇది పోరాటాల గడ్డే అని చెప్పారు. లండన్ మ్యూజియం తరహాలో తెలంగాణ వారసత్వ చరిత్రను కండ్లకు కడుతూ ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, హైదరాబాద్ సిటీ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. అంతకుముందు ప్రొఫెసర్ తిరుమలి తెలంగాణ చరిత్ర గురించి వివరించారు.

రాజకీయాలకు యూత్ కాంగ్రెస్ తొలిమెట్టు

- పార్టీలోని అగ్ర నాయకులంతా అక్కడి నుంచి వచ్చిన వారే
- పదవులు వచ్చినా, రాకపోయినా ప్రజల పక్షాన ఉండండి : యూత్ కాంగ్రెస్ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

యువత రాజకీయాలకు వచ్చేందుకు యూత్ కాంగ్రెస్ తొలి మెట్టు అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. పార్టీలోని అగ్ర నాయకులంతా అక్కడి నుంచి వచ్చిన వారేనని గుర్తు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, మాజీ సీఎం కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారన్నారు. అది యూత్ కాంగ్రెస్‌కు ఉన్న పవర్ అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్సే బలం, బలగమని తెలిపారు. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో మాకు తెలుసని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ పదవీ బాధ్యతల స్వీకారోత్సవంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. కష్టపడి పని చేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తోందన్నారు. ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇందుకు నిదర్శమన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వీరిద్దరికి పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. కొందరు పదవులు రావడం లేదని నిరాశ చెందుతునీ, సమయం వచ్చినప్పుడు అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు. ఎవరూ పోరాటం ఆపొద్దని కోరారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత రుణమాఫీ చేశామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ పేరుతో కేసీఆర్ ఊరించి మోసం చేశారనీ, ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పదవి ఇస్తామని చెప్పారు. డబ్బులతోనే గెలిచే అవకాశం ఉంటే, కేసీఆర్ 100 సీట్లు గెలిచే వారనీ, సొమ్ముతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమ వీడాలని సూచించారు. ప్రజల్లో ఉండి ప్రజాసమస్యలపై పోరాడాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని సీఎం పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌ది రాక్షస పాలన...కాంగ్రెస్‌ది ప్రజాపాలన : టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

గత పదేండ్లలో రాష్ట్రంలో బీఆర్ఎస్ రాక్షస పాలన కొనసాగించిందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర యువతను మత్తుతో చిత్తు చేసిందని విమర్శించారు. కేటీఆర్ డ్రగ్స్ దందా, ఆయన బినామీలు సంతోష్‌కుమార్, పోచంపల్లి శ్రీనివాసరెడ్డికి కాసినో, కోళ్ల పందాలు అప్పగించారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో సన్‌బర్న్ పార్టీల పేరుతో పాశ్చాత్య సంస్కృతిని హైదరాబాద్‌కు తీసుకొచ్చిన చరిత్ర వారికుందని గుర్తు చేశారు. జన్వాడ ఫామ్‌హౌస్ కేసులో అప్పుడు డ్రగ్స్ ఇచ్చిన కేసులో పోచంపల్లికి లింక్ ఉందనే అనుమానాలున్నాయని చెప్పారు. అత్యాధునిక హంగులతో విదేశాల్లో ఆడే క్యాసినో, జూదాలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫామ్‌లో జరుగుతున్నాయని చెప్పారు. గతంలో రేవంత్‌రెడ్డి వైట్ చాలెంజ్ చేస్తే కేటీఆర్ హైకోర్టుకు వెళ్లి పరువు నష్టం కేసు పెట్టి తప్పించుకున్నారని ఎద్దేవా చేశారు.

వేగంగా తెలంగాణ అభివృద్ధి

రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి, భూగర్భ జలవనరుల పెరుగుదల

- తలసరి ఆదాయం రూ.3.56 లక్షలు
- హైదరాబాద్ పరిసరాల్లో పూల సాగును ప్రోత్సహించాలి : నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణలో ఉప ముఖ్యమంత్రి భట్టి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) రూ.15.02 లక్షల కోట్లు, వృద్ధిరేటు 14.5 శాతం ఉందని వివరించారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం రూ.3.56 లక్షలుగా ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది కేవలం సంఖ్యల ద్వారా మాత్రమే కాకుండా రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలతోపాటు గ్రామీణ ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామనేదే మెరుగైన ప్రయాణమని అన్నారు. ఈ ప్రయాణంలో నాబార్డ్ కీలక భాగస్వామిగా ఉందనీ, రాబోయే రోజుల్లో మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. వ్యవసాయ రంగానికి రుణ సహాయం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని సూచించారు. డిజిటల్ బ్యాంకింగ్ రంగాన్ని విస్తరించాలని కోరారు. నాబార్డ్ సహకారంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగి రైతులు అనేక పంటలు పండించే స్థాయికి చేరుకున్నారని వివరించారు. నీటి కొరత ఉన్న జిల్లాలను గుర్తించి నాబార్డ్ తన సహకారాన్ని మరింత విస్తరించాలని కోరారు. నీటిని ఆదా చేసే డ్రిప్పు, స్ప్రింక్లర్ల ద్వారా సాగు చేయడంతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే అవకాశం ఉందన్నారు. విపరీతమైన ఎండ ఉన్నా ఇజ్రాయిల్ అద్భుతమైన వ్యవసాయ వృద్ధిని సాధించిందని గుర్తు చేశారు.

లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు

ఎడిబుల్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడకుండా ఉండడానికి దేశంలో లక్ష ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని భట్టి విక్రమార్క అన్నారు. ఆయిల్ పామ్ సాగులో మలేషియా ప్రపంచంలోనే మొదటిస్థానంలో ఉందన్నారు. తెలంగాణలోనూ ఆయిల్ పామ్ సాగును బలోపేతం చేయాలని కోరారు. మామిడి, పసుపు, మిర్చి, చిరుధాన్యాలు వంటి విలువైన పంటలకు తెలంగాణ పేరుగాంచిందని వివరించారు. కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సహించడం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రైతులకు శిక్షణ ఇవ్వడం వంటి పనులను నాబార్డు చేపట్టాలని కోరారు. మహారాష్ట్రలో ఆల్ ఫోన్స్ రకం మామిడిని సాగు చేస్తున్నారని చెప్పారు. ఇది ఎగుమతిలో ఒక మోడల్‌గా ఉందన్నారు. మహారాష్ట్ర తరహా భూమి, ఇతర వనరులు తెలంగాణలో ఉన్న నేపథ్యంలో ఆల్ ఫోన్స్ రకం మామిడి సాగుకు రైతులను ప్రోత్సహించాలని సూచించారు.

పదేండ్లపాటు శాస్త్రీయ సాగు నిర్లక్ష్యం

గత పదేండ్లపాటు పాలించిన వారు రాష్ట్రంలో శాస్త్రీయమైన సాగును నిర్లక్ష్యం చేశారని భట్టి విక్రమార్క విమర్శించారు, తిరిగి ఆ రంగంవైపు వ్యవసాయ శాఖ, నాబార్డు అధికారులు దృష్టి సారించాలని కోరారు. గ్రీన్ హౌస్, పాలీ హౌస్, డ్రిప్, స్ప్రింక్లర్‌ల ద్వారా పంటల సాగుకు ప్రోత్సాహం అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ బ్యాంకింగ్, మొబైల్ క్రెడిట్ వ్యవస్థలను విస్తరించాలని సూచించారు. స్వయం సహాయక బృందాల(ఎస్‌హెచ్‌జీ)ను బలోపేతం చేయాలని కోరారు. డిజిటల్ బ్యాంకింగ్ రంగంలో కెన్యా ఎం-పెసా ద్వారా మార్పు తెచ్చిందని వివరించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా లక్షల సంఖ్యలో ఉపాధి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి సహకారం అందించి సుస్థిరమైన అభివృద్ధి సాధనకు నాబార్డు ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లు ప్రస్తుతం ఉచిత విద్యుత్ పథకం ద్వారా కొనసాగుతున్నాయని వివరించారు, వాటిని క్రమంగా సోలార్ పంపుసెట్లుగా మార్చేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. దాని మూలంగా ఆర్థికంగా లాభం పొందడమే కాకుండా, వాతావరణ కాలుష్యాన్ని పెద్ద సంఖ్యలో తగ్గించేందుకు అవకాశముంటుందని చెప్పారు. గ్రీన్ పవర్ ఉత్పత్తిలో జర్మనీ ప్రపంచ లీడర్‌గా ఉందన్నారు. ఈ రంగంలో భారత్‌లో తెలంగాణ లీడర్‌గా ఎదిగేందుకు నాబార్డు సహకారం అందించాలని కోరారు. కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. స్వయం సహాయక బృందాల ద్వారా వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి ఇంధన శాఖ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారని అన్నారు. స్వయం సహాయక బృందాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఆర్థిక చేయూతను అందించాలన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా గిరిజన ప్రాంతాల్లో రైతులకు సాగు భూములు అందజేశామని వివరించారు. ఆ భూముల్లో పామాయిల్, అవకాడో, వెదురు వంటి పంటల సాగును ప్రోత్సహించాలని అన్నారు. దీంతో అటవీ విస్తీర్ణాన్ని కాపాడుకునే అవకాశముంటుందని చెప్పారు.



రైతు, చేనేత కార్మికుల సంక్షేమానికి సర్కారు కట్టుబడి ఉంది

- ఉద్యాన పంటలకు ప్రోత్సాహం : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో వ్యవసాయ, చేనేత, హస్త కళల శాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై ఆయన చర్చించారు. వ్యవసాయ రంగానికి గత రాష్ట్ర బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో కేటాయింపులు చేసినట్టు తెలిపారు. ఆ విధానాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుదలపై దృష్టి సారించాలని సూచించారు. సాధారణ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటలతో వచ్చే ఆదాయం మూడు రేట్లు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పూలు, కూరగాయలు, పామాయిల్ వంటి ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

చేనేత కార్మికులకు సబ్సిడీపై నూలు, విద్యుత్ సౌకర్యం వంటి పథకాలు కొనసాగించాలని సూచించారు. వారికి ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో టెక్స్‌టైల్ పార్కుల అభివృద్ధికి కావాల్సిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్‌రావు, చేనేత శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్, ఆర్థిక శాఖ జాయింట్ డైరెక్టర్ హరిత, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.



మనిషి మనుగడకు ప్రేమ అవసరం

- వివాహానికి ప్రేమే పునాది కావాలి
- మనిషి వస్తువుగా మారితే కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం : ఆదర్శ వివాహితుల ఆత్మీయ సమ్మేళనంలో హైకోర్టు జడ్జి డాక్టర్ జస్టిస్ గురిజాల రాధారాణి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆహారం, ఇతర అవసరాల మాదిరిగానే మనిషి బతికేందుకు ప్రేమ కూడా అవసరమని హైకోర్టు జడ్జి డాక్టర్ జస్టిస్ గురిజాల రాధారాణి తెలిపారు. కుల నిర్మూలన సంఘం, కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్తాధ్వర్యంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అధ్యక్షతన హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఎస్వీకేలో ఆదర్శ వివాహితుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనాన్ని ఉద్దేశించి రాధారాణి మాట్లాడుతూ వివాహానికి ప్రేమే పునాది కావాలని సూచించారు. స్నేహం, ప్రేమ, గౌరవం కోల్పోయి వాటి స్థానంలో కన్యాశుల్కం, వరకట్నం వంటివి చేరి మనిషి వస్తువుగా మారితే అలాంటి కుటుంబాలు విచ్ఛిన్నమవుతు న్నాయని హెచ్చరించారు. ఏ కుటుంబంలోనైతే పొరపొచ్చాలు, తల్లిదండ్రుల మధ్య విబేధాలు ఉన్న కుటుంబాల నుంచి వస్తున్న సంతానం సమాజానికి హానికరంగా మారుతున్నారా అనే భావన కలుగుతుందని చెప్పారు. ప్రేమ దొరకని కారణంగా వారంతా అలా తయారవుతున్నారేమో అనే సందేహం వ్యక్తం చేశారు. ప్రేమకు వయస్సుతో నిమిత్తం లేదని అన్ని వయస్సుల వారికి ప్రేమ అవసరమని తెలిపారు. కోరిక, కామం, స్నేహం, ప్రేమ వేర్వేరని చెప్పారు. ఇటీవల భార్యను కోసి ఉడికించిన ఘటనను ఉదహరిస్తూ మనుషులు ప్రేమించడం మానేశారా? అని ప్రశ్నించారు. మాధ్యమాల్లో పెచ్చుమీరిన హింస, సాంకేతికతను ఉపయోగించుకుని పెరుగుతున్న విశృంఖలత, ఉపాధ్యాయులే సామూహిక లైంగిక దాడులకు పాల్పడే ఘటనలు సమాజంలో నెలకొన్న ప్రమాదానికి సంకేతాలని తెలిపారు. సమాజంలో మార్పు రావాలని అభిలషించారు. మనసుల్లో ప్రేమ నింపుకుంటే సున్నితత్వం అలవడుతుందని, ఆ సున్నిత భావన మెరుగైన ప్రపంచాన్ని ఆవిష్కరిస్తుందని తెలిపారు. ఒకవైపు ఆధునీకత పెరిగిపోతుంటే, అదే సమయంలో అంతే అనాగ రికంగా సమాజం మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజాన్ని ప్రేమతోనే గెలవగలమని రాధారాణి చెప్పారు.

సీఎం దృష్టికి తీసుకెళ్తా : అద్దంకి దయాకర్

కులాంతర వివాహితల రక్షణ చట్టంతో పాటు వారికిచ్చే ప్రోత్సాహకం రూ.10 లక్షల పెంపు తదితర డిమాండ్లను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్టు ఆ పార్టీ నేత, సామాజిక ఉద్యమకారుడు అద్దంకి దయాకర్ తెలిపారు. అన్ని విషయాల్లో వన్ నేషన్ అంటూ మాట్లాడుతున్న బీజేపీ కులం విషయంలో మాత్రం వన్ క్యాస్ట్ అని అనడం లేదని విమర్శించారు. ప్రేమంటే తెలియని దౌర్భాగ్యులు ప్రేమికుల మీద దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సినీ దర్శకులు వేణు ఊడుగుల మాట్లాడుతూ కులాంతర వివాహితుల రక్షణ ఉద్యమంలో యువతను ఎక్కువగా భాగస్వాములను చేయాలని సూచించారు. కుల నిర్మూలన సంఘం సలహాదారు వి.లక్ష్మీ నాగేశ్వర్ మాట్లాడుతూ కుల దురహంకార హత్యలు జరిగిన ఘటనలపై ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపించాలని కోరారు. గౌరవాధ్యక్షురాలు గుత్తా జ్యోత్స్న మాట్లాడుతూ ప్రేమించేందుకు మనసు, చెప్పేందుకు ధైర్యం, ఆ ప్రేమను జీవితాంతం నిలుపుకునేందుకు నమ్మకం అవసరమని తెలిపారు. కులాంతర వివాహాలతో కలిగే సంతానం ఆరోగ్యవంతులుగా ఉంటున్నారని తెలిపారు.

సీనియర్ పాత్రికేయులు ఎస్.వినయకుమార్ మాట్లాడుతూ ప్రేమ, కులాంతర, మతాంతర వివాహాల్లో వ్యక్తి స్వాతంత్ర్యాన్ని గౌరవిస్తే అణచివేత ఉండదని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందే తప్ప వ్యక్తులకు రాలేదన్నారు. తల్లిదండ్రులు పిల్లల వివాహాలు చేయడం తమ హక్కుగా భావిస్తున్నారే తప్ప బాధ్యతగా భావించడం లేదన్నారు. సమాజం కూడా పిల్లలకు తమ భాగస్వామిని ఎంచుకునే హక్కు లేదనీ, అది కుటుంబ హక్కు అనే భావనలో ఉందన్నారు. స్త్రీకి కుటుంబంలో స్వాతంత్ర్యం లేకపోవడమే సమస్యకు కారణమని వివరించారు. అరుణోదయ విమల మాట్లాడుతూ ప్రేమ అంటే మానవత్వం అని తెలిపారు.

ప్రేమికులు ఏకం కావాలి : టి.స్కైలాబ్ బాబు

ప్రేమికులందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్న మైందని స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. తెలంగాణలో 128 కులదురహంకార హత్యలు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం కులాంతర వివాహాలను ప్రోత్సహించే క్రమంలో వచ్చిన ఉత్తర్వులన్నింటినీ అమలు చేసుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఏ కులానికి చెందిన వ్యక్తి అయినా సరే మరో కులం వ్యక్తిని వివాహమాడితే దానిని కులాంతర వివాహంగానే గుర్తించి ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులగణనలో కులాంతర వివాహితుల సంఖ్యను బయటపెట్టాలని కోరారు.

సీపీఐ(ఎం) అండ :జాన్ వెస్లీ



కులాంతర, మతాంతర వివాహాలను సీపీఐ(ఎం) ప్రోత్సహిస్తుందని, అలాంటి వివహాలు చేసుకున్న వారికి మొదట్నుంచి అండగా నిలబడిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని కులం భారతదేశంలో మనలను ఒక్కటి కాకుండా చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పై కులాల వారి మధ్య ప్రేమ వివాహాలను ఆమోదిస్తున్న సమాజం, అదే అణగారిన దళితులతో పై కులాల వారితో జరిగే ప్రేమ వివాహాలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నదని చెప్పారు. దళితులకు, ఇతరులకు మధ్య ప్రేమ వివాహాలు జరిగిన ఘటనల్లోనే కులదురహంకార హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. హత్య చేశాక అదేదో పరువు కోసం చేసిన గొప్ప పనిగా చెప్పుకునేంతగా పరిస్థితులు దిగజారాయని వివరించారు. బలమైన కులవ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి ఆర్థికంగా, సాంస్కృతికంగా అన్ని రకాలుగా అభివృద్ధిలోకి తీసుకు రావాల్సిన అవసరముందని, ఒక కులం కన్నా మరో కులం ఎక్కువ అని చెప్పి వర్ణ, కులవ్యవస్థను సమర్థించే మనువాద విధానాలు కలిగిన బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ఏడాదికి 50 వేల హత్యలు జరుగుతున్నాయని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి హత్యలు ఎక్కువగా ఉంటున్నాయన్నారు. సమాజంలో మార్పు కోసం కులాంతర వివాహితుల రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఆ చట్టం కోసం అందరం కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

తీర్మానాలు

కులాంతర వివాహితుల రక్షణ చట్టం తేవాలని కోరుతూ కుల నిర్మూలనా సంఘం అధ్యక్షులు ఎండీ వహీద్ డిమాండ్ చేశారు. అదే విధంగా కులాంతర వివాహితులకు ఇస్తున్న ప్రోత్సాహకాన్ని రూ.10 లక్షల పెంచాలని కోరారు. ఈ రెండు తీర్మానాలను సమ్మేళనం ఆమోదించింది. అంతకు ముందు కార్యక్రమానికి కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం నాయకులు దశరథ్ స్వాగతం తెలుపగా, కుల నిర్మూలనా సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ చంద్ వందన సమర్పణ గావించారు. కార్యక్రమంలో పలువురు గీతాలను ఆలపిస్తూ, కవితలను వినిపిస్తూ అలరించారు. అనంతరం కులదుహంకార హత్యలకు గురైన వారికి ఆదర్శ దంపతులు నివాళులర్పించారు.

బీమా కంపెనీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ఎన్ఎఫ్‌జీఐఈ ప్రధాన కార్యదర్శి బాల సూర్య
ఉప్పల్‌లోని న్యూ ఇండియా ఇన్సూరెన్స్ రీజినల్ కార్యాలయం వద్ద ధర్నా

నవతెలంగాణ-ఉప్పల్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో ప్రభుత్వ రంగ బీమా కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగుల జీవితాలు రోడ్డున పడుతున్నాయని ఎన్ఎఫ్‌జీఐఈ ప్రధాన కార్యదర్శి బాల సూర్య, జీఐఈఏఐఏ హైదరాబాద్ కార్యదర్శి శివశంకర్, హెచ్ఆర్‌జీఐఈఏ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు అన్నారు. ప్రభుత్వరంగ సాధారణ బీమా కంపెనీల జాయింట్ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పల్‌లోని న్యూ ఇండియా ఇన్సూరెన్స్ రీజినల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఆర్‌జీఐఈఏ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ.. 1.8.2022 నుంచి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను వెంటనే సెటిల్ చేయాలని, ఫ్యామిలీ పెన్షన్‌ను 30 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం వాటాను ఎన్‌పీఎస్ ఉద్యోగులకు 14 శాతానికి పెంచాలని, పెన్షన్ అప్డేషన్ సదుపాయం కల్పించాలని కోరారు. ఉద్యోగులందరినీ 1995 పెన్షన్ స్కీంలోకి తీసుకురావాలని, ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీలను బలోపేతం చేయాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోవు కాలంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీఓఏ నాయకులు వై.సుధాకర్‌రావు, ఎన్ఐఏఓఏ అధ్యక్షులు ఏ.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

RAJ PACKAGING INDUSTRIES LIMITED

CIN: L25209TG1987PLC007550

Reg.Office: 6-3-1247, Metro Residency, Flat No.202 & 203, Rajbhavan Road, Hyderabad - 500 082, Telangana, Ph. No. 040-23392024 / 25, Email: info@rajpack.com

31,డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు 9నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2024 (ఆడిట్‌చేయనివి)	31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2024 (ఆడిట్‌చేయనివి)	31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సం॥కి 31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	725.79	718.07	706.84	2,247.50	2,265.14	3,021.76
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను & మినహాయింపు ఐటంలకు ముందు)	(44.53)	(44.31)	(70.06)	(75.53)	(166.33)	(189.75)
3	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం)	(33.25)	(33.08)	(52.40)	(56.29)	(124.19)	(141.75)
4	కాలవ్యవధి/ సంవత్సరం కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	(33.01)	(32.84)	(48.54)	(55.59)	(113.55)	(140.40)
5	ఈక్విటీ వాటా మూలధనం	456.98	456.98	456.98	456.98	456.98	456.98
6	రిజర్వు రివాల్యుయేషన్ మినహా రిజర్వు	-	-	-	-	-	872.81
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) బేసిక్ మరియు డైల్యూటెడ్ (వార్షికం కానిది)	(0.73)	(0.72)	(1.15)	(1.23)	(2.72)	(3.10)

ముఖ్యాంశాలు:

ఎ) పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14,ఫిబ్రవరి,2025 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

బి) సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా వున్నవి. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు వరుసగా బిఎస్ఇ లిమిటెడ్ (http://www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (http://www.rajpack.com/Financials-2024-25.html) పై కూడా అందుబాటులో వుంటాయి.

దీనికి సంబంధించిన పూర్తి వివరాలను పొందేందుకు దిగువ సూచించిన క్విక్ రెస్పాన్స్ కోడ్ ("క్యూఆర్ కోడ్") స్కాన్ చేయగలరని మనవి.

FINANCIALS 2024-2025

For RAJ PACKAGING INDUSTRIES LTD.,
సం/-
ప్రేమ్ చంద్ కంకారియా
మేనేజింగ్ డైరెక్టర్
DIN No. 00062584

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2025

GOLDEN CARPETS LTD

(CIN No.L17220TG1993PLC016672)

Regd. Off : # 8-2-596/5/B/1/A, Road No.10, Banjara Hills, Hyderabad - 500034, goldencarpetsltd@gmail.com

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ. లక్షల్లో)

వివరాలు	ముగిసిన 3 నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన 3 నెలలకు 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన 3 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	17.28	19.36	20.43	56.09	58.37	85.78
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల కు ముందు)	(6.60)	(1.51)	(3.86)	(12.00)	(14.24)	(6.89)
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(6.60)	(1.51)	(3.86)	(12.00)	(14.24)	(6.89)
పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(6.60)	(1.51)	(3.86)	(12.00)	(14.24)	(4.76)
కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(6.60)	(1.51)	(3.86)	(12.00)	(14.24)	(4.76)
ఈక్విటీ వాటా మూలధనం	844.12	844.12	844.12	844.12	844.12	844.12
గత సం॥లో ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)						
వాటా ఒక్కింటికి రాబడులు (రూ.-/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)						
1. బేసిక్	(0.10)	(0.02)	(0.06)	(0.18)	(0.22)	(0.07)
2. డైల్యూటెడ్	(0.10)	(0.02)	(0.06)	(0.18)	(0.22)	(0.07)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: (https://www.bseindia.com/corporates/ann.aspx?scrip=531928) నందు అందుబాటులో ఉంటాయి.

మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలు అనువని ఐఎన్‌డి-ఏఎస్ రూల్స్/ఏఎస్ రూల్స్‌ను అనుసరించి లాభనష్టాల నివేదికలో వర్తించునట్లుగా సర్దుబాటు చేయబడినది.

for Golden Carpets Ltd.
సం/-
శ్రీ క్రిష్ణ నాయక్
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 14 ఫిబ్రవరి, 2025
ప్రదేశం: హైదరాబాద్

ఎగ్జిబిషన్ సొసైటీలో 'న్యాయ సేవలు'

నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీలో న్యాయ సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలువురు న్యాయ చట్టాలు, ఇతర అంశాల గురించి సొసైటీలో ఉన్న స్టాల్‌ను సందర్శించి తెలుసుకున్నారు. దాదాపు 200 మంది ఈ కేంద్రాన్ని సందర్శించినట్టు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసింది. లీగల్ ఎయిడ్ కేంద్రాన్ని ఈనెల ఆరున హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా స్టాల్ సందర్శకులు చట్టాలు, ఇతర పథకాలు, అవకాశాల గురించి ప్యానెల్ లాయర్లతో చర్చించారు. తమకున్న అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. ఇందుకుగాను ఎగ్జిబిషన్ సొసైటీ నుంచి ప్రశంసా పత్రాన్ని అందజేసినట్టు లీగల్ ఎయిడ్ కేంద్రం సభ్యకార్యదర్శి తెలిపారు.

TECHNVISION VENTURES LIMITED

1486 (12-13-522), Lane No.13, Street No. 14, Tarnaka, Secunderabad - 500 017
CIN: L51900TG1980PLC054066, Fax: 040-27173240, E-mail: info@technvision.com

31 డిసెంబర్, 2024తో ముగిసిన మూడో త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో, ఈక్విటీ షేర్ డాటా మినహా)

క్ర. సం	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31,డిసెంబర్,2024 (ఆడిట్‌చేయనివి)	గత సంవత్సరంలో 30,సెప్టెంబర్,2024తో ముగిసిన త్రైమాసిక (ఆడిట్‌చేయనివి)	31,డిసెంబర్,2023తో ముగిసిన గత సంవత్సరం సంబంధిత 3నెలలకు (ఆడిట్‌చేయనివి)	సం.నుంచి తేది 31,డిసెంబర్,2024	గత సం. నుంచి తేదీ వరకు 31,డిసెంబర్,2023	ముగిసిన సంవత్సరం 31, మార్చి,2024 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31,డిసెంబర్,2024 (ఆడిట్‌చేయనివి)	గత సంవత్సరంలో 30,సెప్టెంబర్,2024తో ముగిసిన త్రైమాసిక (ఆడిట్‌చేయనివి)	31,డిసెంబర్,2023తో ముగిసిన గత సంవత్సరం సంబంధిత 3నెలలకు (ఆడిట్‌చేయనివి)	సం.నుంచి తేది 31,డిసెంబర్,2024	గత సం. నుంచి తేదీ వరకు 31,డిసెంబర్,2023	ముగిసిన సంవత్సరం 31, మార్చి,2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం	486.12	584.17	373.83	1,548.05	1,123.20	1,577.55	8,184.55	5,569.26	5,978.32	19,006.97	14,109.49	19,333.36
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	42.80	58.05	11.43	143.40	48.76	78.48	160.01	(227.16)	925.08	176.58	519.94	1,425.79
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	42.80	58.05	11.43	143.40	48.76	78.48	160.01	(227.16)	925.08	176.58	519.94	1,425.79
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	31.89	43.32	7.30	107.04	35.00	57.04	136.11	(258.19)	894.22	94.03	466.53	1,353.29
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్నుతరువాత) & ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	31.89	43.32	7.30	107.04	35.00	57.04	136.11	(258.19)	894.22	94.03	466.53	1,353.29
6	ఈక్విటీ వాటా మూలధనం	627.50	627.50	627.50	627.50	627.50	627.50	627.50	627.50	627.50	627.50	627.50	627.50
7	గత సంవత్సరం కొరకు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	1074.22	1042.35	945.25	1074.22	945.25	967.28	228.48	115.79	(828.84)	228.48	(828.84)	59.87
8	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.10/- చొప్పున)												
	బేసిక్	0.51	0.69	0.12	1.71	0.56	0.91	2.17	(4.11)	14.25	1.50	7.43	21.57
	డైల్యూటెడ్	0.51	0.69	0.12	1.71	0.56	0.91	2.17	(4.11)	14.25	1.50	7.43	21.57

గమనికలు:

1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు ఎక్స్ఛేంజి వెబ్‌సైట్లు అనగా www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.technvision.com పై అందుబాటులో ఉంటాయి.
2. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.02.2025న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రికార్డుపై చేర్చబడినవి.
3. సంవత్సర కాలంలో ఇన్వెస్టర్ల నుండి ఏలాంటి ఫిర్యాదులు స్వీకరించబడలేదు.
4. సబ్సిడరీలు అనగా 5 ఎలిమెంట్స్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిటి కార్పొరేషన్ ఐఎన్‌సి-యుఎస్ఏ, అస్పెల్ ఫోర్స్ పిటి లిమిటెడ్ -సింగాపూర్ మరియు దీని సబ్సిడరీ కంపెనీలు అనగా సోలిక్స్ టెక్నాలజీస్ ఐఎన్‌సి, యుఎస్ఏ మరియు దీని సబ్సిడరీ సోలిక్స్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎమగిగా కార్పొరేట్ యుఎస్ఏ యొక్క అంకెలతోసహా కన్సాలిడేటెడ్ ఫలితాలు కలవు.
5. సబ్సిడరీ కంపెనీ యొక్క అంకెల కొరకు పరిగణించిన ఎక్స్ఛేంజ్ కన్వర్షన్ రేటు అనగా @ యుఎస్ డాలర్ 1రూ.= రూ.85.62 (గత త్రైమాసికం 31.12.2022 నాటికి-1యుఎస్‌డి= రూ.83.12 లు)
6. ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణ నిర్ధారించుటకు గత సంవత్సరం/ కాలవ్యవధుల అంకెలు రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.
7. పై ఫలితాలలో మైనారిటీ వడ్డీ తగనట్లుగా రిఫ్లెక్ట్ చేయబడినది మరియు పైన పేర్కొన్న ఫలితాలు ఐఏఎస్ వద్ద లెక్కించబడినవి నికర లాభం నెలసరి వడ్డీ నుంచి తగ్గించబడింది.

బోర్డు తరపున
for TechNVision Ventures Limited
సం/-
గీతాంజలి తూర్పాన్
పూర్తికాలపు డైరెక్టర్& సిఎఫ్‌ఓ
DIN: 01498741

తేది: 14-02-2025
ప్రదేశం: సికింద్రాబాద్

డిగ్రీ అధ్యాపకుల వయో పరిమితిని 65 ఏండ్లకు పెంచండి

ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డికి టీఏసీటీఏ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రొఫెసర్లతో సమానంగా డిగ్రీ అధ్యాపకులకూ వయో పరిమితిని 65ఏండ్లకు పెంచాలని తెలంగాణ అఫిలియేటెడ్ కాలేజీ టీచర్ల సంఘం (టీఏసీటీఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డిని ఆ సంఘం అధ్యక్షులు గంటా జలంధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సూరారపు బిక్షం నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. విశ్వవిద్యాలయాల్లోని ప్రొఫెసర్ల వయో పరిమితిని 60 నుంచి 65 పెంచడం హర్షణీయమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకున్నారనీ, ఆయనకు ధన్యావాదాలు ప్రకటించారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో పనిచేస్తున్న అధ్యాపకుల వయో పరిమితిని కూడా 65 ఏండ్లకు పెంచాలని కోరారు. వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఏసీటీఏ నాయకులు బిక్షపతి, రాజేశ్వర్, సమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 1233 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 1233 దరఖాస్తులు అందాయి. ఈ మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 96, విద్యుత్ శాఖకు 76, రెవెన్యూ శాఖకు 36, ప్రవాసీ ప్రజావాణికి 01, ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 974 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు 50 దరఖాస్తులు అందాయి.

Softsol India Limited

Regd. Off: Plot No. 4, Software Units Layout, Cyberabad, Hyderabad-500 081, India
T: +91 (40) 42568500, E: cs@softsol.com, URL: www.softsolindia.com, CIN: L72200TG1990PLC011771

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సంబంధించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

(రూపాయలు లక్షల్లో ఇపిఎస్ మినహా)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2024 (ఆడిట్‌చేయనివి) (రిఫర్ నోట్ 3)	30-09-2024 (ఆడిట్‌చేయనివి) (రిఫర్ నోట్ 3)	31-12-2023 (ఆడిట్‌చేయనివి) (రిఫర్ నోట్ 3)	ముగిసిన తొమ్మిది నెలలకు 31-12-2024 (ఆడిట్‌చేయనివి) (రిఫర్ నోట్ 3)	31-12-2023 (ఆడిట్‌చేయనివి) (రిఫర్ నోట్ 3)	ముగిసిన సం॥కి 31-03-2024 (ఆడిట్‌చేసినవి) (రిఫర్ నోట్ 3)
1.	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	404.75	507.65	512.92	1,414.50	1,427.03	1,927.45
2.	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్నుకు ముందు & మినహాయింపుగల ఐటంలకు ముందు నికర లాభం/ (నష్టం)	216.28	324.50	341.91	864.60	920.07	1,227.47
3.	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్నుకు ముందు & మినహాయింపుగల ఐటంలకు ముందు నికర లాభం/ (నష్టం)	216.28	324.50	341.91	864.60	920.07	1,227.47
4.	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్నుకు ముందు మరియు మినహాయింపుగల ఐటంల తరువాత నికర లాభం/ (నష్టం)	170.42	227.59	242.81	652.18	669.55	983.41
5.	నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్నుకు ముందు నికర లాభం/ (నష్టం)	-	147.65	(63.04)	164.27	109.83	106.36
6.	నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్నుకు ముందు నికర లాభం/ (నష్టం)	-	147.65	(63.04)	164.27	(73.08)	57.50
7.	కాలవ్యవధి/ సంవత్సరం కొరకు లాభం	170.42	375.24	179.77	816.45	779.38	1,040.91
8.	కాలవ్యవధి/ సంవత్సరం కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	170.42	614.79	290.25	1,003.63	1,633.06	920.14
9.	ఈక్విటీ వాటా మూలధనం	1,517.77	1,517.77	1,517.77	1,517.77	1,517.77	1,517.77
10.	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)						14,243.13
11.	ఈక్విటీ వాటా ఒక్కింటికి లాభం/(నష్టం) (రూ.)	1.15	2.54	1.22	5.53	5.28	7.05
	కొనసాగుతున్న ఆపరేషన్లు	1.15	1.54	1.64	4.42	4.54	6.66
	నిలిచిపోయిన ఆపరేషన్లు	-	1.00	(0.42)	1.11	0.74	0.39

గమనిక:

1) సెబీ (ఎల్‌ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇతో దాఖలుచేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్స్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.softsolindia.com పై అందుబాటులో ఉంటాయి.
2) పై పేర్కొన్న ఆడిట్‌చేయని స్టాండ్‌లోన్ ఆర్థిక ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 ఫిబ్రవరి, 2025న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
3) కంపెనీ దీని పూర్తిగా స్వంతమైన సబ్సిడరీ కోవన్స్ సాఫ్ట్‌సోల్ లిమిటెడ్ (సిఎస్ఎల్)లోకి ఐటి/ఐటిఇఎస్ వ్యాపారం విలీనంకోసం కంపెనీల చట్టం, 2013 ('స్కీమ్')లోని సెక్షన్ 230 నుండి 232 క్రింద స్కీమ్ ఆఫ్ అరెంజ్‌మెంట్‌ను 14 ఆగస్టు, 2024న బోర్డు ఆమోదించింది. అవసరమైన చట్టబద్ధమైన ఆమోదాల స్వీకరణను అనుసరించి మరియు స్కీమ్ అనుసరించి, స్కీమ్ క్రింద ఎన్‌సిఎల్‌టి ద్వారా ఆమోదించినట్లుగా 1 ఏప్రిల్, 2023 అపాయింట్‌మెంట్ తేదితో 26 సెప్టెంబర్, 2024 నాటి నుండి ఐటి/ ఐటిఇఎస్ వ్యాపారాన్ని కంపెనీ విలీనం చేసింది. పర్యవసానంగా, 26 సెప్టెంబర్, 2024 వరకు కాలవ్యవధి కొరకు, 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు ఆరు నెలలకు మరియు 31 మార్చి, 2024తో ముగిసిన సంవత్సరం కాలవ్యవధి కొరకు వారి ఐటి/ఐటిఇఎస్ వ్యాపారం యొక్క ఆర్థిక ఫలితాలను ఈ డిమర్జర్ ప్రభావం రిఫ్లెక్ట్‌కు నిలిచిపోయిన ఆపరేషన్లుగా సమర్పించబడ్డాయి.
4) డిమర్జర్ అనుగుణంగా, కంపెనీ తన ఖాతా పుస్తకాల నుండి సిఎస్ఎల్ సేవల వ్యాపారానికి సంబంధించి సెప్టెంబర్ 26, 2024 నాటికి ఆస్తులు మరియు అప్పుల మోస్తున్న మొత్తాన్ని రద్దు చేసింది.
5) ప్రస్తుత త్రైమాసికానికి సంబంధించిన పుస్తకాలలో వాయిదా వేసిన పన్నుల కోసం ఎలాంటి సర్దుబాట్లు నమోదు చేయబడలేదు. ఈ సర్దుబాట్లు సంవత్సరం చివరిలో చేయబడతాయి.
6) కంపెనీ "ఇన్‌ఫ్రా వ్యాపారం" అనే ఒకే వ్యాపార విభాగాన్ని కలిగి ఉంది.
7) ప్రస్తుత కాలవ్యవధి పోల్చుటకు వీలుగా అవసరమైనట్లుగా గత కాలవ్యవధి యొక్క అంకెలు రీగ్రూప్ చేయబడినవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For Softsol India Limited
సం/-
భాస్కర్ రావు మదాల
పూర్తికాలపు డైరెక్టర్

తేది: 14-02-2025
ప్రదేశం: హైదరాబాద్

సూర్యలక్ష్మి కాటన్ మిల్స్ లిమిటెడ్

SURYALAKSHMI CIN - L17120TG1962PLC000923

రిజిష్టర్డు ఆఫీసు: సూర్యటవర్స్, 6వ అంతస్తు, 105 ఎస్ పి రోడ్, సికింద్రాబాద్-500003.
Ph.:040-27819856 / 27885200 email : slcmltd@suryalakshmi.com; website : www.suryalakshmi.com.

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(అంకెలు రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన ప్రస్తుత/ తొమ్మిది నెలల కాలానికి 31-12-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	19469.63	54913.65	18509.55
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (+)/నష్టం(-) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	133.58	224.63	162.69
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	133.58	117.91	122.33
4	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	91.72	81.35	87.91
5	నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	0.00	0.00	0.00
6	కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	91.72	81.35	87.91
7	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	103.09	81.87	78.34
8	చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ముఖ విలువ- రూ.10)	1880.53	1880.53	1880.53
9	రిజర్వులు (గత అకౌంటింగ్ సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా రివ్యాల్యువేషన్ రిజర్వులు మినహాయించి)	24547.37		
10	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) రూ.లో			
	(ఎ) కొనసాగుతున్న ఆపరేషన్‌ల కొరకు	0.49	0.43	0.47
	(బి) నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు (బేసిక్)	-	-	-
	(సి) కొనసాగుతున్న& నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు (బేసిక్)	0.49	0.43	0.47

గమనికలు:

1) 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 ఫిబ్రవరి, 2025న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల వారి సంబంధిత సమావేశంలో ఆమోదించబడినవి మరియు చట్టబద్ధమైన ఆడిటర్లు ఆర్థిక ఫలితాలపై మార్పులులేని అభిప్రాయాన్ని జారీచేశారు.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్లు: www.nseindia.com, www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryalakshmi.com నందు అందుబాటులో ఉన్నాయి.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
పారితోష్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది : 14-02-2025

మరో ముగ్గురు బందీలను విడుదల చేయనున్న హమాస్

టెహ్రాన్ : తమ వద్దనున్న బందీల్లో మరో ముగ్గుర్ని హమాస్ శనివారం విడుదల చేయనుంది. విడుదల చేసే బందీల పేర్లను శుక్రవారం ప్రకటించింది. అలెగ్జాండర్ ట్రూఫనోవ్, సగ్గై డెకెల్-చెన్, యారి హర్న్ అనే ముగ్గురు ఇజ్రాయిలీలను విడుదల చేస్తున్నట్లు హమాస్, పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ (పిఐజె) వెల్లడించాయి. ఈ జాబితాను ఇజ్రాయిల్ కూడా ఆమోదించింది. అలాగే ముగ్గురు బందీలకు విడుదలకు ప్రతిగా 369 మంది పాలస్తీనీయుల్ని ఇజ్రాయిల్ విడుదల చేయనుంది. కాగా, ఇజ్రాయిల్ దాడుల కారణంగా ఇప్పటి వరకూ 48,239 మంది మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. 1,11,676 మంది గాయపడినట్లు తెలిపింది. అయితే గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం మృతుల సంఖ్య 61,709కు చేరినట్లు ప్రకటించింది.

శిథిలాల కింద గల్లంతైన వేలాది మంది మృతి చెందినట్టు ధ్రువీకరించింది. కాగా గాజాను స్వాధీనం చేసుకుంటామనే డోనాల్డ్ ట్రంప్ ప్రకటనపై చర్చిండానికి సౌదీ అరేబియా సమావేశం నిర్వహించనుంది.

ఇంజినీరింగ్ విద్యలో కీలక మార్పులు

విద్యార్థులకు కామన్ సిలబస్ అమలు
అన్ని వర్సిటీల పరిధిలో 160 క్రెడిట్స్
ఒకే డిటెన్షన్ విధానం ఉండేలా చర్యలు
ఉన్నత విద్యామండలి సమాలోచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ విద్యలో కీలక మార్పులు తీసుకురావాలని ఉన్నత విద్యామండలి సమాలోచన చేస్తున్నది. ప్రస్తుతం జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ) హైదరాబాద్, ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ), కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ), మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ) పరిధిలో ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి. అయితే అన్ని విశ్వవిద్యాలయాల పరిధిలో ఒకే విధమైన సిలబస్, క్రెడిట్స్, డిటెన్షన్ విధానం అమలు కావడం లేదు. ఒక్కో విశ్వవిద్యాలయం పరిధిలో ఒక్కో రకమైన విధానం అమలవుతున్నది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు జేఎన్టీయూ హైదరాబాద్ పరిధిలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం రెండో సెమిస్టర్ విద్యార్థులు రెండో ఏడాది మూడో సెమిస్టర్‌కు ప్రమోట్ కావాలంటే 25 శాతం క్రెడిట్స్ సాధించాలి. అదే ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) పరిధిలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం రెండో సెమిస్టర్ నుంచి రెండో ఏడాది మూడో సెమిస్టర్‌కు ప్రమోట్ కావాలంటే 50 క్రెడిట్లు పొందాలి. ఇలా విశ్వవిద్యాలయాల మధ్య ప్రమోట్ కావడానికి, డిటెన్షన్ విధానం అమల్లో వ్యత్యాసం ఉన్నది. దీంతో జేఎన్టీయూహెచ్ పరిధిలో 25 ఆపైన క్రెడిట్లు సాధించిన విద్యార్థులు రెండో ఏడాదికి ప్రమోట్ అవుతున్నారు. అదే ఓయూ పరిధిలో 49 క్రెడిట్లు సాధించినా డిటెన్షన్ అవుతున్నారు. ప్రమోట్ కావాలంటే 50 క్రెడిట్లు సాధించాల్సిందే. ఇదే అంశాన్ని ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ ప్రస్తావించారు. విశ్వవిద్యాలయాల్లో వేర్వేరు డిటెన్షన్ విధానాన్ని అనుసరించడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ప్రస్తుత విద్యాసంవత్సరానికి ప్రభుత్వం సడలింపు ఇచ్చింది. వచ్చే విద్యాసంవత్సరంలో ఇంజినీరింగ్ విద్యలో కీలక మార్పులు తేవాలని భావిస్తున్నది. అందులో భాగంగానే అన్ని వర్సిటీల పరిధిలో 160 క్రెడిట్స్ ఉండాలని ఉన్నత విద్యామండలి నివేదికను రూపొందిస్తున్నది. కామన్ సిలబస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నది. డిటెన్షన్ లేదా ప్రమోట్ కావడానికి అన్ని వర్సిటీల పరిధిలో ఒకే రకమైన విధానం ఉండేలా క్రెడిట్స్ ఉండాలని భావిస్తున్నది. దీనిపై ఉన్నత విద్యామండలి, ఓయూ, జేఎన్టీయూహెచ్, కేయూ, ఎంజీయూ అధికారులు సమాలోచన చేస్తున్నారు. ఏకాభిప్రాయం వచ్చాక నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తారు. ప్రభుత్వం ఆమోదించగానే వచ్చే విద్యాసంవత్సరం ఈ నిర్ణయాలను అమలు చేసే అవకాశమున్నది. ఇంకోవైపు ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రస్తుతం ఇంటర్న్‌షిప్ అమల్లో ఉన్నది. దాన్ని కొనసాగిస్తూనే విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటించేలా ఉన్నత విద్యామండలి సమాలోచన చేస్తున్నది. పరిశ్రమలతో అనుసంధానం చేస్తూ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని భావిస్తున్నది. దాంతోపాటు ప్రాజెక్టు వర్క్, ఎక్స్‌పీరియెన్స్ లెర్నింగ్ వంటి వాటిని కూడా అమలు చేయాలని అధికారులు సమాలోచన చేస్తున్నారు. కోర్ బ్రాంచీలైన సివిల్, మెకానికల్ వంటి కోర్సుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డాటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి వాటిని కూడా సబ్జెక్టులుగా చేర్చాలని భావిస్తున్నారు. దానివల్ల కోర్ బ్రాంచీల్లో కూడా ఎక్కువ మంది విద్యార్థులు చేరేందుకు అవకాశముంటుందని ఆలోచన చేస్తున్నారు.



సీసీటీవీ నిఘాతో ఇంటర్ బోర్డు విప్లవాత్మక అడుగు

కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన విద్యాకమిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ ప్రయివేటు, గురుకుల జూనియర్ కాలేజీల్లో అత్యాధునిక సీసీటీవీ నిఘా వ్యవస్థను అమలు చేయడం ద్వారా పరీక్షల నిర్వహణలో పారదర్శకత, సమగ్రత, భద్రతను నిర్ధారించడంలో తెలంగాణ ఇంటర్మీడియెట్ విద్యామండలి (టీజీబీఐఈ) విప్లవాత్మకమైన అడుగును వేసింది. ఇంటర్ బోర్డులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను శుక్రవారం విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, సభ్యులు పీఎల్ విశ్వేశ్వరరావు, జ్యోత్స్నరెడ్డి సందర్శించి పరిశీలించారు. తెలంగాణ విద్యావ్యవస్థలో మొదటిసారిగా ప్రవేశపెట్టిన ఈ చొరవ పరీక్షా కేంద్రాల నిజ సమయ పర్యవేక్షణను మెరుగుపరుస్తుందని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత, న్యాయమైన పరీక్షా వాతావరణాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో ఎనిమిది వేల కంటే ఎక్కువ హై రిజల్యూషన్ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను అనుసంధానం చేశామని వివరించారు. పరీక్షా కేంద్రాలను ఏకకాలంలో పర్యవేక్షించడానికి, మార్గదర్శకాలను కచ్చితంగా పాటించేలా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. పరీక్ష సమగ్రత, పర్యవేక్షణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడంలో ఇంటర్ బోర్డు దార్శనికత చురుకైన విధానాన్ని ఆకునూరి మురళి ప్రశంసించారు. ఇది విద్యారంగంలో మైలురాయిగా నిలుస్తుందన్నారు. పరీక్షల సంస్కరణలకు కొత్త ప్రమాణంగా నిలిచిందని వివరించారు. ములుగు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రత్యక్ష నిఘాను సమీక్షిస్తూ పరీక్షను సజావుగా నిర్వహించడం, పర్యవేక్షణ బృందం, సామర్థ్యాన్ని ఆయన ప్రశంసించారు. కృష్ణ ఆదిత్య చొరవ విద్యా నైపుణ్యం, న్యాయమైన మూల్యాంకన పద్ధతుల పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా ఇతర విద్యాబోర్డులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

కేసీఆర్ బహిష్కరణ కాదు..
నీ నిష్క్రమణ ఖాయం

సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్ బహిష్కరణ కానీ పని అనీ, అదే సమయంలో ప్రజా జీవితం నుంచి సీఎం రేవంత్ రెడ్డి సామాజిక నిష్క్రమణ ఖాయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నోరు మంచిదైతే ఊరు మంచిదైతని హితవు పలికారు. సీఎం రేవంత్ రెడ్డి నోరే అతన్ని పూర్తిగా కనుమరుగు చేస్తుందని తెలిపారు. కులగణన వట్టిదేననీ, అందుకే కాంగ్రెస్ పార్టీ నాయకులే విమర్శిస్తున్నారని చెప్పారు. తన సొంత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాధానం చెప్పుకోలేని సీఎంకు బీఆర్ఎస్‌ను విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. రేవంత్ రెడ్డిది తెలంగాణ ద్రోహుల భాష అనీ, అదే భాషను కొనసాగిస్తే జన జీవన స్రవంతిలో ఉండబోరని హెచ్చరించారు.

85 శాతం అప్పులు చేస్తూ తెలంగాణ అప్పులపై విమర్శలా?

దేశ ఆదాయంలో 85 శాతం అప్పులు చేస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి తెలంగాణ అప్పులపై ఎలా విమర్శలు చేస్తారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. గతంలో 46 శాతం మాత్రమే అప్పులుండేవని గుర్తుచేశారు. తెలంగాణ ఆదాయంలో 26 శాతం అప్పులున్నాయన్నారు. అగ్రరాజ్యాలుగా చెప్పుకునే దేశాలు కూడా అప్పులు చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి తెలుసుకోవాలని సూచించారు. నిర్మలా సీతారామన్ రాజకీయాలు చేస్తే తాము కూడా రాజకీయాలు చేస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ నేతలను ప్రజలే తరిమికొడుతారు : తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చని కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలంగాణలో జీవించే హక్కు లేదని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో కేసీఆర్‌కి జీవించే హక్కు లేదన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలన చూస్తుంటే తెలంగాణలో తుగ్లక్ పాలన గుర్తుకు వస్తుందని తెలిపారు. ఆలోచనలేని విధానాల వల్ల తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

తెలంగాణపై మోడీది సవతి తల్లి ప్రేమ

కేంద్రం వివక్షతపై దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి : రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్రంలోని బీజేపీ సర్కార్ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్రం నిధులు ఇవ్వడం లేదనీ, విభజన హామీలు అమలు చేయడం లేదని తెలిపారు. కేంద్రంపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రూ.15 వేల కోట్లు మిగులు బడ్జెట్ ఇవ్వగా,టీఆర్ఎస్ రూ.ఏడున్నర లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన అంశాన్ని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఎందుకు చెప్పలేక పోయారు? అని ప్రశ్నించారు. కేంద్రం వివక్షతపై దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పీఎం నరేంద్రమోడీ తెలంగాణపై అక్కసు వెళ్లగక్కు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణపై మోడీ కక్ష కట్టారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు బీజేపీ కూడా మద్ధతిచ్చిందని మోడీ గుర్తుపెటుకోవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పాలన చేతగాక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలనీ, గిరిజన, హార్టికల్చర్ యూనివర్సిటీలకు నిధులు విడుదల చేయాలనీ, కొత్తగా రోడ్లు, రైల్వే లైన్స్‌ను ఏర్పాటు చేయాలనీ, నాలుగు వేల మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తిలో మిగిలిన 2,400 మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తికి సహకరించాలని కోరారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని, షెడ్యూల్ 9, 10 లోని అంశాలను అమలు చేయాలని చిన్నారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

- మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి మాదిగ మేధావులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఫోరం ప్రతినిధులు ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, ఓయూ వీసీ ప్రొఫెసర్. ఎం.కుమార్, ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.కాశీం, ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, ఏబిసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ,తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్ కలిశారు. వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి రేవంత్ రెడ్డి చూపిన చొరవకు ధన్యవాదాలు తెలియజేశారు.

మాజీ సీఎం దామోదరం సంజీవయ్యకు సీఎం రేవంత్‌రెడ్డి నివాళి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సంజీవయ్య చిత్రపటానికి సీఎం రేవంత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మెన్లు పటేల్ రమేష్‌రెడ్డి, మానాల మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తదితరులున్నారు.

ఈపీటీఆర్ఐని గాడిలో పెట్టండి

- ప్రపంచస్థాయి సంస్థ సమస్యల నిలయంగా మారడమేంటి?: ఈపీటీఆర్ఐలో ఆకస్మిక తనిఖీలో మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ శిక్షణా సంస్థ(ఈపీటీఆర్ఐ) నేడు సమస్యల నిలయంగా మారడంపై రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తులనాడారు. వెంటనే ఈపీటీఆర్ఐని గాడి పెట్టాలనీ, అవసరాలపై సమగ్ర నివేదిక అందజేయాలని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ అహమద్ నదీంను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో గల ఈపీటీఆర్ఐ సంస్థను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగస్తుల సమస్యలను అడిగి తెలుసుకొని తక్షణ పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. గవర్నమెంట్ సంస్థల ద్వారా ప్రయివేటుకు ఇచ్చే పనులని ఈపీటీఆర్ఐకి నామినేషన్ పద్ధతిలో ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంస్థని ఆధునీకరించేందుకు ప్రభుత్వం నుంచి కావాల్సిన నిధుల కోసం తగిన ప్రతిపాదనలను పంపించాలని సూచించారు. అనంతరం గ్రీన్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతకి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మంత్రి సురేఖతో పాటు అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం, పీసీసీఎఫ్ ఆర్ఎం.డోబ్రియల్, ఈపీటీఆర్ఐ సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ స్వరాజ్, డాక్టర్ జి.రమేష్, సంస్థ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రకటనతో అమ్లా చూర్ణం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆయుర్వేదిక్ మందు అమ్లా చూర్ణంను తప్పుడు ప్రకటనలు చేస్తూ మార్కెటింగ్ చేస్తున్నారని డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో దీనిని గుర్తించి సీజ్ చేసినట్టు శుక్రవారం డీసీఏ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. దీనిని హైదరాబాద్‌లోని మన్సూరాబాద్‌కు చెందిన రినివా ఆయుర్వేద ప్రయివేట్ లిమిటెడ్ తయారు చేస్తున్నట్టుగా గుర్తించారు. కేసు నమోదు చేసిన అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

దళిత విద్యార్థి చేతులు నరకటం అమానుషం

- ఎస్ఎఫ్ఐ-కేవీపీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమిళనాడులో దళిత విద్యార్థి చేతులు నరకటం అమానుషమని ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీలు తెలిపాయి. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుల్లెట్ బండి నడుపుతున్నందుకు దళిత విద్యార్థి చేతులు నరికిన దారుణ ఘటన తమిళనాడులో జరిగిందని తెలిపారు. శివ గంగై జిల్లా మానామదురైకి చెందిన దళిత యువకుడు అయ్యసామి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో ఏడాది చదువుతున్నాడనీ, అతడికి బుల్లెట్ బైక్ ఉండటం మరో సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు యువకులకు కంటగింపుగా మారిందని తెలిపారు. బుధవారం అయ్యసామి తరగతులు ముగిసిన తర్వాత బండిపై ఇంటికి వెళ్తుండగా ముగ్గురు విద్యార్థులు అడ్డుకుని " షెడ్యూల్డ్ కులంలో పుట్టిన నువ్వు బుల్లెట్ ఎలా నడుపు తావ్? " అంటూ రెండు చేతులు నరికేశారని పేర్కొన్నారు. అనంతరం బాధిత విద్యార్థి ఇంటికెళ్లి విధ్వంసం సష్టించారనీ, ఘటనలో తీవ్రంగా గాయపడిన యువకుడు ప్రస్తుతం మదురై రాజాజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. దారణమైన కులదురంకార చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మానవ అక్రమ రవాణను నిర్మూలించడం మన అందరి బాధ్యత

- దివ్య దేవరాజన్, పద్మశ్రీ సునీత కృష్ణన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మనుషుల అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చునిఅని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ప్రజ్వల సంస్థ ఫౌండర్ సునీత కృష్ణన్ సూచించారు. స్వచ్ఛంద సంస్థ ప్రజ్వల, తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. దివ్య దేవరాజన్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాకు ఎక్కువగా పేద, మధ్యతరగతి అమ్మాయిలు, మహిళలు గురవుతున్నారని తెలిపారు. దీనిని అరికట్టేందుకు మహిళా సంఘాలకు, పాఠశాలలకు అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక సమస్యలతో ఉన్న మహిళలను టార్గెట్ గా చేసుకుని అక్రమ రవాణా చేస్తూ బలవంతంగా వ్యభిచారం చేయిస్తున్నారని తెలిపారు. సునీత కృష్ణన్ మాట్లాడుతూ సైబర్ ట్రాఫికింగ్‌తో మానవ అక్రమ రవాణా మరింతగా పెరిగిందని తెలిపారు. విద్యార్థులు అనవసరమైన యాప్స్ ద్వారా వ్యక్తిగత ఫోటోలు పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ గురవుతున్నారని చెప్పారు. ఈ శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ ఆధారిత అక్రమ రవాణా, చట్టాలు, సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల గురించి చెప్పనున్నారు.

105 ఇంటిగ్రేటెడ్ గురుకులాల పనులు

రెండేండ్లలో పూర్తి చేయాలి



స్థలాల గుర్తింపునకు సంబంధించి వారంలో నివేదిక అందించాలి

కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు చేపట్టాలి

అనువైన స్థలం లేకుంటే ప్రత్యామ్నాయం చూడాలి

స్థలాలున్న చోట పనులను వెంటనే ప్రారంభించాలి : అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 105 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలకు సంబంధించిన పనులను రెండేండ్లలో వంద శాతం పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రతి నియోజకవర్గంలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వంద నియోజవర్గాల్లో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని చెప్పారు. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయింపులు పూర్తయిన వాటికి అనుమతులకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు గురుకుల పాఠశాలల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని కోరారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని సూచించారు.

కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి వీలైనంత త్వరగా స్థలాల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. గురుకుల పాఠశాలల నిర్మాణానికి స్థలాల గుర్తింపు ప్రక్రియకు సంబంధించి వారం రోజుల్లో నివేదికను అందించాలని కోరారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండేండ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక వసతులతో వందశాతం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ప్రమాణాలతో కూడిన సరైన మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. క్రీడాస్థలం, అకడమిక్ బ్లాక్, ఇతర సౌకర్యాలను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలను సిద్ధం చేయాలని కోరారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన నిధులను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ గణపతిరెడ్డి, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వీసీ సూర్య ధనుంజయ్ తదితరులు హాజరయ్యారు.

దేశవ్యాప్తంగా జనగణన చేపట్టాలి

ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలి

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

క్షేత్రస్థాయిలో పర్యటించి అవగాహన కల్పిస్తాం : బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్

రేపటి నుంచి 28వరకు మరోసారి కులగణన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశవ్యాప్తంగా జనగణన చేపట్టాలని బీసీ కమిషన్ చైర్మెన్ జి నిరంజన్ సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్,తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో నిర్వహించిన బీసీ కులగణనలో పాల్గొనని వారి సౌకర్యార్థం ఆదివారం నుంచి ఈ నెల 28వరకు తిరిగి మరో సారి కుల గణన చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించటం హర్షణీయమన్నారు. దీనిపై అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి కేంద్రానికి పంపాలని నిర్ణయించటం స్వాగతించాల్సిన విషయమని అన్నారు. జీహెచ్ఎంసీ ఏరియాలో ఎక్కువ శాతం కులగణన జరగలేదనీ, అందువల్ల ఇక్కడ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్‌లైన్ ద్వారా సంబధిత ప్రశ్నావళి ఫార్మెట్‌లను స్వీకరించాలని సూచించారు. తమతో పాటు కమిషన్ సభ్యులు హైదరాబాద్ నగరంలో పర్యటించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కులాల వారిగా సమాచారాన్ని సేకరించి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించ టానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 2006, 2013,2019 ఎన్నికల్లో రిజర్వేషన్ల సీట్లను కలుపుకుని సర్పంచ్ స్థానాల్లో 43.5శాతం బీసీలు గెలిచారని తెలిపారు.వార్డు మెంబర్లుగా 50.4శాతం గెలిచారనీ, ఎంపీపీలుగా 43.4శాతం, ఎంపీటీసీలుగా 46.7శాతం, జెడ్పీటీసీలుగా39.2శాతం గెలిచారని వివరించారు. మున్సిపాల్టీ వార్డు సభ్యులుగా 59శాతం, చైర్‌పర్సన్లుగా 51శాతం, మేయర్లుగా 31శాతం,కార్పొరేటర్లుగా 57శాతం బీసీలు గెలిచారని తెలిపారు. ఈ లెక్కన 42శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే 65శాతం నుంచి 70శాతం సీట్లు గెలిచే అవకాశం ఉందన్నారు.

మెగా లెదర్ పార్కుల ఏర్పాటుకు సహకరించండి

కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌కు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో ఏర్పాటు చేసే మెగా లెదర్ పార్కుల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. శుక్రవారం నాడిక్కడ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్‌తో ఆయన కార్యాలయంలో శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు, ఇతర ప్రధాన అంశాలపై చర్చించారు. ఈనెల 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయోఏషియా - 2025 కార్యక్రమానికి కేంద్ర మంత్రిని శ్రీధర్ బాబు ఆహ్వానించారు. జీవవిజ్ఞాన రంగంలో ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులు, పాలసీ మేకర్లు, పారిశ్రామిక నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. తెలంగాణలో జీవవిజ్ఞాన రంగ అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రి ప్రశంసిస్తూ, ఈ కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చారు.

మెగా లెదర్ పార్కుల ఏర్పాటుకు ఆర్థిక సాయం

కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ గ్రామం, జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లలో మెగా లెదర్ పార్కులు ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రతిపాదించారు. ఈ పార్కుల అభివృద్ధికి అవసరమైన సామూహిక కర్బన వ్యర్థాల శుద్ధి కేంద్రాలు సహా ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం పారిశ్రామిక ప్రోత్సాహక విధానాల విభాగం నుంచి కేంద్ర సహాయాన్ని కోరారు.



జహీరాబాద్ నోడ్ ప్రగతికి త్వరగా నిధులు విడుదల చేయండి

జాతీయ పారిశ్రామిక మార్గ అభివృద్ధి సంస్థ (ఎన్ఐసీడీసీ) పరిధిలోని జహీరాబాద్ నోడ్ అభివృద్ధిపై కూడా కేంద్ర మంత్రితో శ్రీధర్ బాబు చర్చించారు. ప్రస్తుత పురోగతిని వివరించి, మిగిలిన అనుమతుల మంజూరు, నిధుల విడుదల త్వరితగతిన చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ వేదికగా తెలంగాణ రాష్ట్ర పెట్టుబడులు, పరిశ్రమల సామర్థ్యాన్ని ప్రదర్శించేం దుకు ఈ ఏడాది జపాన్‌లో జరుగనున్న ఓసాకా ఎక్స్‌పోలో తెలంగాణ ప్రభుత్వం పాల్గొననున్నట్టు శ్రీధర్ బాబు.. పియూష్ గోయల్‌కు అధికారికంగా తెలియజేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన లేఖను ఆయనకు అందజేశారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఎ.పి జితేందర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఇతర పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆదాయం, ఉపాధి వనరుగా 'పర్యాటకం'

సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ప్రోత్సాహకాలు

అటవీ, ఐటీ, టీజీఐఐసీ, మెడికల్, స్పోర్ట్స్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి : సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పించే వనరుగా పర్యాటకరంగం అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. పర్యాటకులను ఆకర్షించే వనరులు ఎన్నో ఉన్నా, గతంలో ప్రచారంపైన శ్రద్ధ చూపకపోవడం, వినూత్న పద్ధతిలో ఆలోచించకపోవడంతో ఈ రంగంలో ఆశించిన ప్రగతి కనిపించలేదని అన్నారు. తెలంగాణ ఘన చరిత్రను వర్తమానానికి అనుసంధానిస్తూ భవిష్యత్‌కు బాటలు వేసేలా పర్యాటక శాఖను తీర్చిదిద్దాలని చెప్పారు. పర్యాటక శాఖపై శుక్రవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి ప్రోత్సాహకాలను అందించాలని అన్నారు. నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్‌లో బోట్ హౌస్ అందుబాటులో ఉంచాలనీ, డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు తెలంగాణను వేదికగా మార్చాలని సూచించారు. ఆలయాలు, పులుల అభయారణ్యాలకు పర్యాటకంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉందనీ, ఆ దిశగా దృష్టిసారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. భద్రాచలం, సలేశ్వరం, రామప్ప వంటి ఆలయాలు, మల్లెల తీర్థం, బొగత జలపాతాలు, బౌద్ధ స్తూపాలు, జైన ఆలయాలు ఇలా ప్రతి ఒక్క పర్యాటక ప్రదేశంలో వసతులను మెరుగుపర్చడంతోపాటు సరైన ప్రచారం కల్పించాలని సూచించారు. భువనగిరి కోట రోప్ వే పనులపైనా సీఎం ఆరా తీశారు. భూ సేకరణలో కొంత జాప్యం జరిగిందనీ, ఇప్పుడు భూ సేకరణ పూర్తయినందున త్వరలో టెండర్లు పిలుస్తామని సీఎంకు అధికారులు వివరించారు. సాధ్యమైనంత త్వరగా భువనగిరి కోట రోప్ వే పనులకు టెండర్లను పిలవడంతోపాటు కోటపై ఉన్న చారిత్రక కట్టడాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

పర్యాటక శాఖ పాలసీకి తుది రూపు ఇచ్చే సమయంలో అటవీ, ఐటీ, విద్యుత్, టీజీఐఐసీ, వైద్య, క్రీడల శాఖలతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఒక శాఖ విధానాలు మరో శాఖ విధానాలకు ఆటంకంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు పర్యాటక శాఖలో ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. వైద్య అవసరాలకు విదేశాల నుంచి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పర్యాటకుల్లా వచ్చిపోయేలా అన్ని చర్యలూ తీసుకోవాలని సూచించారు. పర్యాటక శాఖకు బడ్జెట్ కేటాయింపులు పెరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ముఖ్యకార్యదర్శి వి శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం సంయుక్త కార్యదర్శి సంగీత సత్యనారాయణ, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోటార్లకు మీటర్లు పెట్టం

పెరిగే డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరా

క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం : విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్క



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులకు తలొగ్గి వ్యవసాయ మోటార్ల దగ్గర మీటర్లు పెట్టబోమని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఉత్తర, దక్షిణ ప్రాంతాల విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) సీఎమ్‌డీలు వరుణ్‌రెడ్డి, ముషారఫ్ ఫారూఖీ, టీజీట్రాన్స్‌కో జేఎమ్‌డీ శ్రీనివాసరావు తదితరులతో కలిసి ప్రజాభవన్‌లో రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, డిమాండ్, పంపిణీపై ప్రజాభవన్‌లో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. తమ ప్రభుత్వ ఏడాది పాలనలో ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేశామనీ, వచ్చే వేసవికాలంలో విద్యుత్ డిమాండ్ గరిష్టంగా పెరుగుతుందని అంచనా వేశామన్నారు. తాజాగా ఈనెల 10వ తేదీ రాష్ట్రంలో 15998 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైనా, ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరా చేశామని చెప్పారు. రాష్ట్రంలో 21,339 మెగావాట్ల పవర్ అందుబాటులో ఉన్నదనీ, 2030 సంవత్సరానికి 24,215 మెగావాట్లు, 2035 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ పెరుగుతుందని అంచనా వేశామన్నారు. ఏటా 8 శాతం విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని వివరించారు. విద్యుత్ పాలసీ తెచ్చామనీ, క్లీన్ అండ్ గ్రీన్ పవర్‌కు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సింగరేణి నుంచి థర్మల్ పవర్ పెంచుకుంటామనీ, నైనీ కోల్ బ్లాక్ దగ్గరే పిట్ హెడ్ థర్మల్ ప్లాంట్ పెట్టాలని ప్రయత్నిస్తున్నామన్నారు.

హిమాచల్ పదేశ్‌లో హైడల్ ప్రాజెక్ట్ ఏర్పాటు పరిశీలనలో ఉందనీ, దీనికోసం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి చర్చలు జరిపామన్నారు. 2015లో యాదాద్రి పవర్ ప్లాంట్‌కు అప్పటి ప్రభుత్వం శంకుస్థాపన చేసిందనీ, 2022 నుంచి అక్కడి పనులు నిలిచిపోయాయనీ, తాము అధికారంలోకి వచ్చాకే అక్కడికి రైల్వే లైన్ వేయించి బొగ్గు సరఫరాకు పనులు చేపట్టామని వివరించారు. రాజస్థాన్ ప్రభుత్వంతో 1,500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కోసం ఒప్పందం చేసుకున్నామనీ, దానికి ప్రతిగా ఆ రాష్ట్ర ప్రభుత్వం 1,600 మెగావాట్ల థర్మల్ పవర్ కోసం తమతో ఒప్పందం చేసుకుందని తెలిపారు. జెన్‌కో ఆధ్వర్యంలోనే రామగుండం పాత పవర్ ప్లాంట్ స్థానంలో 800 మెగావాట్ల మరో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ విద్యుత్ పాలసీ గురించి వివరించారు. 2035 నాటికి క్లీన్ అండ్ గ్రీన్ విద్యుత్ పాలసీ ద్వారా 40వేల మెగావాట్లు విద్యుదుత్పత్తిని టార్గెట్‌గా గుర్తించామనీ, దీనికోసం దావోస్‌లో సన్ పెట్రో కెమికల్‌తో రూ.45వేల కోట్ల విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతికి రూ.1,684.33 కోట్లు చెల్లించామనీ, లబ్ధిదారుల వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని చెప్పారు. డిస్కంల నిర్వహణ కోసం ఉదయ్ పథకం ద్వారా రూ.3,246.36 కోట్లు, గణేష్ మండపాలకు రూ.16.92 కోట్లు, వ్యవసాయ పంపుసెట్ల కోసం రూ.13,269 కోట్లు చొప్పున విద్యుత్ శాఖకు మొత్తం రూ.18,615 కోట్లు చెల్లించామని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1912ను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు.

'బీఆర్ఎస్'కు వింత జబ్బు !?

బీసీ రిజర్వేషన్ల గురించి కవితకు ఏమవసరం?

ఆమె కంటే పెద్ద అవకాశవాది మరొకరు లేరు : స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి ఆగమాగం అవుతున్నారని, తొందరపడి నానా యాగి చేస్తున్నారని, వారికి వింత జబ్బు సోకిందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి, మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. తెల్లారి లేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు ఎంత తొందర పడినా నాలుగేండ్ల తర్వాతనే ఎన్నికలు వస్తాయని తెలిపారు. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. గురువారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం పదేండ్ల తర్వాత అప్పుల కుప్పగా మారిందని చెప్పారని అన్నారు. ఇది బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి అని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులకు వింత జబ్బు సోకిందని, ప్రతి రోజూ మీడియాలో, పేపర్లలో కనిపించకపోతే బీపీ పెరుగుతుందని అన్నారు. కేవలం మీడియా సమావేశాలు పెట్టడానికే జిల్లాలకు వెళ్తున్నారని, ఈ వింత జబ్బు ఎక్కువగా కేటీఆర్, కవితలకే ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల గురించి కవితకు ఏం అవసరమని, ఆమెను ఎవరు అడిగారని ప్రశ్నించారు. అవకాశవాదం విషయానికి వస్తే కవిత కంటే పెద్ద అవకాశావాది మరొకరు ఉండరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేనేతలో పొదుపు పథకం అమలు చేయాలి

కార్మికులకు తక్షణమే రుణమాఫీ చేయాలి : తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్



నవతెలంగాణ-క్లాక్‌టవర్

మగ్గం నేసే ప్రతి చేనేత కార్మికునితోపాటు అనుబంధ వృత్తి కార్మికులు, మరో ఇద్దరికి చేనేత పొదుపు పథకం అమలు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత మగ్గానికి అనుబంధంగా అచ్చు అతికేవారు, చిటికీ కట్టేవారు, పడుగు పోసేవారు, రంగులు అద్దేవారు, కండేలు పట్టే కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత పొదుపు పథకంలో గతంలో చేనేత కార్మికులతోపాటు మరో ఇద్దరు అనుబంధ కార్మికులకు వర్తింపజేసి.. ప్రతి కార్మికుడూ ఎనిమిది వందలు పొదుపు చేసుకుంటే.. ప్రభుత్వం వారి ఖాతాలో రూ.1600 జమ చేసేదని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత పొదుపు పథకంలో అనుబంధ కార్మికుల పొదుపులో రూ.200 తగ్గిస్తూ 600 పొదుపు చేసుకుంటే రూ.1200 ఖాతాలో జమ చేస్తామని చెప్పడం సరికాదని అన్నారు. చేసుకునే పొదుపును తగ్గించకుండా గతంలో మాదిరిగా పొదుపు పథకం వర్తింపజేయాలని కోరారు. కార్మికులకు, సహకార సంఘాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ వెంటనే అమలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. హౌస్ కం వర్క్ షెడ్ పథకం కింద చేనేత కార్మికులకు 120 గజాల స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. గతంలో హామీ ఇచ్చిన ప్రకారం నూలు సబ్సిడీ 50 శాతం ఇచ్చి నగదు బదిలీ పథకం ద్వారా కార్మికుడి ఖాతాలో జమ చేయాలని అన్నారు. చేనేత అనుబంధ కార్మికుల పొదుపు పథకం, రుణమాఫీ, ఇంటి నిర్మాణం, నూలు సబ్సిడీల విషయంలో చేనేత జౌళి శాఖ మంత్రి, కమిషనర్ జోక్యం చేసుకొని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. వీటి కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం, రాపోలు వెంకన్న , గడ్డం దశరథ, కర్నాటి వెంకటేశం, గోషిక నరసయ్య ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
11
శనివారం | ఫిబ్రవరి 15, 2025 | www.navatelangana.com

దోమలపై 'డ్రోన్ ఆపరేషన్'

● డ్రోన్ ద్వారా రసాయనం పిచికారీ..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మూసీ పరివాహక ప్రాంతాలలో రోజురోజుకు తీవ్రమవుతున్న దోమల సమస్యను నివారించడానికి జీజీహెచ్ఎంసీ గోషామహల్ సీనియర్ ఎంటమాలజీ ఆఫీసర్ కె.రజిని ఆదేశాల మేరకు గోషామహల్ డివిజన్‌లోని అంబేద్కర్‌నగర్, దేవినగర్ బస్తి మూసీ పరివాహ ప్రాంతంలో దోమల ఉత్పత్తిని నివారించడానికి యాంటీ లార్వా ఆపరేషన్ చేస్తూ మరోవైపు మూసీ నదిలో గుర్రపు డెక్కను ఎంటమాలజీ సిబ్బంది తొలగిస్తున్నారు. మూసీ నది పరిసర ప్రాంతాలలో డ్రోన్ ద్వారా రసాయనాలు పిచికారీ చేస్తున్నారు. డ్రోన్ల ద్వారా దోమల లార్వాను చంపడానికి మస్కిటో ఆయిల్ పిచికారీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ డివిజన్ కార్పొరేటర్ లాల్ సింగ్, ఎంటమాలజీ సూపర్ వైజర్ రవీందర్, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌కు ఆహ్వానం..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఈనెల 15న రవీంద్ర నాయక్ నగర్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంజారా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతికి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ వెంకన్నను కాలనీ కమిటీ నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ నాయక్, రామ్ కుమార్, గౌతమ్ నాయక్, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య జీవిత ప్రస్థానం స్ఫూర్తిదాయకం

● స్పీకర్ గడ్డం ప్రసాద్, పీసీసీ మాజీ అధ్యక్షులు వీ హనుమంతరావు



నవతెలంగాణ-అంబర్‌పేట

నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారు పేరైన దామోదరం సంజీవయ్య అనీ స్పీకర్ గడ్డం ప్రసాద్, పీసీసీ మాజీ అధ్యక్షులు వీహెచ్ హనుమంతరావు అన్నారు. సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేసిన సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తి దాయకం, ఆదర్శనీయమన్నారు. ఆ మహానుభావుని జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. 1952లో ఎమ్మెల్యేగా గెలిచి రాజాజీ కేబినెట్‌లో చేరారు. అప్పటికి ఆయన వయసు 31ఏండ్ల ఆంధ్ర రాష్ట్రం తొలి సీఎం ప్రకాశం పంతులు కేబినెట్‌లోను, బెజవాడ గోపాలరెడ్డి కేబినెట్‌లోను, ఉమ్మడి ఏపీ తొలి సీఎం నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలోను బాధ్యతలు చేపట్టారు. ప్రధానులు నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ మంత్రివర్గంలో పనిచేశారు. నెహ్రూ, ఇందిర హయాంలో రెండు పర్యాయాలు ఏఐసీసీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించారు. నీలం సంజీవరెడ్డి కొన్ని కారణాలతో 1960లో పదవి కోల్పోయారు. నీలం స్థానంలో అప్పటి కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా నియమించింది. దళిత నాయకుడు సీఎం పీఠంపై కూర్చోవడం దేశంలోనే అది ప్రథమం అనీ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, పీసీసీ కార్యదర్శులు అప్సర్ నవాబ్ జాహి, లకుపతి యాదగిరి గౌడ్, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్య దర్శి తోలుపునూరి కృష్ణగౌడ్ నాయకులు పోలినేని రామ్మో హన్ రావు, శ్రీనివాస్ గౌడ్ గడ్డం శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్, అనిల్, తోలుపునూరి నరేష్ గౌడ్ తదితరులున్నారు.

ఆర్టీసీకి ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపివ్వాలి



● ఎన్నికల కమిషనర్‌కు ఆర్టీసీ జేఏసీ నాయకులు వినతి పత్రం

నవతెలంగాణ-ముషీరాబాద్

ఆర్టీసీకి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు శుక్రవారం టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషనర్‌ను తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మెన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మెన్ ఎం.థామస్‌రెడ్డి, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్‌లు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మిక సంఘాలు జనవరి 27న సమ్మె నోటీసు ఇచ్చాయని, ఎన్నికల కోడ్ ఫిబ్రవరి 3న వచ్చిందని, 7న లేబర్ కమిషనర్ చర్చలకు రమ్మని వినతిని అందజేయడం జరిగిందని తెలిపారు. తర్వాత అకారణంగా ఎన్నికల కోడ్ సాకుతో చర్చలను వాయిదా వేసి మరొక తేదీని త్వరలో తెలియజేస్తామని చెప్పారన్నారు. ఆర్టీసీకి ఎన్నికల కోడ్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేస్తామని ఎలక్షన్ కమిషనర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోశాధికారి బి.యాదయ్య, ఎస్.కమలాకర్ గౌడ్, కె.ఎస్.పాల్, ఎం.ఎ.మజీద్, జి.రాములు తదితరులు పాల్గొన్నారు.

'వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి'

● 17న చలో హైదరాబాద్ పేరుతో భారీ ధర్నా
● రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

జీవో నెంబర్.81 ప్రకారం 61 ఏండ్ల వయస్సు పైబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, లేకపోతే ఈ నెల 17న 'చలో హైదరాబాద్' పేరుతో భారీ ధర్నా నిర్వహిస్తామని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్, వీఆర్ఏ వారసుల జేఏసీ అధ్యక్షులు ఆంజనేయులు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో వీఆర్ఏల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏలకు పే-స్కేల్ తో పాటు వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. ఆ హామీని అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు 80 రోజుల పాటు దీర్ఘకాలికంగా సమ్మె చేయడం జరిగిందన్నారు. దీంతో గత ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, అధికారులతో కలిసి వీఆర్ఏలతో చర్చలు జరిపారని, ఫలితంగా జీవో నెంబర్లు.81, 85లను విడుదల చేయడం జరిగిందని ఆయన వివరించారు. ప్రస్తుతం 3,797 మంది రెవెన్యూ పనులు చేస్తున్నారని, వీరిలో 450 మంది నిరాశ నిస్పృహలతో మృతి చెందడం జరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వీఆర్ఏ జేఏసీ నాయకులు శ్రీనివాస్, మహేష్, లక్ష్మణ్, చందు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

'ఉచితంగా 4వ బ్యాచ్ ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు దరఖాస్తులకు ఆహ్వానం'

● సిగ్మా అకాడమీ చైర్మెన్ ఎం.సీ.శేఖర్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం, సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా 4వ బ్యాచ్ ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిగ్మా అకాడమీ చైర్మెన్ ఎం.సీ.శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువత ఫోటోగ్రఫీ నేర్చుకొని, ఉపాధి కోసం వృత్తిగా స్వీకరించడానికి ఉత్సాహంగా ఉన్నట్లయితే వారు ఈ సమగ్ర ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సును పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందవచ్చునని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించే ఈ ఆరు నెలల ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు లో ప్రవేశానికి ఫోటోగ్రఫీ అభిరుచి గల వారు లేదా వృత్తిగా స్వీకరించే వారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్స్ ఫోటోగ్రఫీ పరిజ్ఞానాన్ని పెంపొందిం చడంలో పట్టణ, గ్రామీణ యువతకు సహాయం చేయడమే కాకుండా ఫోటోగ్రాఫర్‌గా ఎదిగి వృత్తిగా స్వీకరించే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రాథమిక ఫోటో గ్రఫీ తో పాటు వెడ్డింగ్, ఇండస్ట్రియల్, ఫ్యాషన్, పిక్టోరియల్ షటింగ్ నైపుణ్యాలను, ఆధునాతన సాంకేతికతలు, కంపొజిషన్, లైటింగ్, ఫ్రేమ్మింగ్‌లలో అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడుతుందని, ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు మార్చి 15వ తేదీ నుండి శిక్షణ తరగతులు ప్రారంభ మవుతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ క్రిం ది ఫోన్ నెంబర్లు: 8008021075, 70956921 75 ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల లోపు సం ప్రదించి, రిజిస్ట్రేషన్ చేసుకోగలరని, ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకునే వారు లింక్ https://sapindia.org/diploma-course ద్వారా చేసుకోవచ్చునన్నారు. ఆఖరు తేదీ ఈ నెల 25వ తేదీ వరకు ఉంటుందని ఆయన వెల్లడించారు.

ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారికి కొత్తగా దరఖాస్తులను వార్డు కార్యాలయాల్లో అందించాలని అలాగే కొత్త రేషన్ కార్డుల్లో కొత్తగా పేరును చేర్చడం, తొలగించడం కోసం సమీపంలోని మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని గన్‌ఫౌండ్రీ డివిజన్ అధ్యక్షుడు పి.చంద్రమోహన్ యాదవ్ సూచించారు. శుక్రవారం డివిజన్‌లో ఆయన మాట్లాడుతూ.. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజలకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ కోసం మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను ఆహ్వానించడం శుభపరిణామన్నారు. మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగించు కోవాలని కోరారు. ఇందిర మ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేయని వారు వార్డు కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జియో-బీపీ ఇంటర్నేషనల్ ఫ్యూయల్ ఫర్ ఇండియా ప్రచారం షురూ



నవతెలంగాణ-సిటీబ్యూరో

పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్‌సింగ్ పూరి న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్-2025లో ప్రముఖ మొబిలిటీ సొల్యూషన్ ప్రొవైడర్ అయిన జియో-బీపీ (రిలయన్స్ బీపీ మొబిలిటీ లిమిటెడ్ ఆపరేటింగ్ బ్రాండ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బీపీ జాయింట్ వెంచర్) ఇంట ర్నేషనల్ ఫ్యూయల్ ఫర్ ఇండియా ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రముఖ భారతీయ సినీ నటుడు పంకజ్ త్రిపాఠితో కూడిన ఐఎఫ్ఎఫ్ఐ ప్రచారం, అదనపు ఖర్చు లేకుండా ప్రతి భారతీయుడికి అధిక పనితీరు గల ఇంధనాలను ఎలా తీసుకెళ్తోందో ప్రదర్శిస్తుంది.

25 వేల అవయవ మార్పిడి

చికిత్సల మైలురాయిని చేరుకున్న 'అపోలో'



నవతెలంగాణ-సిటీబ్యూరో

అపోలో హాస్పిటల్స్ తమ హాస్పిటల్ నెట్‌వర్క్‌లో 25వేల విజయవంతమైన అవయవ మార్పిడి చికిత్సల మైలురాయిని విజయవంతంగా చేరుకున్నట్టు వెల్లడించింది. ఈ సర్వోన్నత నైపుణ్య వారసత్వంపై ఆధారపడి అపోలో హాస్పిటల్స్ "పర్ఫెక్ట్ మ్యాచ్" ప్రచారాన్ని కూడా ప్రారంభించింది. ఇది అవయవ దాతల కీలకమైన అవసరం గురించి అవగాహన పెంచడానికి, అవయవదానం చుట్టూ ఉన్న సాధారణ అపోహలను తొలగించడానికి, సంభావ్య దాతలుగా నమోదు చేసుకోవడానికి వ్యక్తులను ప్రేరేపించడానికి చేపట్టిన ఒక సమగ్ర కార్యక్రమం. ప్రాణాలను రక్షించే అవయవ మార్పిడి చికిత్స కోసం ఎదురుచూస్తున్న రోగుల సంఖ్య, తగిన అవయవాల లభ్యత మధ్య పెరుగుతున్న అంతరాన్ని పరిష్కరించడంలో భాగంగా ఈ ప్రచారం ప్రారంభమైంది.

అపోలో హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్ హెచ్‌పీబీ, లివర్, ప్యాంక్రియాస్ ట్రాన్స్‌ప్లాంట్ డాక్టర్ రవిచంద్ సిద్ధాచారి, నగరంలోని రెయిన్‌బో విస్టాస్ కమ్యూనిటీ నివాసితులతో ఆకట్టుకునే రీతిలో జరిగిన సమాచార సదస్సుకు నాయకత్వం వహించారు. ఈ సదస్సులో మార్పిడి అర్హత, అవయవ దాన ప్రక్రియ, ప్రాణాంతక వ్యాధులను ఎదుర్కొంటున్న వ్యక్తులు, కుటుంబాలపై అవయవ దానం చూపే తీవ్ర ప్రభావం గురించిన సందేహాలకు డాక్టర్ సిద్ధాచారి సమాధానాలను అందించారు. "25వేల అవయవ మార్పిడి శస్త్రచికిత్సల సంఖ్యను చేరుకోవడం ప్రశంసనీయమైన విజయం. కానీ ఇది సమాజంలో ఉన్న అపారమైన అవసరాన్ని గుర్తు చేస్తుంది" అని డాక్టర్ రవిచంద్ సిద్ధాచారి అన్నారు. 'ప్రతిరోజూ రోగులు ఈ అవయవ మార్పిడికి సంబంధించిన వెయిటింగ్ లిస్ట్‌లో చేర్చబడుతున్నారు. విచారకరంగా, చాలా మందికి అవసరమైన అవయవం సకాలంలో అందడం లేదు. 'పర్ఫెక్ట్ మ్యాచ్' ప్రచారం ద్వారా, అవయవ దానం గురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి, ప్రాణాలను రక్షించే ఉద్యమంలో భాగం కావడానికి వ్యక్తులను శక్తివంతం చేయడానికి మేం ప్రయత్నిస్తున్నాం" అని అన్నారు. అపోలో హాస్పిటల్స్ తెలంగాణ ప్రాంత సీఈఓ వి.తేజస్వి రావు ప్రజా అవగాహన, విద్య ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు ఆయన మాట్లాడుతూ 'భారతదేశంలో అవయవ మార్పిడి రంగాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అపోలో హాస్పిటల్స్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. 'పర్ఫెక్ట్ మ్యాచ్' ప్రచారంతో, అవయవ దాన సంఖ్యను పెంచడానికి, ఎక్కువ మంది రోగులు ఎక్కువ కాలం, ఆరోగ్యంగా జీవించడానికి అవసరమైన అవయవ మార్పిడిని పొందే అవకాశాన్ని పొందేలా చూసుకోవడానికి చేస్తోన్న మా ప్రయత్నాల్లో మేం ఒక చిన్నదే కానీ ముఖ్యమైన అడుగు ముందుకు వేసాం" అని అన్నారు. అపోలో హాస్పిటల్స్ తెలంగాణ ప్రాంత మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ "అవయవ మార్పిడి రోగులకు ప్రపంచ స్థాయి సంరక్షణ అందించడానికి మా బందం పూర్తిగా కట్టుబడి ఉంది. అవయవ మార్పిడి అవసరమైన రోగులందరికీ అవయవ మార్పిడి అందుబాటులో ఉండేలా చేయాలనే మా లక్ష్యాన్ని నెరవేర్చడానికి 'పర్ఫెక్ట్ మ్యాచ్' ప్రచారం మరొక ముందడుగు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ అవయవ దాతగా మారడానికి నమోదు చేసుకోవాలని మేం ప్రోత్సహిస్తున్నాం" అని అన్నారు.

నాణ్యతా ప్రమాణలతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

● కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

నాణ్యత ప్రమాణలతో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ లో సిసి రోడ్డు పనులను అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు. ప్రేమ్ నగర్‌లో ఇప్పటికి అనేక బస్తీలలో నూతన రహదారులు నిర్మించామని ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, బీఆర్ఎస్ నాయకులు గోల్డ్ శ్రీను, స్థానిక నాయకులు వెంకటేష్, వినయ్ రాజేష్, శ్రీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ప్రకటించాలి

● సీఐటీయూ సౌత్ జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్ర బడ్జెట్‌లో హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ప్రకటించి నిధులు కేటాయించాలని సీఐటీయూ సౌత్ జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్ అన్నారు. గోషామహల్‌లో హమాలీ కార్మికులతో కలిసి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 5 లక్షల మంది హమాలీ కార్మికులు 40-45 ఏండ్లకే మొకాళ్ళ నొప్పులతో అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. కార్మికులకు ప్రమాదాలు జరిగినా ఎలాంటి భద్రతా చట్టాలు కేంద్ర బడ్జెట్ లో ప్రకటించకపోవడం విచారకరమన్నారు. తక్షణం కేంద్ర బడ్జెట్‌లో హమాలీలకు అవసరమైన సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా బీజేపీ నేత నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందన్నారు. బడా కంపెనీలు చేసిన అప్పులను తీర్చడానికి రూ.10,738 కోట్లు కేటాయించడం దీనికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గోషామహల్ జోన్ నాయకులు కే.జంగయ్య, పి.నాగేశ్వర్ హమాలీ నాయకులు పి.చెన్నయ్య, ఆర్.సాయిలు, జి.నరసింహ, పి.కురుమయ్య సత్యనారాయణ, నిరంజన్, సిద్ధులు, కడపయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానను సందర్శించిన రాష్ట్ర వైద్య శాఖ బృందం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సూరజ్ భవన్ క్లస్టర్ పరిధిలోని చంద్ర కిరణ్ బస్తి దవాఖానను సందర్శించిన వైద్యశాఖ రాష్ట్ర బృందం పిఓ బ్రహ్మానంద రెడ్డి దవాఖానాలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను డాక్టర్ సాత్విక్ ఆనంద్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ఎం.అనురాధ, సపోర్టింగ్ స్టాఫ్ పి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ధూల్‌పేట్
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించిన గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ముంద్రాయి శ్రీనివాస్, సత్యం గౌడ్, జగపతి శేఖర్, జె.మల్లేష్ తదితరులు..



నీలం సంజీవరావు జయంతి సందర్భంగా నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్లు పులి జగన్, మాజీ ఫ్లోర్ లీడర్ బిద్ది రాంబాబు, సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్
నవతెలంగాణ-అంబర్‌పేట



వీహెచ్ హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ తదితరులు
నవతెలంగాణ-అంబర్‌పేట

మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్కరణ సభను నిర్వహిస్తాం

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్కరణ సభను నిర్వహిస్తామని మ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన మాదిగ అమరవీరుల కుటుంబాలను ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పరామర్శించకపోవడం వల్ల మాదిగ జాతి ఆయనకు త్వరలో తగిన బుద్ధి చెబుతుందని, అమరుల త్యాగాల గురించి మాట్లాడే అర్హత మంద కృష్ణ మాదిగకు లేదన్నారు. మాదిగ అమర వీరుల కుటుంబ సభ్యులతో వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఆమోదం ద్వారా మాదిగ అమరవీరుల ఆత్మలు శాంతించాయని, మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకుని ఇంటికో ఉద్యోగం, ఇందిరమ్మ ఇండ్లతో పాటు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి అండగా నిలవాలని ఆయన కోరారు. మార్చి 1న అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా అన్ని రాజ కీయ పార్టీలను ఆహ్వానించి, మాదిగ అమరవీరుల సంస్మరణ సభను ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం మాదిగ అమరుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ బిడ్డల కల ఎస్సీ వర్గీకరణతో నెరవేరిందని, ప్రభుత్వం తమ కుటుం బాలను ఆదు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ అమరుడు పొన్నల సురేందర్ తల్లిదండ్రులు పొన్నాల యాదయ్య, గంగమ్మ, మహేష్ మాదిగ తల్లీదండ్రులు అంజయ్య, ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యు లు బంగారు శీను, పి.రమేష్, సాయికృష్ణ, నందిగామ శాంతి కిరణ్, విద్యార్థి నాయకులు కొల్లూరు వెంకట్, వరిగడ్డి చందు, గుమ్మడి తిరుమలేష్, ఎల్.నాగరాజు, ధర్మారపు శ్రీకాంత్, కనుగంటి సురేష్, బోడ మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ అమలుపై అసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయాలి'

● ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మెన్ వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎస్సీ వర్గీకరణ అమలుపై చేపట్టిన అసెంబ్లీ తీర్మానాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మెన్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, ప్రొఫెసర్ డా.వీ.ఎల్.రాజు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర పిలుపులో భాగంగా శుక్రవారం ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మెజార్టీ జనాభా ఉన్న మాలలను తక్కువ జనాభాగా ప్రభుత్వం చూపించిందని, ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల జాతికి తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాలల ఓట్లతో గద్దనెక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మాల జాతికి వెన్నుపోటు పొడిచిందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో మాలల పక్షాన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గళం వినిపించాల్సిన మాల మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం ఎ.రేవంత్ రెడ్డికి అమ్ముడు పోయి మాల జాతిని నమ్మించి గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. 57 ఎస్సీ కులాలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పబ్బతి శ్రీకృష్ణ, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జేఎన్.రావు, ప్రధాన కార్యదర్శి నక్క దేవేందర్ రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి సంకు శ్రీనివాసులు, గ్రేటర్ అధ్యక్షులు రవీంద్రబాబు, మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు సి.హెచ్.రోజాలీలా, రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.పద్మ, గ్రేటర్ అధ్యక్షురాలు భూపల్లి హేమలత, డీబీపీ గ్రేటర్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, నాయకులు సుబ్బారావు, సత్యనారాయణ, సురేష్ తదితరులున్నారు.

గూగుల్ ఇండియా ప్రతినిధుల బృందం తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఇంటీగ్రేటెడ్ కంమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్(టీజీఐసీసీసీ)ని సందర్శించారు. ఇటీవల గూగుల్, తెలంగాణ ప్రభుత్వం మధ్య కీలక రంగాలల్లో టెక్నాలజీ ఆధారిత వినియోగంపై కుదిరిన అవగాహనలో(ఎంఓయూ) నేపథ్యంలో ఈ బృందం శుక్రవారం టీజీఐసీసీసీని సందర్శంచారు. ఈ నగరంలో శాంతిభద్రత పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, సిగ్నలింగ్ వ్యవస్థతోపాటు కమిషనరేట్‌లో అమలు చేస్తున్న వివిధ అంశాలపై నగర సీపీ సీవీఆనంద్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో గూగుల్ డీప్ మైండ్ వైస్ ప్రెసిడెంట్ చందు, గూగుల్ క్లౌడ్‌వైస్ ప్రెసిడెంట్ శ్రీరావుతోపాటు తదితరులు నవతెలంగాణ-సిటీబ్యూరో



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శనివారం | ఫిబ్రవరి 15, 2025 | www.navatelangana.com

డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలి

- వాటర్ వర్క్స్ జీఎంకు వినతి పత్రం అందజేసిన సాయిగౌడ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో డ్రయినేజీ లైన్ సమస్యను పరిష్కరించాలని శుక్రవారం బీఆర్ఎస్ నేరేడ్‌మెట్ నాయకులు జెకె సాయి గౌడ్ ఆధ్వర్యంలో సైనిక్‌పురిలోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ అశోక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సప్తగిరి కాలనీలో డ్రయినేజీ లైన్ లేక స్థానికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కాలనీని ఒక్కసారి పరిశీలించి తగిన చర్యలను చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జీఎం వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్. రాజేష్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి కే.చెన్నారెడ్డి సస్పెండ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, పార్టీ క్రమ శిక్షణ చర్యలలో భాగంగా నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్‌నాయకులు కే.చెన్నారెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. చెన్నారెడ్డి ఈ మధ్య కాలంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని, ఆయనపై స్థానిక ప్రజల నుండి అనేక ఆరోపణలు వచ్చాయని, అధిష్టానం ఆదేశాల మేరకు విచారణ చేయగా ఆరోపణలు వాస్తవమని తెలిందని తెలిపారు. పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా ఏ పనులు చేసినా ఎంత పెద్ద నాయకులు అయినా ఉపేక్షించేది లేదన్నారు. పార్టీకి క్రమశిక్షణ చాలా ముఖ్యమని, చెన్నారెడ్డిపై వచ్చిన ఆరోపణలుతో పాటు, వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయాలు తమ దృష్టికి రావడంతో ఆయనపై ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని 38 మంది కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.38 లక్షల కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను కాప్రా ఎమ్మార్వో కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీని అమలు చేయాలన్నారు. లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇప్పటికైనా లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాప్రా మండల తహసీల్దార్ సుచరిత, కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తుల అభివృద్ధికి కృషి



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

గౌడ కులస్తుల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ నుంచి మంజూరైన కటమయ్య కిట్స్‌ను ఏడుగురు లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం వారికి ఎలాంటి ఆపద వచ్చినా తాను ముందుంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, నాయకులు మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బండారి వెంకట్‌రెడ్డికి ఎమ్మెల్సీ పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల కాలం చేయడంతో సైనిక్ పురిలోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డిని, నీలంరెడ్డిని, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మార్చి1,2 తేదీల్లో ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు



నవతెలంగాణ-కాప్రా

మార్చి 1,2 తేదీలలో మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్‌లో అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు సంబంధించిన గోడ పత్రికను ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్‌లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న యువజన విధానాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తున్నట్టు తెలిపారు. ఆ చర్చల ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలను రూపొందించి సమస్యలను పోరాటాల ద్వారా పాలకులకు దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే రాష్ట్ర సమితి సమావేశాల్లో మొదటి రోజు సెమినార్, రెండో రోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సభ్యులు హాజరు కానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, శేఖర్, సాయిలు, శ్రీకాంత్, సుదర్శన్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లయన్ పఠాన్ ఉమర్ ఖాన్ జన్మదిన వేడుకలు



- నృత్యాలతో అలరించిన బధిర విద్యార్థులు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

హెలెన్ కెల్లర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ సిబ్బంది, పఠాన్ సమ్మి ఉల్లా ఖాన్‌ల ఆధ్వర్యంలో హెలెన్ కెల్లర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ ఫౌండర్ చైర్మెన్ లయన్ పఠాన్ ఉమర్ ఖాన్ ఎంజేఫ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ ఫీటర్ మెమోరి యల్ జూనియర్ కాలేజీ, హెలెన్ కెల్లర్స్ ఇన్స్టిట్యూట్ బధిర విద్యార్థులు నృత్యాలతో అలరించారు . అనంతరం లయన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ మాట్లాడుతూ.. బధిరులు సకలాంగులకు సమానంగా ఉన్నారని, బధిర విద్యార్థులు అన్ని విధాలుగా సర్వతోముఖభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

పేదలకు న్యాయం చేసే బాధ్యత నాదే : వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-కీసర

పేద ప్రజలకు న్యాయం చేసే బాధ్యత నాదేనని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు .శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ, చిర్యాల గ్రామానికి చెందిన పేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్ల స్థలాలను కేటాయించాలని వజ్రేష్ యాదవ్‌కు విన్నవించారు. గ్రామంలో గత ప్రభుత్వం 40 ఇండ్లు ఇచ్చి పట్టాలు ఇవ్వలేదని, మౌలిక సదుపాయాలు ఇవ్వలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేండ్లుగా తమకు అన్యాయం జరిగిందని వాపోయారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి తమకు న్యాయం చేయాలని వజ్రేష్ యాదవ్‌ను కోరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. 21 కుటుంబాలతో పాటు నిరుపేదలు ఎవరున్నా మేడ్చల్ కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకుడు బక్కని నర్సింగ్ రావు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర నీటి వసతి కల్పించడం చాలా సంతోషం అన్నారు. కార్యక్రమంలో బక్కని కుమార్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన డీఎంఅండ్‌హెచ్ఓ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇటీవల మీడియాలో ప్రచురితమైన వార్తల నేపథ్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి శుక్రవారం పలు ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దమ్మాయిగూడ ఓల్డ్ విలేజ్ బస్తీ దవాఖాన, రాజీవ్ గృహకల్ప బస్తీ దవాఖాన, కీసర ప్రైమరీ స్కూల్, సబ్ సెంటర్, ఆరోగ్య అండ్ వెల్‌నెస సెంటర్, పల్లె దవాఖానను తనిఖీ చేసి ఆయా ఆరోగ్య కేంద్రాల పని తీరును సమీక్షించారు. హాజరు రికార్డులు, అవుట్ పేషెంట్ (ఓపీ), ఫార్మసీ రిజిస్టర్లను పరిశీలించారు. రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి అందిస్తున్న సేవలు, మందుల లభ్యత గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. మందుల సరఫరా తగినంతగా ఉందనీ, మంచి వైద్య సేవలందుతున్నాయని రోగులు తెలిపారు. రోగులతో సంభాషణ, సదుపాయాల భౌతిక పరిశీలన అనంతరం ఆయా కేంద్రాల్లో ఎలాంటి లోపాల్లేవని స్పష్టంగా నిర్ధారణకు వచ్చినట్టు డీఎంఅండ్‌హెచ్‌ఓ తెలిపారు. అనంతరం కీసరలో నిర్మాణంలో ఉన్న ఆరోగ్య అండ వెల్‌నెస్ సెంటర్ (పల్లె దవాఖానా) స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్, ఆర్‌అండ్‌బీ (రహదారి అండ్ భవన విభాగం) సిబ్బందితో చర్చించారు. నిర్మాణ పనుల్లో పెండింగ్‌లో ఉన్న ఎలక్ట్రికల్ వర్క్స్, బోరువెల్ అవసరాన్ని వారు తెలియజేశారు. పల్లె దవాఖాన కోసం కేటాయించిన భూభాగంలో ఆక్రమణ జరిగినట్టు గుర్తించారు. ఈ విషయమై సవివరణ నివేదిక అందించాలని కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, కీసర పీహెచ్‌సీ వైద్య అధికారికి సూచించారు.

త్రివేణి సంగమంలో ఎమ్మెల్యే మర్రి దంపతులు స్నానం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరుగుతు న్న మహాకుంభమేళా లో శుక్రవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన సతీమణి మర్రి మమతారెడ్డితో కలిసి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు, మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించానని ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వెంట కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

జేఎంఎల్‌బీసీ, బీఎల్‌బీసీ సమావేశాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాప్రా, అల్వాల్, జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగారం మున్సిపాల్టీల డిసెంబర్-2024 త్రైమాసికం జేఎంఎల్‌బీసీ, బీఎల్‌బీసీ సమావేశాలు శుక్రవారం కాప్రా జీహెచ్‌ఎంసీ మీటింగ్ హాల్‌లో జరిగాయి. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి.శివప్రసాద్, ఆర్‌బీఐ ఏజీఎం శ్రావ్య, సంబంధిత ప్రాంతాల బ్యాంకర్లు, ఇతర ప్రభుత్వ అధికారులు, సెర్ప్ శాఖ అధికారులు, కాప్రా జీహెచ్‌ఎంసీ సిబ్బంది, జవహర్‌నగర్ మెప్మా మున్సిపల్ ఆర్పీ సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పీఎం స్వానిధి, పీఎంఎఫ్‌ఎంఈ మొదలైన ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, స్వయం సహాయక బృందాల పురోగతి, బ్యాంకు శాఖల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని సమీక్షించారు. నెలాఖరు నాటికి అన్ని పెండింగ్ విషయాలను క్లియర్ చేయడానికి తగిన ఆదేశాలు ఇచ్చారు.

ఇంటింటి చెత్తను రోజువారీగా సేకరించాలి

- చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి



నవతెలంగాణ-చర్లపల్లి

పరిశుభ్ర కాప్రా సర్కిల్ సాధన కోసం రోజు వారీగా ఇంటింటి చెత్త సేకరించాలని జీహెచ్‌ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్లను చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. రోజువారీగా ఇంటింటి చెత్త సేకరణ, తడి పొడి చెత్త పై సర్కిల్ పారిశుధ్య విభాగం అధికారులు శుక్రవారం సీసీఎస్ ప్రతినిధు లు, స్వచ్ఛ ఆటో వారితో కలిసి శివ సాయి నగర్‌లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి మాట్లాడుతూ.. పారిశుధ్య విభాగం అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కాలనీలలో ఇంటింటి చెత్త సేకరణ సరిగా జరగడం లేదన్నారు. చాలా కాలనీలలో రెండు రోజులకు ఒకసారి చెత్త సేకరణ జరుగుతుందని, కొన్ని కాలనీలలో మాత్రమే రోజువారీగా చెత్త సేకరణ జరుగుతుందని తెలిపారు. చెత్త సేకరించేవారు రెండు రోజులు ఒకసారి వస్తుండడంతో రోడ్లు చెత్తకుప్పలా కన్పిస్తున్నాయని చెప్పారు. కాగా చెత్త సేకరించేవారు నెలకు రూ.150 ఇవ్వాలని పట్టుబడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు రోజువారీగా ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా నెల వారి రుసుం నిర్ణయిస్తే బాగుంటుందని పద్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, ఎస్ఎఫ్ఏ లక్ష్మి, కాలనీ వాసులు, సంక్షేమ సంఘం ప్రతినిధులు కొండగళ్ల అశోక్, రామచంద్రారెడ్డి, అశోక్, రమేష్, మంజుల, వరలక్ష్మి, వాసు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌వో రాహుల్ దేవ్‌కు ఉత్తమ జాతీయ పోలీస్ అవార్డు



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహిస్తున్న రాహుల్ దేవ్‌కు ఉత్తమ జాతీయ పోలీసు అవార్డు లభించింది. భారతదేశంలోని శాశ్వత పోలీసు సిబ్బంది, ఇతర సహాయక సిబ్బందికి అందించే ఉత్కృష్ట పతకంతో ఆయనను సత్కరించారు. సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ దేవ్ మాట్లాడుతూ.. జాతీయ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, పోలీస్ వ్యవస్థ కోసం మరింతో కృషి చేస్తానని అన్నారు.

'ఎంఎస్ఎంఈ పీఎం విశ్వకర్మ'పై అవగాహన



నవతెలంగాణ-చర్లపల్లి

అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంఎస్ఎంఈ డీఎఫ్ఓ సహకారంతో మల్లాపూర్ మీటింగ్ హాల్‌లో ఎంఎస్ఎంఈ పీఎం విశ్వకర్మపై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ కాళ్ళపై తాము నిలబడాలి అని ఆసక్తిగల మహిళలకు పీఎం లోన్స్, బిజినెస్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌సీ మీ సేవా అధికారి రాథోడ్, ఎంఎస్ఎంఈ డీఎఫ్ఓ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్, డీఐసీ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ కె.రఘునాథ్, లీడ్ బ్యాంకు మేనేజర్, కెనరా బ్యాంక్ నుంచి సి.శివప్రసాద్, మోటివేషనల్ స్పీకర్, అభయ అధ్యక్షురాలు ధీర ఉష, అభయ సెక్రెటరీ సుచిత్రారెడ్డి, జాయింట్ సెక్రెటరీ అలివేణి, పీఆర్ డైరెక్టర్ భాను, కౌన్సిలర్ హేమ, తదితరులు పాల్గొన్నారు.

లింక్ రోడ్డును ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ హిల్స్, కుర్మనగర్ నుంచి నాగోల్‌కు వెళ్లే లింక్ రోడ్డును ఏర్పాటు చేయాలని ఉప్పల్ హిల్స్ కుర్మనగర్ అధ్యక్షులు బాజే అబ్బయ్య అన్నారు. శుక్రవారం ఉప్పల్ హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉప్పల్ హిల్స్, కుర్మనగర్ నుంచి బాగాయత్‌లోకి లింక్ దారి ఉండేదని తెలిపారు. గత కొంతకాలంగా దాన్ని మూసేయ్య డంతో నాగోల్‌కు వెళ్లే వాహనాలు ఉప్పల్ నుంచి వెళ్లాలంటే ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. లింక్ రోడ్డు ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉంటుందన్నారు. వెంటనే లింక్ రోడ్డును ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కోరారు.

కుంభమేళా మృతుల కుటుంబాలకు ఈటల పరామర్శ



నవతెలంగాణ - చర్లపల్లి

కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పరామర్శిం చారు. వారికి ధైర్యం చెబుతూ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్తికేయ నగర్ కు చెందిన శ్రీరామ్ బాలకిషన్ తలకు తీవ్రగాయం కావడంతో అక్కడే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించా రు. నాచారం కార్తికేయనగర్‌కు చెందిన సురకంటి మల్లారెడ్డి, బోరంపేట్ సంతోష్ కుమార్, రాంపల్లి రవికుమార్, రాఘవేంద్రనగర్‌కు చెందిన సోమావరం శశికాంత్, డ్రైవర్ రాజులు మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాయకులు వై.సత్యనారాయణ, మర్రి మోహన్ రెడ్డి, రవి నాయక్, మల్లెల నర్సింగ్ రావు, రాగిరి మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అనిత పద్మారెడ్డి, ప్రకాష్, నాచారం డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, గోపాల్ గౌడ్, అభిషేక్ గౌడ్, అంజి, రాఘవేంద్ర రెడ్డి, రవికాంత్, ఉదయ్, అమర్, వరలక్ష్మి, బాలు తదితరులు ఉన్నారు.

బోడుప్పల్ శ్రీకృష్ణదేవాలయంలో త్రయోదశ వార్షికోత్సవాలు



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్‌లోని పన్నాల రవీందర్‌రెడ్డి కాలనీలో వెలసిన శ్రీకృష్ణదేవాలయంలో త్రయోదశ వార్షికోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. గురువారం నుంచి ప్రారంభమైన ఈ వేడుకలు మంగళవారం వరకు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టనున్నారు. వేడుకలలో భాగంగా వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య శుక్రవారం ఉదయం ఏడు గంటలకు సేవా కాలంతో ప్రారంభమైన తీర్థగోష్ఠి. తొమ్మిది గంటలకు యాగశాల ప్రవేశం, ద్వారతోరణ పూజ, చతుస్థానార్చన, అగ్నిముఖం నిత్యపూర్ణహూతి, పదకొండు గంటలకు ధ్వజారోహణం, నిత్యబలి, నివేదన తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం అయిదున్నర గంటలకు శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, ద్వారతోరణ పూజ, చతుస్థానార్చనలతో పాటు మహిళా భక్తులతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి భేరి పూజ, ప్రసాద గోష్ఠి, ఏకాంత సేవలను చేపట్టారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పన్నాల కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ అంజిపటేల్ నేతృత్వంలో అవసరమైన ఏర్పాట్లు చేశారు. వందలాది మంది భక్తులు ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

పద్మాస్ ట్రినిటీ ఆస్పత్రిలో ఐవీఎఫ్ ఆధునిక చికిత్సలను అందిస్తాం

- ఆస్పత్రి సీఈఓ డాక్టర్ ప్రగతి
- ఘనంగా ఆస్పత్రి వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కీసర

పద్మాస్ ట్రినిటీ ఆస్పత్రిలో ఐవీఎఫ్ ఆధునిక చికిత్సలను ప్రజలకు అందిస్తున్నామని సీఈఓ డాక్టర్ ప్రగతి అన్నారు. నాగారంలో ట్రినిటీ ఆస్పత్రి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గతేడాది నుంచి ఇది ప్రసూతి వైద్యంలో అభివృద్ధి చెందిన చికిత్సలను అందిస్తూ ఎంతో మంది దంపతులకు ఆశ కలిగించిన కేంద్రంగా నిలిచిందన్నారు. తమ ఆస్పత్రిపై విశ్వాసం ఉంచిన రోగులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ వైద్యులు, నర్సులు, ఎంబ్రియాలజిస్టులు ఇతర సిబ్బంది అంకిత భావంతో పని చేసి అనేక కుటుంబాల్లో సంతోషం నింపారని తెలిపారు. ఈ వేడుక సందర్భంగా రోగుల అనుభవాలు పంచుకునే కార్యక్రమాలు నిర్వహించారు. పద్మాస్ ట్రినిటీ ఐవీఎఫ్ మరిన్ని ఆధునిక చికిత్సలను ప్రవేశపెట్టి, మరింత మంది దంపతులకు ఆశను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శనివారం | ఫిబ్రవరి 15, 2025 | www.navatelangana.com

బాధితులకు భరోసా.. సీఎంఆర్‌ఎఫ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బాధితులకు భరోసా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. బాలానగర్ డివిజన్‌కు చెందిన బేబీ షైక్ ఆనయ (తండ్రి షైక్ జావీద్) సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా దరఖాస్తు చేసుకు న్నారు. ఒక లక్ష రూపాయలు, అలాగే మూసాపేట్ డివిజన్‌కు చెందిన టి. పుష్పలతా కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఒక లక్ష రూపాయలు మంజూరు కాగా ఆ చెక్కులను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అందజేశారు.

సర్వే ప్రజెంటేషన్‌లో కోలన్ హన్మంత్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన ఆర్థిక విద్య, ఉపాధి, కుల గణన సర్వేలో భాగంగా గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో.. శుక్రవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, బట్టి విక్రమార్కులు, రాష్ట్ర మంత్రి వర్గం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మెన్‌లతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

మీ- సేవ కేంద్రాలకు పోటెత్తిన ప్రజలు

- రేషన్ కార్డుల కోసం మీ- సేవ కేంద్రాలకు పెద్ద ఎత్తున దరఖాస్తు దారులు
- కిటకిటలాడుతున్న మీసేవ కేంద్రాలు
- సరైన పత్రాలతో రావాలని సిబ్బంది సూచనలు
- కేంద్రాల వద్ద అవస్థలు పడుతున్న మహిళలు, వృద్ధులు



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. కొత్త రేషన్ కార్డులకు ప్రజలు చాలా కాలంగా జనం ఎదురుచూస్తుండగా.. ఇటీవల ఇలా ఊరించి.. అలా ఉసూరుమనించారు. తర్జన భర్జనల తర్వాత దరఖాస్తుల స్వీకరణను మీ-సేవల్లో పునరుద్ధరించడంతో దరఖాస్తు చేసేందుకు జనం మీ-సేవ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. ఇప్పటికే చేరికలు, మార్పులు, చేర్పులకు సంబంధించి దరఖాస్తులకు నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ, కుత్బుల్లాపూర్, బాలానగర్ మీ-సేవ కేంద్రంలో సిబ్బంది దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వాటి పరిశీలనతో పాటు ఆమోదం కూడా కొనసాగుతుంది. బాలానగర్ పౌర సరఫరాల సర్కిల్ పరిధిలో కొత్త రేషన్‌కార్డుల కోసం మొదలైన దరఖాస్తుల స్వీకరణ.. జనం రద్దీ తదితరాల గురించి తెలుసుకుందాం. కూకట్‌పల్లి మీ-సేవ కేంద్రంలో వేచి ఉన్న ప్రజలు ఊపిరి పీల్చుకున్న జనం బాలానగర్ పౌర సరఫరా సర్కిల్ పరిధిలో కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజవర్గాలతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్‌లు ఉన్నాయి. సర్కిల్ పరిధిలో 2,10లక్షలు ఆహారభద్రత కార్డులు ఉన్న విషయం తెలిసిందే. రెండేండ్లకు పైగా కొత్తగా రేషన్ కార్డుల జారీ నిలిపివేయడంతో.. పేదలు చాలామంది వాటికోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా కొత్త దరఖాస్తులు స్వీకరిస్తుండడంతో జనం ఊపిరిపీల్చుకున్నారు. మిగిలిపోయిన వారు కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారంతా మీ-సేవ కేంద్రాలకు క్యూ కట్టారు. దీంతో సర్కిల్ పరిధిలోని అన్ని మీ- సేవ కేంద్రాల్లో రద్దీని సంతరించుకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దరఖాస్తుల స్వీకరణతోనే సిబ్బంది బిజీగా కనిపించారు.

ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయి..?

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో ప్రజాపాలనలో ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరించగా.. ప్రజల రేషన్ కార్డులకు భారీగా దరఖాస్తులు అందజేశారు. దీనికి దరఖాస్తులంటూ ఏమీ లేకపోవడంతో జనం ఒత్తిడిని తట్టుకోలేక తెల్ల కాగితాలపై దరఖాస్తులను అందజేశారు. అయితే తాజాగా మీ-సేవ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సైతం సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో మొత్తం సర్కిల్ పరిధిలో అన్ని మీ-సేవ కార్యాలయాల్లో కలిపి దాదాపు 4వేలకు పైగా దరఖా స్తులు వచ్చాయని అంచనా. ఇదిలా ఉంటే మీ-సేవల్లో దరఖాస్తు చేసుకున్న వారంతా బాలానగర్‌లోని ఫిరోజ్ గూడలోని పౌర సరఫరా సర్కిల్ కార్యాలయానికి వెళ్లి వాటి ప్రతులను సిబ్బందికి అందజేస్తున్నారు. అదేవిధంగా వాటిని సిబ్బంది మరోసారి స్కాన్ చేసి డీఎస్‌ఓ కార్యాలయానికి అప్ లోడ్ చేయాల్సి ఉంది. ఈ మేరకు మీ-సేవ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్నవారంతా తప్పని సరిగా సర్కిల్ కార్యాలయంలో వాటికి సంబంధించిన పత్రాలను అందజేయాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కమ్యూనిటీ హాల్ స్థలాన్ని కేటాయించాలి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలో నివాసం ఉంటున్న స్థానికులకు సామాజిక అవసరాలకు కమ్యూనిటీ హాల్ కోసం స్థలాన్ని కేటాయించాలని జర్నలిస్ట్ అసోసియేషన్ వారు బాచుపల్లి తహసిల్దార్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం జర్నలిస్ట్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాచుపల్లి తహసిల్దార్ పూల్ సింగ్‌కు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ 2007వ సం॥లో స్థానిక విలేకరులకు సర్వేనెంబర్ 334 నిజాంపేటలో అప్పటి ప్రభుత్వం లేఅవుట్ చేసి స్థలాలను ఇచ్చిందని తహసిల్దార్‌కు అసోసియేషన్ సభ్యులు వివరించారు. నాడు స్థలాలు ఇచ్చి ఇండ్లునిర్మించుకోవడానికి అవకాశం కల్పించిన ప్రభుత్వం కాలనీ సామాజిక అవసరాలకు స్థలం కేటాయించలేదన్నారు. స్థానిక కాలనీవాసుల అవసరాల రీత్యా జర్నలిస్టు కాలనీలో నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని సామాజిక అవసరాల కొరకు కేటాయించాలని తాసిల్దారును జర్నలిస్టులు అభ్యర్థించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌కు విజ్ఞాపనలు పంపిస్తానని తగిన నిర్ణయం తీసుకుంటామని తాసిల్దార్ అసోసియేషన్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట జర్నలిస్ట్ కాలనీ ఫౌండర్ అధ్యక్షుడు అస్కాని మారుతి సాగర్, అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, ఎందేవేందర్ గుప్తా, ఏ.గోవిందరావు, మేకల జీతయ్య, కోట కృష్ణా రావు, కొమటి రమేష్, పితాని శ్రీనివాసరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు

- ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే చర్యలు
- ట్రాఫిక్ సీఐ సురేష్ కుమార్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో గత రెండు రోజులుగా ఫుట్ పాత్ ఆక్రమణల పై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. గురువారం, శుక్రవారం ఫిరోజ్ గూడ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి బాలానగర్ ఎక్స్ రోడ్డు వరకు ఫుట్ పాత్‌ల తొలగింపుల చర్యలు అధికారులు రెండవ రోజు కూడా చేపట్టారు. రెండు రోజులలో సుమారు 12 ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా బాలా నగర్ ట్రాఫిక్ సీఐ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపులు నిత్యం జరుగుతూనే ఉంటాయని తెలిపారు. ఫుట్ పాత్‌లను ఆక్రమించి ట్రాఫిక్‌కు, పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలానగర్ ప్రధాన రహదారి ఫుట్ పాత్ పై ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు శోభనా సెంటర్ వద్ద రోడ్డుపై ఎలక్ట్రానిక్ వస్తువులు తీసివేయాలన్నారు. ట్రాఫిక్ పోలీసులు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు, కూకట్‌పల్లి టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సుచిత్రలో ముకుంద జ్యువెలర్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం





నవతెలంగాణ-సిటీబ్యూరో

మొట్టమొదటి జ్యువలరీ ఫ్యాక్టరీ ఔట్లెట్ నూతన బ్రాంచ్ ముకుంద జ్యువెలర్స్ ప్రారంభించారు. శుక్రవారం పేట్‌బషీరాబాద్ పరిధిలోని సుచిత్రాలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకనందాగౌడ్, జీడిమెట్ల కార్పొరేటర్ తారా చంద్రారెడ్డిల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ నరసింహా రెడ్డి మాట్లాడుతూ కేపీహెచ్‌బీ, కొత్తపేట, సోమాజిగూడ, ఖమ్మంతోపాటు హన్మాకొండలో తమ బ్రాంచీలను ప్రారంభించామని తెలిపారు. తాము ఊహించిన దానికంటే ఎక్కువ సక్సెస్ రావడంతో కొత్తగా సుచిత్రలో మరో నూతన బ్రాంచ్‌ను ప్రారం భించినట్టు తెలి పారు. మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు కతజ్ఞతలు తెలిపారు. రాబోవురోజుల్లో మరిన్ని బ్రాంచీలను ప్రారంభిస్తామని తెలిపారు.

108, 102 అమ్మఒడి సేవల పనితీరుపై సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లోని డీఎంఅండ్ హెచ్‌ఓ ఛాంబర్‌లో జిల్లా 108 అంబులెన్స్, 102 అమ్మ ఒడి సేవల జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్, జిల్లా సమన్వయ కర్త విజేందర్‌తో 108 అంబులెన్స్, 102 అమ్మఒడి సేవల పనితీరుపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరి శుక్రవారం సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రజలకు అందుతున్న 108 అత్యవసర అంబులెన్స్ సేవలు, 102 అమ్మ ఒడి సేవల పని తీరును జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. 108, 102 వాహనాల సేవలు, నెల వారి లబ్ధిదారుల సంఖ్యను పరిశీలించారు. జిల్లాలో సంభవించే అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా అంబులెన్స్ వాహనాలను 24/7 నిరంతరం అందు బాటులో ఉండాలని సూచించారు. ప్రెగ్నెన్సీ మహిళల హెల్త్ చెకప్ కోసం 102 అమ్మ ఒడి వాహనాల్లో ప్రెగ్నెన్సీ మహిళలను ఇంటి దగ్గర నుంచి హాస్పిటల్‌కు తరలించి, హాస్పిటల్‌లో పరీక్షలైన తరావత మళ్లీ తిరిగి ఇంటి వద్ద కు సురక్షితంగా చేర్చాలని తెలిపారు. అనంతరం జిల్లా 108, 102 ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ జిల్లా ల్లో అందుతున్న సేవలపై పూర్తి లిఖిత పూర్వక వివరణ ఇస్తూ, జిల్లాలో ఉన్న 102, 108 వాహనాలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయనీ, వాటి పనితీరు గురించి డీఎంఅండ్‌హెచ్‌ఓకు తెలిపారు.

విద్యార్థులకు పరీక్షల కిట్ అందజేత..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ క్యాంపస్ బాలానగర్‌లో, క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో.. 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సన్నదం కోసం పరీక్షల కిట్ (జామెట్రీ బాక్స్, ప్యాడ్, పెన్నులు)ను హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు విద్యార్థులకు శుక్రవారం అందజేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రము కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని కార్పొరేటర్ అన్నారు. భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అల్లూరి సీతారామరాజు 22 ఏండ్ల చిన్న వయసుల్లోనే మన్యం ప్రజలను కలుపుకుని బ్రిటీషు పాలనను ఎదిరించిన గొప్ప యోధుడని, సాయుధ పోరాటం ద్వారా మాత్రమే భారతదేశానికి బ్రిటిష్ పాలన నుంచి విముక్తి లబిస్తుందని నమ్మి తెల్లదొరల పైకి విల్లు ఎక్కుపెట్టిన ధీరుడు అని అన్నారు. అయన జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయం అని, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన అడుగు జాడలలో యువత నడవాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, సమాజంకు మరింత మంచి పేరు తీసుకురావాలన్నారు. మీరు ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. రాబోయే పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి మార్కులు సాధించి, ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జితేందర్ వారి సిబ్బంది, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు సుధీర్ వర్మ, చైతన్య కృష్ణంరాజు, రాము, వినయ్, గౌతమ్, సాయి సునీత్ తదితరులు పాల్గొన్నారు

ప్రమాదకరంగా కాలువ రోడ్డుపై గుంత

- పాఠశాల విద్యార్థులు వెళ్ళే దారిలో పొంచి ఉన్న ప్రమాదం
- పలు మార్లు ఫిర్యాదులు చేసినా మరమ్మతులు శూన్యం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ దేవి నగర్, జెనెసిస్ స్కూల్ సమీపంలో ప్రధాన రహదారిలో కాలువ పైన ఉన్న రోడ్డు కుంగిపోయి రెండు నెలలు గడుస్తున్నా జీహెచ్ఎంసీ అధికారులు మరమ్మతులు చేపట్టలేదు. ఇప్పటికీ పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాహదారులు అంటున్నారు. కాలువపై ఏర్పడిన గుంతలో ఎక్కడ పడిపోయి ప్రమాదాలకు గురవుతామో అని వాహన దారులు భయపడుతున్నారు. దేవి నగర్‌కు సమీపంలో జెనెసిస్ స్కూల్, పల్లవి మోడల్ స్కూల్‌లు ఉన్నాయి. ప్రతి నిత్యం స్కూల్ బస్సులు, విద్యార్థులు, అదే రోడ్డుపై వెళ్ళాలి. తమ పిల్లల్ని స్కూల్లో వదలడానికి వచ్చే తల్లిదండ్రులు ఆ గుంతను చూసి ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అని భయపడుతున్నారు. కూకట్‌పల్లి సంగీత్ నగర్ నుంచి దేవి నగర్ మీదుగా ప్రకాష్ నగర్, జగద్గిరిగుట్టకు ప్రతి నిత్యం వేల సంఖ్యలో వాహనదారులు ప్రయాణిస్తున్నారు. కాలువపై ఉన్న స్లాబ్ పూర్తిగా పగిలిపోయి గుంతలా ఏర్పడడంతో.. ఏ మాత్రం ఆదమరిచి వాహనం నడిపినా కాలువలో పడి గాయాల పాలవడం ఖాయమని స్థానికులు వాపోతున్నారు. ఇది వరకే పలు మార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఈ ప్రమాదకరమైన గుంతకు మాత్రం మరమ్మతులు చేయడంలేదని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వెంటనే మరమ్మతులు చేయాలి



దేవినగర్‌లోని కాలువ రోడ్డు పై ఏర్పడ్డ గుంతను వెంటనే మరమ్మతు చేయాలని కూకట్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్ కోరారు. ఆ ప్రాంతంలో పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి విద్యార్థులు, అలాగే వారి పిల్లల్ని వదిలేందుకు తల్లిదండ్రులు పాఠశాలకు వస్తుంటారు. ఆ దారిలో అనేక మంది ప్రయానిస్తుంటారు. వెంటనే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే సంబంధిత అధికారులు, కాలువ రోడ్డు పై ఏర్పడిన గుంతను వెంటనే మరమ్మతు చేయా లని తెలిపారు.

-డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నేడు రాజీవ్ గాంధీ నగర్ ఫీడర్ పరిధిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 11:00 నుండి 11:30 వరకు రాజీవ్‌గాంధీ నగర్ ప్రాంతానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని షాపూర్ నగర్ విద్యుత్ శాఖ ఏఈ.కృష్ణతెలిపారు.

న్యాయమూర్తిపై దాడి దారుణం



- కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రంగారెడ్డి జిల్లా కోర్టు హాలులో న్యాయమూర్తి పై దాడి జరగడం దారుణమని కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నటరాజు, ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్ గౌడ్‌లు అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కోర్టు హాలులో న్యాయమూర్తి పై దాడి జరగడాన్ని నిరసిస్తూ శుక్రవారం కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయరు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జాయింట్ సెక్రెటరీ యాదయ్య, కోశాధికారి ఖలీల్ పాషా, మహిళా ప్రతినిధి సదాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, భార్ సోసియేషన్ మాజీ అధ్యక్షులు అర్చన పెల్లి ప్రకాష్ రావు, శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ ,అఖిలేష్, అధిక పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి కలిసి పని చేయాలి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బాషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని గార్డెన్ బస్తీ, సంజయ్ పూరి కాలనీలు కొత్తగా ఎన్నికైన సంక్షేమ సంఘంల సభ్యులు శుక్రవారం కలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులను అభినందించారు. బస్తీ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. అలాగే కాలని అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

గార్డెన్ బస్తీ: ఈ కార్యక్రమంలో కాలని సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి నిరుడు రాజేష్, ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్, కే శారద, కార్యని ర్వాహ అధ్యక్షురాలు సిహెచ్ దివ్య, కోశాధికారి సిహెచ్ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.మహేశ్వర్, బి.సిద్ధేశ్వర్, జాయింట్ సెక్రెటరీ జి.సందీప్, జి.భరత్, జి.బన్నీ ఇతర సభ్యులున్నారు.

జగదిరిగుట్ట - సంజయ్ పూరి కాలనీ...

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వెంకటేశ్వర స్వామి, దేవాలయం మాజీ చైర్మెన్ వేణు యాదవ్, ప్రభాకర్, కాలనీ అధ్యక్షులు అరుణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శౌకత్ పాషా, సభ్యులు రాములు, అనిల్, అరవింద్, ప్రదీప్, సురేష్, రాజు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తాం..

- కార్పొరేటర్ వెంకటేష్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ తెలిపారు. శుక్రవారం బంజారాహిల్స్ తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ అధ్యక్షతన ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్‌లో ఈ నెల 17న సీఎం కేసీఆర్ జన్మదినోత్సవ సంబురాలు ప్రణాళికపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సహచర కార్పొరేటర్లు పార్టీ నాయకులు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మానవతారాయ్‌కు ఆశావహులు వినతి



నవతెలంగాణ-ఓయూ

పీజీ, బీఈడీ అర్హతతో ఖాళీగా ఉన్న మొత్తం 24 డిప్యూటీ డీఈవో (డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్) ఉద్యోగాలను గ్రూప్-1 నోటిఫికేషన్‌లో చర్చవద్దని, గతంలో మాదినిగానే ప్రక్క రాష్ట్రమైన ఏపీలో ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తున్నట్టు తెలంగాణలో కూడా భర్తీ చేయాలనీ, పీజీ బీఈడీ చేసిన నిరుద్యోగుల ఆవేదనను ముఖ్యమంత్రికి తెలియజేయాలని, శుక్రవారం కాంగ్రెస్ నేత విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ కోటూరి మానవతారాయ్‌కి పలువురు ఆశావహులు వినతిపత్రం అందజేశారు.

కార్డు హోల్డర్లు మాత్రమే వ్యాపారాలు చేసుకోవాలి



- వ్యాపారులు జీహెచ్ఎంసీ గుర్తింపు కార్డులు తీసుకోవాలి
- డిప్యూటీ కమీషనర్ జకియా సుల్తానా

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జీహెచ్ఎంసీ కార్డు హోల్డర్లు మాత్రమే వ్యాపారాలు నిర్వహించుకోవాలని డిప్యూటీ కమీషనర్ జకియా సుల్తానా అన్నారు. శుక్రవారం పట్టణ వెండింగ్ కమిటీ సమావేశం జీహెచ్ఎంసీ సర్కిల్ 19 ఆఫీస్‌లో ఆమె నిర్వహించారు. ప్రతి డివిజన్‌లో వీధి వ్యాపారుల సర్వే చేపట్టి కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులను ఏర్పాటు చేశారు. వీధి వ్యాపారులందరూ జీహెచ్ఎంసీ గుర్తింపు కార్డులు తీసుకోవాలన్నారు. రంజాన్, శివరాత్రి పర్వదినాల సందర్భంగా, హనుమాన్ ఆలయ గోడ వద్ద జీహెచ్ఎంసీ గుర్తింపు కార్డు హోల్డర్లకు మాత్రమే తాత్కాలిక విక్రయానికి అనుమతి ఉందన్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం వీధి వ్యాపారాలు నిర్వహించుకోవాలని తెలిపారు. అనుమతి లేనివారు నిర్వహించకూడదని హెచ్చరించారు. ఈ సమావేశానికి ఎస్సార్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు, సాల్మన్ ఏఎంహెచ్ఓ, రాజ్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, బీ వెంకట్ కిషన్‌రావు డీపీఓ, జీహెచ్ఎంసీ యూసుఫ్‌గూడ సర్కిల్ 19 టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, శానిటేషన్, యూసీడీ, వింగ్, స్ట్రీట్ వెండింగ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

అధిక డబ్బులు వసూలు చేస్తున్న మీ సేవా

- మీ సేవా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో

నూతన రేషన్ కార్డు దరఖాస్తుదారుల నుంచి నిర్దేశిత ఫీజులు కాకుండా అధిక మొత్తంలో వసూలు చేస్తున్న మీ-సేవా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ డిమాండ్ చేసింది. శుక్రవారం ఆ సంఘం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎండీ జావిద్, జిల్లా నాయకులతో కలిసి అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండీ జావిద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన రేషన్ కార్డుల దరఖాస్తులపై రూ.50 వసూలు చేయాలనీ నిర్దేశించిన.. మీ సేవా కేంద్రాలు మాత్రం వంద రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై అదనపు కలెక్టర్ స్పందిస్తూ.. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వారిపై చర్యలు తీసుకుంటామనీ, అవసరమైతే వాటి గుర్తింపు రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు సాంకేతిక సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటున్నారనీ, తక్షణమే పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవేందర్, రాజయ్య పాల్గొన్నారు.



అభివృద్ధికి కేంద్రం సహకరించడం లేదు

- ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంట్రోన్మెంట్

కంటోన్మెంట్ ప్రాంతంలోని ఎనిమిది వార్డుల అభివృద్ధికి కేంద్రం సహకరించడం లేదని, కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉండటంతో అభివృద్ధి చేయలేకపోతున్నామని ఎమ్మెల్యే గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నియోజకవర్గంలో పలు కార్యక్రమంలో పాల్గొని మీడియాతో మాట్లాడారు. కేంద్రం నుంచి రావల్సిన సర్వీస్ ఛార్జెస్ కూడా రావడం లేదని అన్నారు. కంటోన్మెంట్ అభివృద్ధికి కేంద్రం నుంచి ఏ రకమైన ప్రత్యేక నిధులు రావడం లేదని కేవలం కంటోన్మెంట్ ప్రాంత వాసుల పన్నులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కాని కంటోన్మెంట్‌లో నామినేటెడ్ మెంబర్ తన సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేస్తే రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కంటోన్మెంట్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.

కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఈ నెల 17న అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్టు మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడాతూ.. ఈ నెల 17న ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా తెలంగాణ భవన్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకల ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. 17న పార్టీ శ్రేణులు ఎవరి ప్రాంతాలలో వారు కేసీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కటింగ్, పండ్ల పంపిణీ, ప్రత్యేక పూజలు, ప్రార్థనలు ఘనంగా జరపాలని చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్‌లు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, పార్టీ నాయకులు హాజరవుతారని వివరించారు. ఈ వేడుకలలో కేక్ కటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, కేసీఆర్ జీవిత, రాజకీయ ప్రస్థానాన్ని వివరించేలా రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్‌ల నుండి పెద్ద సంఖ్యలో జన్మదిన వేడుకలకు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మీ, టి. మహేశ్వరి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, అమీర్‌పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంతోష్ మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీలో పర్యటించిన కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

సనత్‌నగర్ నియోజకవర్గం అమీర్‌పేట్ డివిజన్‌లోని కుమ్మరి బస్తీలో సీసీ రోడ్ పనులను శుక్రవారం కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జ్ డా.కోట నీలిమ పరిశీలించారు. ఆమెతో పాటు ఏఈ జమీల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కుమ్మరి బస్తీకి తనకి ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. ప్రతి ఏడాది బోనాల పండుగ సందర్భంగా ఇక్కడి కుటుంబాల చేత అందమైన బోనం తయారు చేయించుకుని అమ్మవారికి సమర్పించడం తమ ఆనవాయితీ అని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి కోసం రూపొందించిన జాబితాను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సమర్పించామన్నారు. ఈ ప్రణాళిక ప్రకారం, అమీర్‌పేట్ డివిజన్‌తో పాటు సనత్‌నగర్ నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులు వరుసగా ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా కుమ్మరి బస్తీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.45 లక్షలు మంజూరు చేసిందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి పనులు అందుబాటులోకి తేవడం మా ముఖ్య లక్ష్యమన్నారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్లు, డ్రయినేజీ, ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

సీఎం సారు మాకు న్యాయం చేయండి



- రైతు ముచ్చపోతుల వెంకన్న

నవతెలంగాణ-బంజారాహిల్స్

కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా లేనందుకు తమని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ.. సీఎం రేవంత్ రెడ్డికి నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన రైతు ముచ్చపోతుల వెంకన్న ఆవేదన వ్యక్తపరిచారు. శుక్రవారం సోమాజిగూడా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన భార్య సరితతో కలసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు పెడుతున్న ఇబ్బందులపై సీఎం రేవంత్ రెడ్డికి తమకి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అక్రమంగా పిడీస్ బియ్యాన్ని తరలిస్తున్న నోముల రామలింగయ్యపై ముచ్చుపోతుల వెంకన్న పిర్యాదు చేశాడు. దీంతో ఉపాధి కోల్పోయిన రామలింగయ్య ఉపాదికి బదులుగా వెంకన్నకున్న 34 గుంటల భూమిని తన పేరుపై పట్టా చేయాలని బలవంతం చేశాడని, కుదరదు అనడంతో భార్య సరితాపై, ఇంటిపై దాడి చేశాడన్నారు. రామలింగయ్యపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పట్టించుకోకపోగా తిరిగి తనపైనే తప్పుడు కేసు బనాయించి జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశాడు. రైతులకు న్యాయం చేస్తానన్న భరోసాతో ఈ సమావేశం ఏర్పాటు చేశానని సీఎం రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో ఆలోచించి తనకు న్యాయం చేయాలని లేని పక్షంలో కుటుంబంతో సహా కలిసి ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయడంతో పాటు ఆత్మహత్యకి పాల్పడడమే చివరి అస్త్రం అవుతుందని ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో రైతు వెంకన్న కుటుంబ సభ్యులైన పురుషోత్తం, దివ్యాంగుడు శీనులు పాల్గొన్నారు.

ప్రసన్న మండవకు అవార్డు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సోమాజిగూడలోని క్షత్రియా హోటల్‌లో జరిగిన సీఐటీడీ గ్లోబల్ ఎడ్యుకేషనల్ అండ్ ట్రేడ్ ప్రమోషన్ అవార్డ్స్-2025లో సాంకేతికత ద్వారా విద్యపై ప్రభావం చూపడంలో మార్గదర్శకులుగా నిలిచిన ఓర్చస్ ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న మండవకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా సీఐటీడీ గ్లోబల్ ఎడ్యుకేషనల్ అండ్ ట్రేడ్ ప్రమోషన్ అవార్డు లభించింది. నాణ్యమైన అభ్యాస అనుభవాలను రూపొందించడంలో ఆధునిక పద్ధతుల పాత్రను బలోపేతం చేస్తూ, సాంకేతికత ద్వారా విద్యను విప్లవాత్మకంగా మార్చడంలో ప్రసన్న మండవ చేసిన కృషిని ఈ ప్రశంస నొక్కి చెబుతుంది. వేడుకలో తన ప్రసంగంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విద్య పరివర్తన శక్తిని నొక్కి చెప్పారు, "ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య" అని నెల్సన్ మండేలా నమ్మకాన్ని ప్రతి ధ్వనించారు. "గవర్నర్ నుంచి ఈ గుర్తింపు పొందడం నాకు చాలా గర్వంగా ఉంది. నాణ్యమైన విద్యను అందించడానికి, అభ్యాసంలో ఆవిష్కరణలను పెంపొందించడానికి కట్టుబడి ఉన్న ఓర్చస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లోని మా బృందం అవిశ్రాంత ప్రయత్నాలకు ఈ అవార్డు నిదర్శనం" అవార్డు అందుకున్న తర్వాత డాక్టర్ మండవ అన్నారు.

చర్చిని కూల్చడం అమానుషం



- మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-బంజారాహిల్స్

గచ్చిబౌలిలోని ఓ కార్పొరేట్ సంస్థ చర్చి స్థలాన్ని కొనుగోలు చేశామని చెప్తూ 20 ఏండ్లుగా కొనసాగుతున్న గ్రేస్ హార్వెస్ట్ చర్చిని కూల్చివేయడం అమానుషమని మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు మండిపడ్డారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని షారోన్ఫుల్ గాస్పెల్ చర్చిలో ఆయన నగరంలోని పలువురు పాస్టర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా సదరు కార్పొరేట్ సంస్థ కొంత మంది వ్యక్తుల స్వార్ధపరులతో కుమ్మక్కై చర్చిని కూల్చివేయడం ఎంత వరకు కరెక్టని అన్నారు. ఎన్నో ఏండ్లుగా విశ్వాసులు ఆ ప్రార్థనా మందిరంలో ప్రార్థనలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని క్రైస్తవ సమాజం సులువుగా వదిలపెట్టదని ఇప్పటికే ఈ విషయాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు తెలియజేశామని, త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి జరిగిన అన్యాయాన్ని వివరిస్తామని అన్నారు. కూల్చిన స్థలంలోనే చర్చిని కట్టించి క్రైస్తవ సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో షారోన్ చర్చి పాస్టర్ రెవరెండ్ ఎం.ప్రభుదాస్, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ వింగ్' చైర్మెన్ దర్శన్, అశోక్, వినోద్, సంజీవ్. ఎస్తేర్ రాణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార ప్రియులకు వాలెంటైన్స్‌డే స్పెషల్ వంటకాలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

వాలెంటైన్స్ డే సందర్భంగా కలినరీ ఫుడ్ ఫెస్టవల్‌ని కండక్ట్ చేశారు. రీజెన్సీ హోటల్ మేనేజ్మెంట్ కాలేజ్ సోమాజిగూడలోని రీజెన్సీ కలినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్మెంట్ స్టూడెంట్స్ తమ ప్రాక్టికల్స్‌లో భాగంగా రకరకాల ఫుడ్ ఐటమ్స్ వండి వడ్డించారు. ఈ ఫుడ్ ఫెస్ట్‌కి మిర్క్యూర్ హోటల్ జీఎం పరాగ్ లీలా, హోటల్ హెచ్ఆర్ సోనియా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇద్దరి మధ్య ఉన్నది మాత్రమే ప్రేమ కాదని, ఫుడ్‌తోను లవ్‌లో పడేవాళ్లు చాలామంది ఉంటారన్నారు. అందుకే వాలెంటైన్స్ డే సందర్భంగా స్పెషల్‌గా కలినరీ బఫెట్‌ని డిజైన్ చేశామన్నారు. ఫుడ్‌పై ఉన్న ఇష్టంతోనే తాము హోటల్ మేనేజ్మెంట్ కోర్సుల్లో చేరామని స్టూడెంట్స్ అన్నారు. ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ తయారు చేసిన రకరకాల థీమ్ డెసర్ట్ మెయిన్ కోర్స్ ఫుడ్స్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి.

ఓయూలో 'ఓయూఆర్ఎస్'



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ) 'ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కిల్స్' (ఓయూఆర్ఎస్) అనే ఉచిత ఏడు రోజుల పరిశోధన పద్ధతులపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ఫిబ్రవరి 21 వరకు హెచ్‌సీడీసీ ఈ-క్లాస్‌రూమ్ కార్యాలయల భవనం ఓయూ క్యాంపస్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి జువాలజీ విభాగం ప్రొఫెసర్, గ్రీన్ బెల్ట్ డైరెక్టర్, నోడల్ ఆఫీసర్ రుసా, రిసోర్స్ పర్సన్ ప్రో.శ్రీనివాసులు, హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొ.సి.వి రంజని, కో ఆర్డినేటర్ డాక్టర్ పి. మురళీధర్ రెడ్డి, ప్రొఫెసర్ సందీప్త, డైరెక్టర్ సీఎఫ్ఆర్‌డీ డాక్టర్ కవిత, రసాయన శాస్త్ర విభాగం, పీహెచ్.డి పరిశోధకులు, అధ్యాపకులు హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం పరిశోధకులకు నాణ్యమైన పరిశోధన నిర్వహణకు అవసరమైన నైపుణ్యాలు అందించడం, అలాగే పరిశోధన వ్యాసాలు, పత్రాలు, పుస్తకాలుగా ప్రచురించేందుకు మార్గదర్శకత్వం ఇవ్వడం. ఈ ఏడు రోజుల కార్యక్రమంలో పరిశోధన పరిచయం, సాహిత్య సమీక్ష , గణాంక పద్ధతులు, రీసెర్చ్ ఐడీ క్రియేషన్ అండ్ సిటేషన్ ఇండెక్స్, పరిశోధనలో ఏఐ టూల్స్ ఉపయోగం, ప్లేజరిజం,యూజీసీ కేర్, స్కోపస్ డబ్ల్యుఓఎస్ జర్నల్స్ గుర్తించడం వంటి అంశాలు ప్రతిష్టాత్మక నిపుణులచే బోధించారు. సి. శ్రీనివాసులు పరిశోధన పరిచయం అండ్ పరిశోధన ప్రస్తావన, థీసిస్ రచన అనే అంశంపై తొలి రోజు ప్రసంగించారు. ప్రొ. రంజని , మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ శిక్షణ కార్యక్రమం పరిశోధన ప్రక్రియలో ప్రతి దశను అవగాహన చేసుకుని, నాణ్యమైన పరిశోధన వ్యాసాలను రాయడానికి, ప్రచురించడానికి అనుసరించాల్సిన ఆచరణాత్మక మార్గదర్శకాలను అందించేందుకు రూపొందించబడిందని వివరించారు. ప్రొ. సందీప్త, (హెచ్‌సీడీసీ) తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ, పరిశోధకులు సీఎఫ్ఆర్‌డీ భవనంలోని సదుపాయాలను ఉపయోగించుకోవాలని సూచించారు. డా.ఎం. కవిత మాట్లాడుతూ. ఈ శిక్షణ కార్యక్రమాన్ని పద్ధతిగా అభ్యసించి, తమ పరిశోధనల్లో అన్వయించుకోవాలని పాల్గొన్న వారికి సూచించారు. ఈ కార్యక్రమం ఓయూ పరిశోధనా సముదాయానికి మేలుచేస్తూ, విద్యా ప్రాముఖ్యతను, వినూత్న ఆవిష్కరణలను వివరించారు.

కూల్చేస్తున్న కాంప్లెక్స్.. లేస్తున్న దుమ్ము..



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ పరిధిలోని తార్నాక, హబ్సిగూడ ప్రధాన రహదారి వెంట ఉన్న కల్యాణి కాంప్లెక్స్‌ను గత 20 రోజుల నుంచి నేలమట్టం చేస్తు దాని నుంచి వచ్చే వ్యర్థాలను తరలిస్తున్నారు. ఈ పనులు మొదలు పెట్టి 20 రోజులు అవుతున్న ఎలాంటి సేఫ్టీ రక్షణ చర్యలు చేపట్టక పోవడంతో భారీగా దుమ్ము ధూళి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా దుమ్ము ధూళి వ్యాపించడంతో స్థానికంగా ఉన్న షాప్స్ నిర్వహకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు, భారీగా దుమ్ము పేరుకు పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక గత్యంతరం లేక స్థానికులు శుక్రవారం పనులు నిలిపివేసి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే చుట్టు రేకులతో లేదా పట్టలు ఏర్పాటు చేసి దుమ్ము రాకుండా నివారించేందుకు చర్యలు చేపట్టాలని, డే సమయంలో పనులు నిలిపివేయాలని కోరారు. ఈ విషయం సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ దృష్టికి వెళ్లడంతో అయిన సంబంధించిన అధికారులను పంపించారు. ఇలా కనీస చర్యలు చేపట్టకుండ చేస్తున్న పనులు నిలిపివేయాలని అధికారులు హెచ్చరించారు.

జాతీయ, అంతర్జాతీయ విషయాలపై దృష్టి సారించాలి

- విశ్రాంత ఐఏఎస్ వి.ఎన్.విష్ణు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీ శుక్రవారం 'అంతర్జాతీయ వ్యవహారాలు-వివిధ దృక్పదాలు' అనే అంశంపై రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ వి. ఎన్. విష్ణు విస్తృత ఉపన్యాసం ఎక్స్టెన్షన్ లెక్చర్ కార్యక్రమంలో ఇచ్చారు. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ అంశాలను పోటీపరీక్షల దృష్టిలో ఎలా చదవాలి? ముఖ్యమైన విషయాలు ఏమేమి ఉన్నాయని వివరించారు. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు ఎప్పటికప్పుడు అంతర్జాతీయంగా వస్తున్న వ్యవస్థలను, సంస్థలను, సమకాలిన అంశాలను అధ్యయనం చేయాలన్నారు. నిరంతర అధ్యయనంతో పాటు విస్తృతమైన, విశాలమైన దృక్పథంతో ప్రతి సమస్యకు మూల పరిష్కార మార్గాలను, వాటి పట్ల ఒక స్పష్టతను కలిగి ఉండాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ మాట్లాడుతూ.. విష్ణు ఐఏఎస్ ఎంతో బిజీ షెడ్యూల్లో ఉన్నప్పటికీ ఓయూ విద్యార్థుల కోసం తమ విలువైన సమయాన్ని ఇచ్చి, అత్యంత ముఖ్యమైన సమాచారాన్ని విద్యార్థులతో పంచుకున్నందుకు కృతజ్ఞతలు చెబుతున్నామని పేర్కొన్నారు. రానున్న కాలంలో మరిన్ని అంశాలపై ఉపన్యాసాలు ఇచ్చి ఓయూ విద్యార్థులకు ఢిల్లీ స్థాయిలో ప్రఖ్యాతిగాంచిన కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందుతున్న అభ్యర్థుల మాదిరిగా తీర్చిదిద్దటానికి మరింత మంది ఐఏఎస్ ఆఫీసర్లు మా అకాడమీకి రావాలన్నారు. ఓయూ వీసీ ప్రొ. కుమార్ సూచన మేరకు ఐఏఎస్ ఆఫీసర్స్ యొక్క సేవలను, వారి యొక్క విజ్ఞానాన్ని మా విద్యార్థులతో పంచుకునే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ ఎక్స్టెన్షన్ లెక్చర్ కార్యక్రమాన్ని ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ విజయకుమార్ సమన్వయం చేశారు. విద్యార్థులు అడిగిన అనేక సందేహాలకు విష్ణు ఐఏఎస్ నివృత్తి చేస్తు సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు సివిల్ సర్వీస్ అకాడమీ సిబ్బంది రఫీక్, బి.నరేష్, శోభ పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్



నవతెలంగాణ-ఓయూ

గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సీసీ గేట్ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మాజీ మంత్రి రవీందర్ నాయక్, అమర్ సింగ్ తిలావత్, స్టేట్ టాక్స్ జాయింట్ కమిషనర్ అమర్ నాయక్, డిప్యూటీ కమిషనర్ భీమ్లా నాయక్, హెచ్పీసీఎల్ మేనేజర్ మంగీలాల్ నాయక్, డీఈ బాలాజీ రాథోడ్, కార్పొరేటర్ సుమన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.రాంచంద్రు నాయక్ మాట్లాడుతూ.. సేవలాల్ మహారాజ్ సమాజం గురించి మంచి విషయాలను చెప్పారని, ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన జీవితం బంజారాల అభివృద్ధికై త్యాగం చేశారని చెప్పారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సమాజంలో అందరూ బాగుండాలని కోరుకున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యం కాపాడు కోసం ఉదయం ఒక గంట సేపు వ్యాయామం చేయాలని కోరారు. మాజీ మంత్రి రవీందర్ నాయక్, అమర్ సింగ్ తిలావత్ మాట్లాడుతూ.. సేవలాల్ మహారాజ్ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, జాతీ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి ముందుకు సాగాలని కోరారు. గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ జీవిత చరిత్రను అన్ని వర్గాల విద్యార్థులు ప్రజలు చదివి మంచి విషయాలను గ్రహించి వారి జీవితంలో వాటిని పాటించి ప్రతి ఒక్కరు గొప్పగా జీవించాలని కోరారు. 2కే రన్‌లో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు మెడల్‌తో సత్కరించి, నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో దాదాపు 500పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, ప్రధాన కార్యదర్శి విజయ నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ నందు నాయక్, పిడి ప్రకాష్ రాథోడ్, రెజ్లింగ్ కోచ్ జైపాల్ నాయక్, ఓయూ అధ్యక్షులు హనుమంతు నాయక్, సతీష్ నాయక్, ప్రవీణ్ నాయక్, నరేందర్ నాయక్, హరి నాయక్, రాజశేఖర్ నాయక్, పాల్గొన్నారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
శనివారం | ఫిబ్రవరి 15, 2025 | www.navatelangana.com

డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరి



నవతెలంగాణ-సిటీబ్యూరో

కూకట్‌పల్లిలోని జాతీయ ఆరోగ్య మిషన్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికా రి డాక్టర్ ఉమాగౌరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మినీ హబ్ (ఎన్‌హెచ్ఎం) డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు రెండు, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు ఒకటి ఖాళీగా ఉన్నట్టు తెలిపారు. దరఖాస్తు ఫారంను ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధికారిక వెబ్‌సైట్ (https://medchal-malkajgiri.telangana.gov.in) నుంచి డౌన్‌లోడ్ చేసుకో వాలని సూచించారు. భర్తీ చేసిన దరఖాస్తును సంబంధిత ధవపత్రాల జిరాక్స్ కాపీలను, రూ.500/- డీడీ (జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పేరిట) జతచేసి డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం, ఎఫ్1, ఐడీఓసీ, అంతాయిపల్లి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా చిరునామాకు సమర్పించాలని తెలిపారు.

పేద అమ్మాయికి 'సారా' అండ



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెవెన్ రేస్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ సారా పేద అమ్మాయికి అండగా నిలిచారు. జవహర్‌నగర్‌లోని డెంటల్ కాలేజీకి సమీపంలో ఉంటున్న శృతి పెండ్లి ఈ నెల 16వ తేదీన నిశ్చయించారు. తల్లి ఒంటరి మహిళ కావడంతోపాటు పేద కుటుంబం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న డాక్టర్ సారా శృతికి ఫౌండేషన్ తరుపున మంచం అందజేశారు. భవిష్యత్‌లోనూ పేదలకు సపోర్ట్‌గా ఉంటాని సారా తెలిపారు.

ఆధునీకరణలో భాగంగా

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ భవనాలు నేలమట్టం





నవతెలంగాణ-బేగంపేట్

భారతదేశంలోని పురాతనమైన రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఒకటిగా చెప్పవచ్చు. 151 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఐకానిక్ స్టేషన్ భవనం కనుమరుగుకాబోతోంది. స్టేషన్ ఆధునీకరణలో భాగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ భవనాలు నేలమట్టమవుతున్నాయి. పాత భవనాలను రైల్వే అధికారులు కూల్చివే స్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే బోయిగూడ వైపు ఉన్న నిర్మాణాలు కూల్చివేసి కొత్త నిర్మాణాలు చేపట్టారు. అలాగే స్టేషన్ ముందు ప్రధాన భవనానికి ఇరువైపులా ఉన్న భవనాలు కూల్చివే యగా, గురువారం నుంచి ప్రధాన భవనం కూల్చి వేతలు చేపట్టారు. మరో రెండు రోజుల్లో ఈ భవ నం పూర్తి స్థాయిలో నేలమట్టం కానుంది.మరో ఏడాదిలో ఇదే ప్రాంతంలో అత్యాధునిక సదుపా యాలతో ఎయిర్‌పోర్టుకు ధీటుగా కొత్త రైల్వేస్టేషన్ రాబోతుంది.

కొత్తగా రాబోతున్న స్టేషన్‌లో అత్యాధునిక వసతులు

కేంద్ర ప్రభుత్వం రూ.720 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రపంచ స్థాయి ఎయిర్ పోర్టును మించిన సౌకర్యాలు కల్పించేలా అధికారులు మాస్టర్ ప్లాన్ రూపొందించి అదే రీతిలో నిర్మాణాలు చేపడుతు న్నారు. ఉత్తరం, దక్షిణం వైపున గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో మూడు అంతస్తులతో భవనాలు నిర్మిస్తు న్నారు. వాటిలో రిటైల్ దుకాణాలు, కేఫెటేరి యాలు, హోటళ్లు, వినోదం కోసం అనేక సౌకర్యాలు ఏర్పాటు చేయను న్నారు. స్టేషన్‌కు ఇరువైపులా రెండు ట్రావెలేటర్లతో పాటు రెండు నడక మార్గాలు,ప్రయాణీకుల కోసం 26 లిఫ్టులు,32 ఎస్కలేటర్లు,విశాలమైన రెండు ఫుట్ బ్రిడ్జిలు,ఒక స్కైవే నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్ ను స్కైవేతో అనుసంధానం చేయనున్నారు.

ఉత్తరం వైపు నడకమార్గం, 5వేలకిలో వాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే మల్టీ లెవెల్ పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు.

వేగవంతంగా సాగుతున్న నిర్మాణ పనులు...

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నూతన భవన నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. స్టేషన్‌కు దక్షిణం వైపు బేస్మెంట్, సివిల్ స్ట్రక్చరల్, ప్లంబింగ్ పనులు దాదాపు 85శాతం పూర్తి అయ్యాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రయాణికులకు పికప్,డ్రాపింగ్ జోన్ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. రోడ్లు, డ్రయినేజీ, ఇతర సివిల్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఉత్తరం వైపు గణేష్ దేవాలయం సమీపంలో 400 కార్లను నిలి పేలా మల్టీలెవెల్ పార్కింగ్ పనులు కూడా పురో గతిలో ఉన్నాయి. స్టేషన్ భవనంలో యుటిలిటీ షిఫ్టింగ్ 50శాతం పూర్తయింది. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ కార్యాలయం సమీపంలో 150 లక్షల లీటర్ల కెపాసిటీ కలిగిన అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంకు,రైలు లైటింగ్ ఏరియా సమీపంలో మరో రెండు లక్షలలీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేశారు. 2025 డిసెంబరు నాటికి పనులు పూర్తి చేసి ఆధునీక సదుపాయాలతో కూడిన రైల్వే స్టేషన్ ను ప్రయాణీకులకు అందు బాటులో తీసుకురావాలన్న లక్ష్యంతో అధికారులు పనులు చేపట్టి ముందుకు సాగుతున్నారు.

చట్టాలపై ప్రయివేటు హాస్పిటల్స్‌కు అవగాహనా సదస్సు

- ఈ నెల 18న హరిహర కళాభవన్‌లో ఏర్పాటు
- హైదరాబాద్ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని ప్రయివేటు హాస్పిటల్స్‌కు ఈ నెల 18వ తేదీన సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో చట్టాలపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేయనున్నట్టు హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశం మధ్యాహ్నం 1 గంటలకు ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రయివేటు హాస్పిటల్స్, క్లినిక్స్, అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు విధిగా చట్టాలపై అవగాహన కలిగి సేవలందించాలనీ, తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రయివేటు హాస్పిటల్స్ తగిన వసతులు, సదుపాయాలు, అర్హత కలిగిన డాక్టర్లు, సిబ్బందితో రోగులకు నాణ్యమైన సేవలందించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని ప్రయివేటు హాస్పిటల్స్ యాజ మాన్యాలకు, డాక్టర్లకు, రేడియోలజిస్టులకు ఈ నెల 18వ తేదీన క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్, లింగ నిర్ధారణ నిషేధ చట్టం, గర్భస్రావ నిషేధ చట్టం, సరోగసి చట్టాలపై అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఈ సదస్సుకు విధిగా అన్ని ప్రయివేటు హాస్పిటల్స్ యజమానులు, మెడికల్ డైరెక్టర్లు, రేడియోలజిస్టులు, గైనకాలజిస్టులు విధిగా హాజరు కావాలని డీఎంఅండ్‌హెచ్ఓ కోరారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు

- మాజీ ఎంపీ, మాజీ మంత్రి ధారావత్ రవీంద్ర నాయక్



నవతెలంగాణచంపాపేట్

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని వినయ్ నగర్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర గిరిజన సోదరులందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి వాడవాడలో భోగ్ బండార్ పూజ కార్యక్రమం నిర్వహించాలని భక్తుల గిరిజన సోదరులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల్లో జరిగిన ఆర్థిక విధ్వంసం, అనేక కుంబకోణాలతో ప్రజలు ఎదుర్కొన్న పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ప్రజాపాలనలో రైతులకు 2 రెండు లక్షల రుణ మాఫీ చేసి ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్తు, 1.75 లక్షా 70 వేల కోట్ల విదేశి పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. దేశ చరిత్రలోనే మొదటిసారిగా కులగణన చరిత్ర సృష్టించి ప్రజారంజక పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపారు. 1976లో బంజారాలను ఎస్.టి. లుగా గుర్తించిన అప్పటి ప్రధాని ఇందిరా గాంధి 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన సోనియా గాంధీ కి బంజారాలు ఎల్లప్పుడు ఋణపడి ఉంటారన్నారు.

విద్యుత్ శాఖలోని ఉద్యోగులు, ఆర్టిజన్స్ సమస్యలు పరిష్కరించాలి

- పలుమార్లు ముఖ్యమంత్రి, విద్యుత్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లాం..
- ఆందోళనలకు కార్మికులంతా సిద్ధంగా ఉండాలి
- ఐఎన్‌టీయూసీ ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సంజీవ రెడ్డి
- టీఎస్ఈఈయూ 327-ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యుత్‌శాఖలోని ఉద్యోగులు, ఆర్టిజన్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలనీ, ఏడాదికిపైగా ప్రభుత్వం, యాజమాన్యం కాలయాపన చేయడం మంచిది కాదని ప్రపంచ కార్మిక నేత, ఐఎన్‌టీయూసీ ఆల్ ఇండియా అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు.శుక్రవారం డిప్లమా ఇంజనీర్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్-327- ఐఎన్‌టీయూసీ తెలంగాణ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఏపీ సెక్రటరీ జనరల్ ఎం.వి.రాఘవ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ జి. సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో విచ్చేసిన కార్మికులను ఉద్దేశించి సంజీవ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఉన్నటువంటి అనేక సమస్యల మీద రెండు, మూడు దఫాలుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకి దృష్టికి తీసుకువెళ్లామనీ, ముఖ్యంగా ఉద్యోగులు, ఆర్టిజన్స్ సమస్యలపై లిఖితపూర్వకంగా వారి దృష్టికి ఐఎన్‌టీయూసీ-327 యూనియన్ ద్వారా తీసుకువెళ్లామని గుర్తుచేశారు. ప్రభుత్వం, యాజమాన్యం కావాలని కాలయాపన చేస్తూ.. గత 14 నెలల నుంచి ఎన్నో రిప్రజెంటేషన్స్ ఇచ్చినా స్పందించకపోవడం వల్ల కార్మికులంతా చాలా ఆవేదనతో ఉన్నారని ఆయన చెప్పారు. త్వరలో మరొసారి ముఖ్యమంత్రితో పాటు విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి విద్యుత్ శాఖలోని సమస్యలను తీసుకువెళ్తానని, ఒకవేళ ప్రభుత్వం, యజమాన్యం స్పందించకుంటే ఐఎన్‌టీయూసీ-327 యూనియన్ నుంచి ఆందోళన కార్యక్రమాలు చేయడానికీ వెనకడుగు వేయబోమనీ, అందుకు కార్మిక వర్గమంతా సిద్ధంగా ఉండాలని సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మినిమమ్ వేజ్ బోర్డ్ చైర్మెన్ జి.జనక్ ప్రసాద్ పాల్గొన్నారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి

- ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ వాసులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

కోర్టు తీర్పులను భేఖతారు చేస్తున్న కబ్జాదారుల ఆగడాల నుంచి 5 వేల మంది కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ వాసులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ,సందీప్ కుమార్లు మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురం పరిధిలోని రాజగోపాల్ నగర్ లేఅవుట్లో సర్వే నంబర్ 119 నుంచి 220 వరకు సుమారు మొత్తం 408 ఎకరాలు భూమి కోర్టు కేసు పరిధిలో స్టేటస్‌కో తీర్పులో ఉందని అన్నారు. ఈ కేసు కు సంబంధించిన వివరాలు.. 1994 నుంచి 2005 వరకు రిజిస్ట్రేషన్ల కొనుగోలు నిషేధించి విషయాన్ని గుర్తు చేశారు.అసోసియేషన్ సభ్యులు 40 సంవత్సరాల ముందు సేల్ డీడీల ద్వారా లేఅ వుట్ ప్లాట్‌లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు.మాజీమంత్రి అనుచరుడు ముఖీమ్, అతని సోదరుడు అజీమ్ ప్రస్తుతం ప్రభుత్వంలో కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేస్తున్న ఫైయామ్ లు కరోనా సమయంలో సుమారు 60 ఎకరాల పైచలుకు రోటరీల ద్వారా ప్లాట్లను విక్రయించి నివాసాలు ఏర్పాటు చేసి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ సహకారంతో తండాలు గుడిసెలను ఏర్పాటు చేసే ప్రక్రియను మొదలుపెట్టారని ఆరోపించారు.ఈ విషయమై తాము కొన్ని నెలల క్రితం ఇందిరాపార్క్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం నుంచి స్పందన కరువైందని నేరుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి తమ వద్ద ఉన్న అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేయడంతో ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని పరిశీలించారని చెప్పారు. 2023 లో కోర్టు తీర్పుతో రెవెన్యూ అధికారులు 250 నివాసాలు కూల్చి వేసిన విషయాన్ని సైతం వివరించినట్టు తెలిపారు. తాను న్యాయవాదిని అంటున్న ముఖీమ్ కోర్టుల చుట్టూ తిరిగి చివరకు తన కాళ్లబేరానికి రాక తప్పదని సీఎం సైతం ఏమి చేయలేడని వ్యంగంగా మాట్లాడుతున్నాడని.. అతని అనుచరులపై చట్టపర మైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ ప్లాట్ల కొనుగోళ్లలో దాదాపు పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులే అత్యధిక శాతంలో ఉండగా ఇప్పటికీ 500 మంది పైచిలుకు మృతి చెందరాని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్లపై పూర్తి విశ్వాసం ఉందని తమకు న్యాయం చేసి కబ్జాదారుల చెర నుండి తమ ప్లాట్లు తమకు అందించాలని కోరారు. ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు,ట్రెజరర్ రమేష్, అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
E.P. No.316 of 2024

Between:
Irfan Khan ...Decree Holder
AND
Batul Unissa Begum ...Judgment Debtor

To
Batul Unissa Begum D/o. Yousuf Ali Mirza, aged about 72 years, Occ: Household, R/o. H.No.6-2-962, Nirmala School Lane, Khairtabad, Hyderabad, T.S.

Please take notice that the above named Decree-Holder has filed above E.P. against you and the Hon'ble Court directed you to appear before the Hon'ble Court to receive draft copy of Sale deed and raise objections if any on 27-02-2025 at 10:30 AM either in person or through an advocate. Otherwise, the matter will be heard and determined in your absence by the orders of the Hon'ble Court.

D. Manik Rao (Advocate)
Off: 18-8-434/3/31, Lalithabagh, Uppuguda, Hyderabad - 53
Phone No.9948181345

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT: VIKARABAD
O.S.No.726 OF 2022

Between:
1.Dodla Hari Koushik, Nell Hari Koushik, and another, ...Plaintiffs
And
Dodla Tukaram, Neli Tukaram and others. ...Defendants.

Defendant No.1
1.Dodla Tukaram Neli Tukaram S/o late Dodla Anthaiah@Neli Anthaiah, C/o B. Rukum Bhai, Aged about 42 years, Occ: Tailor cum cloth Business, R/o H.No. 5-13-21/22, New Lalbahadur Nagar, Gajularamaram Road, Jeedimetia, Quthubullapur Mandal, Medchal-Malkajgiri Distrcit PIN: 500055.
(and)
Dodla Tukaram, Neli Tukaram S/o late Dodla Anthalah, C/o Rachuri Nagamma, H.No. 7-122/1/2, Vinayaka Nagar, IDA Jeedimetle Road, Medchal- Malkajgiri District.

Please take notice that the above Original suit is filed against you and the same is posted to 28-02-2025 for your appearance. You may appear either in person or through an advocate before the sald court on the said date, failing which the matter will be decided ex-parte.

(BY HON'BLE COURT ORDER)
M/s V.Ravi Kumar
M.DANANJAYA
G.KRISHNA, ADVOCATES
#9-130, SECOND FLOOR, MBD COMPLEX, HMT NAGAR, NACHARAM, HYDERABAD-76
Ph. 9440965643.

IN THE COURT OF THE PRINCIPAL FAMILY COUR JUDGE: CITY CIVIL COURT: AT: SECUNDERABAD
F.C.O.P.No.118 of 2024

BETWEEN:
Gandagundi Sudheer. ...Petitioner
And
Gundagunda Vijayalaxmi. ...Respondent

To
Mrs.Gundagunda Vijayalaxmi, W/o.G.Sudheer, aged about 32yrs, Occ: Pvt. Service, R/o H.No.10-3-822, 46, MIGH, Karan Villa, Vijayanagar Colony, NMDC, Mehdipatnam, Hyd

Please take notice that the Petitioner had filed the F.C.O.P. for Dissolution of Marriage dated: 24-02-2008, against you (respondent) and the said case is posted to 27/02/2025 for your appearance before the Hon'ble Court. You are hereby directed to appear before the Hon'ble Court on 27/02/2025 at about 10.30 A.M either in person or through an Advocate. Failing which the matter will be decided in your absence as per Law.

(BY ORDER OF THE COURT)
S.Samuel Kiran Kumar, Advocate
H.No.12-8-280, Sangha Cottage, Allugadda Bavi, Mettuguda, Secunderabad – 500017
9849934245

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, AT MEDAK
O.S. No. 368 OF 2023

Between:
Smt. Aruna Bansal ...Petitioner/Plaintiff
And
Suresh Kumar Guptha & Others ...Respondents/Defendants

NOTICE

D1.- Suresh Kumar Gupta S/o. Hanuman Raj Gupta, Age; 53 Yrs., Occ: Business, R/o. Villa No. 97, Aparna Country, Miyapur X Road Hyderabad.
D2.- Joginipally Sharath Kumar S/o. Bhaskar Rao, Age: 45 years, Occ; business R/o. Plot No. 402, V Block, Prajay Apartment, Kompally, Medchal Malkajigiri District.

To Take notice that the plaintiff has filed the above Case for Declaration of Title and Consequential Injunction and Correction of Revenue Records against Defendants, and you are Defendant No.1 & 2in this case, the plaintiff filed a petition for substitute service of notices in the above case which is stand posted to 04-03-2025 for your appearance you are therefore required to appear before this Hon'ble Court on the day at 10.30 A.M. directed to appear either in persons or through Advocate without failed in case you are fail to appear on that day the matter will be decided Exparte.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
G. Laxman Kumar, Advocate,
H.No. 1-6-81/1/B, Back side of Sangam Theatre, J.N Road, Medak-502110.

IN THE COURT OF THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT MAHABUBNAGAR TELANGANA STATE
CC NO.77 OF 2024

Between :
P. Shashidhar S/o Parushavedi age 72 years Retired Employee R/o H.No.4-19/26 Bhageeratha Dream Villas, Beside RTO Office, Shadnagar - 509216 T.S. ....Complainant
AND
OLA Electric Technologies Pvt Ltd, H.No. 2-24-95/6/D, Plot No.06, Laxminarayana Colony, IDA, Uppal, Hyd - 500039.
Rep.By its Managing Director

Where as the complainant filed claim against you for non delivery of OLA Electric Scooter and other allegations. When the above case is coming up for your appearance in the above said case, The said case is posted for your appearance on 10-03-2025 take notice that you may appear in this court in person or by a pleader on said date i.e.on 10-03-2025 at 10.30 AM. Take notice that in default of your appearance case will be hereby and determined in your absence.

//BY ORDER OF THE HONORABLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION//
P.Shashidar
Shadnagar, Rangareddy Dist.
Cell : 9666345677

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE, R.R. DISTRICT. AT: L.B.NAGAR.
EA No. 15 of 2024 IN EP No. 652 of 2023 IN LGOP 761 of 2002

BETWEEN:
Mohd. Yousuf (Died per LR's) & others ...Petitioners/ DHrs/ Applicants No. 7 to18
AND
Abdul Ghani (Died per LR's) & others. ...Respondents/ Judgment Debtors.

NOTICE

To,
C.Hatish Kumar S/o.late C.Ashok Kumar,(R-28) aged about 40 years Occ: Business, R/o. H.No.7-6/1, Narsingi Village, Rajendranagar, Ranga Reddy District, T.S.

Please take notice that the above named petitioner/ Decree Holders represented by their GPA holder Sri Mohammed Ishaq S/o late Mohammed Yousuf, aged about 55 years, Occ: Business, R/o.34/2, Narsingi, Puppalguda S.O. Ranga Reddy, Telangana, has filed the above Execution petition. Though, summons were issued to you several times but all the times the summons were returned in such circumstances the Hon'ble court order for substitute service of publication and hence this notice. You are hereby directed to appear before the above court on 28/02/2025 at 10:30 AM in person or through advocate duly instructed and authorized failing which the matter will be heard and determine in your absence.

//BY ORDER OF THE COURT//
K.DAMODER, Advocate
Plot No. 17, Hanuman Nagar, New Bowenpally, Secunderabad, Telangana, Pin 500011
Mobile : 7893601970

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE, R.R. DISTRICT. AT: L.B.NAGAR.
EA No.18 of 2024 IN EP No.652 of 2023 IN LGOP 761 of 2002

BETWEEN:
Mohd.Yousuf (Died per LR's) & others ...Petitioners/ DHrs/ Applicants No. 7 to18
AND
Abdul Ghani (Died per LR's) & others. ...Respondents/ Judgment Debtors.

NOTICE

To,
Srikanth S/o.late.Narsing Rao, (R-33) aged about 40 years, Occ: Business, R/o.H.No.7-7, Narsingi Village, Rajendranagar, Ranga Reddy District, T.S.

Please take notice that the above named petitioner/ Decree Holders represented by their GPA holder Sri Mohammed Ishaq S/o late Mohammed Yousuf, aged about 55 years, Occ: Business, R/o. 34/2, Narsingi, Puppalguda S.O. Ranga Reddy, Telangana, has filed the above Execution petition. Though, summons were issued to you several times but all the times the summons were returned in such circumstances the Hon'ble court order for substitute service of publication and hence this notice. You are hereby directed to appear before the above court on 28/02/2025 at 10:30 AM in person or through advocate duly instructed and authorized failing which the matter will be heard and determine in your absence.

// BY ORDER OF THE COURT//
K.DAMODER, Advocate
Plot No. 17, Hanuman Nagar, New Bowenpally, Secunderabad, Telangana, Pin 500011
Mobile : 7893601970

IN THE COURT OF THE HON'BLE XXth JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.No.4730 OF 2024

Between:
Pilli Saritha & others ...Plaintiffs
AND
The Thasildar, Nampally & Others ...Defendants

To,
ALL CONCERNED

Whereas the above named Plaintiffs has instituted the above suit OS No. 4730/2024 for declaration to declare them as the legal heirs of deceased Late P.Santosh Yadav.

You the defendant No.2 in the above suit are hereby summoned to appear before the court in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 27th day of February, 2025 at 10.30 A.M, if you fall to appear before the court, the suit will be heard and determined your absence.

TAKE notice that in default of your appearance the suit will be heard and determined your absence.

(BY THE ORDER OF THE COURT)
Sd/-
G.Srinivas, Advocate
B-3, F-2, Gowlipura, Hyderabad Cell.8523055569

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O. S.NO.927 OF 2016

Between:
M/s.SHRIRAM CHITS PVT LTD. (Basheerbah) Branch ....PLAINTIFF
AND
G.Sandeep & OTHERS ...DEFENDANTS

TO
1.G.Sandeep, S/o G. Prakash, Occ: Team Member, Bank of America, Raheja, I.T Park, Hitech City, Hyderabad. ...JDR. NO. 1
4.S.Naresh, Occ: Team Member, Emp. Code No: 22272620, Bank of America, Raheja, I.T Park, Hitech City, Hyderabad. .....JDR. NO. 4

Whereas the Plaintiff filed the above Suit against you for recovery of a sum of Rs. 29,994/-The above Suit is posted to 20.02.2025. for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any At 10-30 A.M. on the above said date before the Hon'ble, Court, failing which the Suit will be heard And determined exparte.

(BY ORDER OF THE HON'BLE, COURT)
S.RAVI KANTH, Advocate
Hyderabad.
COUNSEL FOR THE DECREE

IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT : HYDERABAD
I.A.NO. 43 OF 2025 IN O.S.NO.2348 OF 1987

Between :
Nalli Chaitanya Sravanthi ....Petitioner/Defendant No.7
AND
N. Sridevi & Ors. ....Defendants/Respondents

1. N. Sridevi. (died leaving no LRs,) D/o. Late Suryanarayana, R/o.1-9-285/6/1, Part. Vidyanagar, Hydera bad.
2. N. Srinivas Rao, S/o. Late Surya narayana, Aged about 72 years, R/o. H.no.1-9-285/6/1, Vidya nagar, Hyderabad.
3. N. Varalaxmi (died per L.Rs. Defendant No.3-7)
4. N. Sugunamani, (died leaving no L.Rs). R/o. Khairtabad, Hyderabad (Exparte)
5. Raja Rajeshwari W/o. Niranjan Rao, aged about 54 years, R/o. 20-35/3, Venkatapuram, Alwal, Secun derabad.
6.N. Lavanya, W/o. Prahlad, aged about 40 years, Employee in APSED,R/o.13-80, Madhura nagar, Rangareddy District.
7. N. Soumya, W/o. Raji Reddy, Aged about : 40 years, Household, R/o. 1-9-285/6/1, Vidyanagar, Hyde rabad.
8.B. Niranjan, S/o. not to the petitioner, Aged about 83 years, R/o. 20-35/3, Venkatapuram, Alwal, R.R. District.
9. B. Ramesh Kumar, S/o. B. Niranjan Rao, Aged about 65 years, Plot No.100, Ayodhya Nagar, Sainikpuri, Secunderabad.
10.B. Kishore Kumar, S/o. B. Niran jan Rao, aged about 57 years, Govt Service, R/o.20-236, Venkata puram, Alwal, Rangareddy District.

The Petitioner/Defendant No.7 filed the above proceedings in I.A.No.43/2015 in O.S.No.2348 OF 1987 on the file of the Hon'ble VI Junior Civil Judge, City Civil Court, Hyderabad. The Hon'ble Court ordered notice by publication. You all, the Respondents 1 to 10 in the above mentioned case are required to take notice that the above matter stands posted on 24-02.2025 before the Hon'ble VI Junior Civil Judge, City Civil Court. You are required to appear either in person or through an advocate on the above mentioned date at 10.30 AM; else the Hon'ble court will proceed with exparte in your absence.

//BY THE ORDER OF THE COURT//
M/s. Avadhani & Associates,
K. Vijaya Bhasker Reddy
V. Soubhagya Valli
Advocates
Flat No.102 (G2), 2nd Floor, Reliance Krishna Apartments, Hill Fort Road, Adarsh Nagar, Hyderabad - 500004
Cell : +91 8074268036

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
I.A.No.568 of 2024 IN I.A.No.272 OF 2023 IN O.S.No.666 of 2022

Between:
Vemulapalli Srinivasulu. ...Petitioner/Plaintiff
AND
S.Pavan Kumar Jain & others. ...Respondent/Defendants

Himabind Kalapana, D/o. Suryaprakash Rao Kalapana, R/o. H.No.6-3-787/115, Flat No.115, Royal Pavilion, Ameerpet, Hyderabad.

Notice is hereby issued pursuant to the order of the Hon'ble IX Additional District Judge, Ranga Reddy District at L.B. Nagar in O.S. No.666 of 2022 filed Vemulapalli Srinivasulu against S.Pavan Kumar Jain and others posted on 24-03-2025 for your appearance at 10-30 a.m., on failure to appear before the court the matter will be decided by the Hon'ble court as per Law.

(BY THE ORDER OF THE COURT)
RAMAKRISHNA K.
E. KURUMURTHY
#Off: 73, GA-I, SBII Colony, Saidabad, Hyderabad-500060
Cell No. 9642460505

PROCLAMATION OF SALE AUCTION NOTICE
IN THE COURT OF HON'BLE XVII ADDL. SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD.
E.P.No.47 of 2022 In O.S. No.1375 of 2019

Between
Pokala Laxmi Narayana, S/o Late P. Veeraiah, Age 54 years, Occ: Business, R/o H.No. 14-2-96/1, Gyan Bagh Colony, Chandanwadi, Hyderabad. ...Decree Holder
And
1.G. Rajeshwar Rao (died) as per LR
1.G.Manjula, W/o LateG.Rajeshwar Rao, Age 45 years, Occ: Housewife, R/o H. No. 16-11-23/39/1, Moosaram Bagh, Malakpet, Hyderabad. ...Judgement Debtors

The General Public is hereby informed that the DHR/Plaintiff has filed the above E.P. No.47 of 2022 for recovery of Rs.16,46,228/- (Rupees Sixteen Lakhs Forty-Six Thousand Two Hundred Twenty-Eight Only). As per orders of the Hon'ble Court in the above E.P. the auction of the immovable schedule property will be conducted in the city civil court Dewandevdi at Hyderabad premises on 04.04.2025 at 02.30. PM. and the basic value of the schedule property is Rs. 16,46,228/-. All the persons interested can participate in the public auction on 04.04.2025 conducted in the city civil court Dewandevdi at Hyderabad premises. Kindly meet the central Nazarath or DHR/plaintiff Counsel to know about the sale conditions.

SCHEDULE OF PROPERTY

All that property bearing municipal No.2-2-644/7/A, admeasuring 66.66 sq. yards or equivalent to 55.73 sq. meters situated at Bagh Amberpet, Hyderabad, Telangana State and bounded by
North : H. No. 2-2-644/7
South : Neighbour's Property
East : 20' wide Road
West : Neighbour's Property

(B. Swarna Latha) Advocate
1-9-181, Ramnagar, Hyderabad-500020
Cell: 9182890832

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT BHONGIR
O.S.NO. 107 OF 2018

BETWEEN:-
Dypa Rajamohan Reddy ...Plaintiffs
AND
Banda @ Dyapa Yadagiri Reddy & others ...Defendants

TO
1.MRS. Km Sangeetha w/o Bleesington Age 53years, Occu. Emplayee
2.MRS.Blessington S/o k. Asheervadam Age 58 years, Occu. Govt Employee Both are R/o H.NO 10-1-834 AC Gaurds Hyderbad.
3. Ms Swarnakumari D/o Prasad Rao pagolu Age 54 years, Occu. Govt employee R/o H.NO. 12 1st Street Rajaji Nagar Villivakkam Chennai
4. Ms lam wilma Samhita Samuel D/o L-S-Vk Wilson Age: 50 Years Occu Employee
5. Mr. lam winston sagar Samuel S/o Mr. LSVK wilson Age 25 years Occu Student Both are R/o H.NO. 6-3-1216/39 plot No: 39 methodist Colony Begumpet Hydrabad.

NOTICE

Take notice that the plaintiff filed above suit for Partition and separate possession against them further the case is posted On 17.2.2025 (Monday) for their apperance before the Hon'ble court If they are not appeared elther in persons or the Through their Advocate on the said day I.e on 17-2-2025 at 10:30 Am before the Hon'ble court they will be set exparte and the matter will be decide by the Hon'ble court.

(BY ORDER OF THE HON'BLE COURT)
MATTA VENKATESWARLU
AKULA MALLESHAM
ADVOCATES
BHONGIR
Place: Bhongir
Date: 14/2/2025

జాగృతి నాయకురాలిని పరామర్శించిన కవిత



నవతెలంగాణ-మీర్‌పేట్

క్యాన్సర్‌తో బాధపడుతున్న జాగృతి నాయకురాలిని ఎమ్మెల్సీ కవిత శుక్రవారం పరామర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా జాగృతి అధ్యక్షురాలు మిర్యాల పావని కొంతకాలంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంతి హిల్స్‌లో నివాసం ఉంటున్నారు. కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పావనిని పరామర్శించారు. తర్వాత పావని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కవిత వెంట మీర్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జమాల్‌పూర్ సునీత బాల్ రాజ్, మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జటావత్ శ్రీను నాయక్, మాజీ కార్పొరేటర్ దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, నాయకులు తదితరులు ఉన్నారు.

మధుయాష్కీ గౌడ్‌ను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి మధు యాష్కీ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపన అధ్యక్షుడు శంకర్ నాయక్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ నాయక్, స్టేట్ కన్వీనర్ రాధాబాయి, శుక్ర నాయక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



నవతెలంగాణ -ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముద్దగోని రాంమోహన్ గౌడ్ కోరారు. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మినిస్టర్ క్వార్టర్స్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో టీజీఎస్ఆర్టీసీ నుండి ఉద్యోగ విరమణ చేసిన వారు సుమారు32,000 మంది ఉన్నారని తెలిపారు. వీరిలో చాలామంది పేద కుటుంబాలకు చెందినవారు ఉన్నారని చెప్పారు. పెన్షన్ లేని కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసరా పెన్షన్-ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. తెల్ల రేషన్ కార్డులను అర్హులైన విశ్రాంత ఉద్యోగులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. టీఎస్ఆర్‌టీసీ సూపర్ లగ్జరీ బస్సులలో ఉద్యోగుల భార్యా భర్తలకు తెలంగాణ వ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగి మరణించిన వెంటనే నామినీకి 30,000 రూపాయలు వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం కోసం స్థలం కేటాయించాలన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించినట్టు పేర్కొన్నారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. మిగతా సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. వినతి అందజేసిన వారిలో గడ్డి అన్నారం మార్కెట్ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, రాష్ట్ర రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు బివి కోటయ్య, ప్రధాన కార్యదర్శి యస్.బుచ్చిరెడ్డి, కార్యదర్శులు బి.రామచంద్ర గౌడ్, బియస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో
కాలనీల అభివృద్ధి అభినందనీయం



- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

నవాతెలంగాణ-తుర్కయంజాల్

సొంత నిధులతో కాలనీలను అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ 13వ వార్డులోని స్నేహపురి కాలనీ ముఖ ద్వారా నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ పాలకవర్గం అన్ని వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసిందని వెల్లడించారు. మున్సిపాలిటీ అంతటా యూజీడీ, సీసీ రోడ్లు పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాల న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, హరిత, సీనియర్ నాయ కులు బొక్క రవీందర్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, బీజేపీ నాయకులు కొంద్రు పురుషోత్తం, కాలనీ అధ్యక్షుడు జి.రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్.కిషన్‌సింగ్, చీఫ్ కోఆర్డినేటర్ భాస్కర్‌చారి, ఉపాధ్యక్షులు టి.బ్రహ్మయ్య కె.రాజ్‌కుమార్, ఎ.గౌరీశంకర్, జాయింట్ సెక్రటరీలు పి.తిరుపతయ్య, కె.అచ్యుతరెడ్డి, ట్రెజరర్ మల్లేశం, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన వద్దు..



- అక్కంపల్లి ఘటనపై జలమండలి వివరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

నల్గొండ జిల్లాలోని పీఏ పల్లి మండలం పరిధిలోని అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్‌లో చనిపోయిన కోళ్లను వేసినట్టు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. దీనిపై జలమండలి స్పందించింది. శనివారం ఉదయం రిజర్వాయర్‌లో మృతిచెందిన కోళ్లను స్థానికులు గుర్తించి వివిధ ప్రభుత్వ విభాగాలకు సమాచారం అందించడంతో జిల్లా యంత్రాంగంతో పాటు పోలీసు, రెవెన్యూ, జలమండలి అధికారులు అప్రమత్తమై స్థలాన్ని పరిశీలించారు. జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ టెస్టింగ్ వింగ్ (క్యూఏటీ) అధికారులతో పాటు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం), థర్డ్ పార్టీ లూసిడ్ సంస్థ కోదండపూర్ నీటి శుద్ధి కేంద్రాలను సందర్శించి నీటి నమూనాలను సేకరించారు. ప్రాథమికంగా ఎలాంటి అవశేషాలు గుర్తించలేదని తెలిపారు. ఈ ఘటనపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఐఎస్ ప్రమాణాలతో మూడంచెల క్లోరిన్ ప్రక్రియ ద్వారా నీటి సరఫరా జరుగుతుందని వివరించారు. వచ్చే వారం రోజుల పాటు.. ప్రతి గంటకూ నీటి ప్రమాణాలను పరీక్షిస్తామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెల్లడించారు. నీటి సరఫరాలో జలమండలి ఇప్పటికే మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియ పద్ధతిని అవలంబిస్తుందని ఆయన తెలిపారు. మొదటి దశలో నీటి శుద్ధి కేంద్రాల (డబ్ల్యూటీపీ) వద్ద, రెండో దశలో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల (ఎంబీఆర్) వద్ద, చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో పాటు ప్రజలకు సరఫరా అవుతున్న నీటిలో కచ్చితంగా 0.5 పీపీఎం క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు వివరించారు. నగర ప్రజలకు శుద్ధమైన నీరు అందించేందుకు ఇండియన్ స్టాండర్డ్ (ఐఎస్ - 10500-2012) ప్రమాణాల్ని పాటిస్తూ.. శాస్త్రీయంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలనూ తీసుకుంటామని చెప్పారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

'రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం'



నవతెలంగాణ-తుర్కయంజాల్

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, రైతు సంక్షేమానికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కోహెడలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గోడౌన్లను ఆయన ప్రారంభించారు. అనంతరం టెస్కాబ్ వైస్ చైర్మెన్, డీసీసీబీ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల ఋణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని కొనియాడారు. రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కోహెడలో ప్రపంచ స్థాయి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ రాబోతోందని అన్నారు. ఇప్పటికే సేకరించిన 175 ఎకరాల స్థలంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయబోతున్నారని వెల్లడించారు. దీనికి అదనంగా మరింత భూమిని సేకరించి, సుమారు రూ.4వేల కోట్లతో మార్కెట్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.

అలాగే రైతు సేవా సహకార సంఘాలు రైతన్నలకు వెన్నుదన్నుగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని, లాభసాటిగా మారాలని సూచించారు. తుర్కయంజాల్ ఎఫ్ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన గోడౌన్లను వ్యాపార కోణంలోనే చూడొద్దని సూచించారు. రైతులకు ఉచితంగా ధాన్యం, ఇతరత్రా నిల్వ చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. లాభాల్లో నడుస్తున్న సహకార సంఘాలు ఆయా గ్రామాల పరిధిలో సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని అన్నారు. రైతులను ఆదుకోవడమే కాకుండా, శిథిలావస్థకు చేరుకున్న స్కూల్ భవనాలకు రంగులు వేయించడం, ఫర్నిచర్ లాంటి వస్తువులు సమకూర్చాలన్నారు. తర్వాత కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ కరోనా సమయంలో ఎఫ్ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో స్కూళ్లకు టీవీలు సమకూర్చామని, త్వరలోనే స్కూళ్లకు మరమ్మతులు చేయించే పనికి శ్రీకారం చుడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మెన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, శీలం లక్ష్మమ్మ, చెక్క లక్ష్మమ్మ కొంద్రు స్వప్న శ్రీనివాస్, చాపల యాదగిరి, సామ సంజీవరెడ్డి, సామ సత్యనారాయణరెడ్డి, జిట్టా భార్గవి, కుతాడి నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, కొశికె ఐలయ్య, బొక్క రవీందర్‌రెడ్డి, కరాడి శ్రీలత, సామ భీంరెడ్డి, కొంతం వెంకటరెడ్డి (జానీ), సామ కిట్టు, బీజేపీ నాయకులు కందాల బలదేవరెడ్డి, ఎలిమినేటి నర్సింహారెడ్డి, బ్యాంకు సీఈవో వై.రాందాస్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కేంద్రం నుంచి వచ్చే వివరాలు తెలియజేయండి



- అసిస్టెంట్ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కేంద్ర ప్రభుత్వం నుండి మున్సిపల్ కార్పొరేషన్‌కు వచ్చే వివరాలను తెలియజేయాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు రాళ్ళగుడం రామకృష్ణా రెడ్డి, మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డిలు కోరారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ శ్యాం సుందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 2018వ సంవత్సరం నుండి 31 జనవరి 2025 సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అమృత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్, స్మార్ట్ సిటీ మిషన్స్ ద్వారా విడుదలైనటువంటి నిధులు, పూర్తయిన పనుల, మిగిలిపోయిన పనుల వివరాలను తెలియజేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లా వ్యాప్తంగా అమలు అయ్యే విధంగా దిశా కమిటీ చైర్మెన్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిలు ప్రత్యేక దృష్టి సారించారని రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజీ శ్రీనివాస్ అన్నారు. ముందుగా మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, జీహెచ్ఎంసీ డివిజన్‌లలో పర్యటిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వివిధ డివిజన్ల పరిధిలో పర్యటించినట్టు పేర్కొన్నారు.

మెరుగైన సేవలతోనే తగిన గుర్తింపు

- ఎల్బీనగర్ డీసీపీ సీహెచ్ ప్రవీణ్ కుమార్





నవతెలంగాణ- నాగోల్

ఖాతాదారులకు ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవలందిస్తూ, వారికి చేరువలో ఉన్న బ్యాంకులకు తగిన గుర్తింపు ఉంటుందని ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీహెచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫెడరల్ బ్యాంక్ నాగోల్ బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని శుక్రవారం బ్యాంక్ జోనల్ హెడ్ బి.దిలీప్తోతో కలిసి డీసీపీ ప్రవీణ్ కుమార్, లోటస్పాప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ల్యాండ్ మార్క్ గ్రూప్ ఇండియా సీఎండీ పల్లె రవీందర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎల్బీనగర్, నాగోల్ పరిసర ప్రాంతాల్లోని ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు వారికి చేరువలో ఫెడరల్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాలిని వారియర్, రీజినల్ హెడ్ చార్లీ దేవస్య బ్రాంచ్ హెడ్, మేనేజర్ గోవిరెడ్డి సునీత, సిబ్బంది పాల్గొన్నారు.



సొంత నిధులతో చిలుక ఉపేందర్ రెడ్డి బోరు వేయించారు. అల్కాపురి కాలనీలోని పార్క్‌లో వాచ్ మేన్ బిల్డింగ్‌కు స్లాబ్ నిర్మాణానికి తోడ్పడాలని కాలనీ సంక్షేమ సంఘం వారు విజ్ఞప్తి చేయగా తక్షణమే స్పందించి స్లాబ్ నిర్మాణానికి సహకరించారు. ఇట్లా చెప్పుకుంటూ పోతే చిలుక ఉపేందర్ రెడ్డి ప్రతి నిత్యం డివిజన్‌లో ఎవరికో ఒకరికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహాయపడుతున్నారు.

అదే విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సైతం భక్తులకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. ఇటీవల జరిగిన జ్ఞాన సరస్వతి దేవాలయ పుష్కర కుంభాభిషేక మహోత్సవాల సందర్భంగా భక్తులకు ఐదు రోజుల పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రీన్ హిల్స్ కాలనీ శ్రీ సమర్థ సద్గురు సాయిబాబా

తీసుకు వస్తే సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మౌలిక సదుపాయాలు అయిన తాగునీరు, రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ విస్తరణ వీధి దీపాలు ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ పార్క్‌ల అభివృద్ధి విషయంలో అటు అధికారులు ఇటు ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నేతల దృష్టికి తీసుకుపోతున్నారు. క్షేత్ర స్థాయిలో పని చేసే పారిశుద్ధ్య సిబ్బంది ఇతర విభాగాలలో పని చేసే సిబ్బందికి పండుగలు బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా దుస్తులు పంపిణీ చేస్తూంటారు. డివిజన్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు విద్యా సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి ఫీజులు తగ్గించడానికి ప్రయత్నం చేస్తుంటారు. అదే విధంగా ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఎంతోమందికి వైద్య సేవల విషయంలో పేషెంట్లకు

ఆపదలో.. అండగా నేనుంటా..



రాజకీయాలకతీతంగా చిలుక ఉపేందర్ రెడ్డిని ఆదరిస్తున్న ప్రజలు



నవతెలంగాణ - దిల్ సుఖ్ నగర్

మానవ సేవే మాధవ సేవగా ముందుకు వస్తున్న యువనేత, ప్రజా సేవకులు చిలుక ఉపేందర్ రెడ్డిని ఆర్కేపురం డివిజన్‌లో రాజకీయాలకు అతీతంగా స్థానికులు ఆదరిస్తున్నారు. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన యువ క్రీడాకారిణి చందనకు రూ.25 వేల ఆర్థిక సహాయం చేశారు. దీంతో చందన జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చూపడానికి ఉపేందర్ రెడ్డి చేసిన ఆర్థిక సహాయం దోహదపడింది. హర్యానా రాష్ట్రంలో జరుగనున్న క్రికెట్ పోటీకి చందన ఇటీవలనే ఎంపిక అయింది. వికలాంగులకు ట్రై సైకిళ్లు, మానసిక వికలాంగులకు మనోధైర్యం కోసం ఇరవై ఐదు వేల ఆర్థిక సహాయం చేస్తు ఆపదలో ఉన్న వారికి చిలుక ఉపేందర్ రెడ్డి ఆపద్బాంధవుడు అవుతున్నారు. హరిపురి కాలనీ మహిళా భవన్‌కు నీటి సౌకర్యం లేదని మహిళలు కోరగా వెంటనే

మందిరానికి సింహాసనాన్ని అందజేశారు. గణేష్ ఉత్సవాల, దేవి నవరాత్రుల సందర్భంగా విగ్రహాలకు విరాళాలు ఇస్తూ యువతకు అండగా ఉంటున్నారు చిలుక ఉపేందర్ రెడ్డి. కుల మత వర్గాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంటూ ఆయా సందర్భాల్లో వచ్చే పండుగలు పర్వదినాలలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకారాన్ని అందిస్తున్నారు. రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైన ఆర్కేపురం డివిజన్‌లో మూడు ప్రధాన పార్టీలు కీలకంగా ఉన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ డివిజన్‌లో ప్రధాన రాజకీయ పక్షాలుగా కొనసాగుతున్నాయి. విద్యావంతులు, మధ్యతరగతి, పేదలు విభిన్న రకాల ప్రజలు ఉన్న ఆర్కేపురం డివిజన్‌లో ఎన్టీఆర్ నగర్ వంటి బస్తీ ఉన్నది. ఎన్టీఆర్ నగర్ లాంటి బస్తీ ప్రాంతంతో పాటు అభివృద్ధి చెందిన ఆధునిక కాలనీలుగా కూడా డివిజన్‌లో ఉండటం విశేషం. టెలిఫోన్ కాలనీ, ఇందిరా నగర్, సౌభాగ్య పురం, శ్రీ రామ కృష్ణ పురం, అల్కా పురి కాలనీ, యాదవ్ నగర్, హరి పురి కాలనీ, సరోజినీ



నగర్, వాసవీ కాలనీ, మార్గదర్శి కాలనీ, గ్రీన్ హిల్స్ కాలనీ, ద్వారక నగర్, కృష్ణ నగర్, చిత్రా లేవుట్ కాలనీ తదితర కాలనీలు ఆధునికకరంగా ఉంటూ కీలకంగా ఉన్నాయి. ఎన్టీఆర్ నగర్‌లో మైనారిటీలు, గిరిజనులు, దళితులు బహుజనులు అధిక సంఖ్యలో ఉన్నారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను ఉపేందర్ రెడ్డి దృష్టికి

బిల్లుల తగ్గింపు విషయంలో జోక్యం చేసుకొని సహకరిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో కూడా అర్హులైన పేదలకు అండగా ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో కూడా అర్హులైన వారికి ఆయా పథకాల లబ్ధి చేకూర్చేవిధంగా సహకరిస్తున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కారణంగా ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నేతలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో యువ నేతగా కొనసాగుతున్న ఉపేందర్ రెడ్డికి అన్ని పార్టీలకు చెందిన నేతలతో కలిసి సమస్యల సాధన, అభివృద్ధి విషయంలో సమన్వయంతో ముందుకు పోతున్నారు. ఆర్కేపురం డివిజన్‌లో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వద్దకు వచ్చిన సమస్యలపై నిత్యం స్పందిస్తున్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, పీసీసీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డిల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి డివిజన్‌కు అధిక నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తున్నారు. యువనేత చిలుక ఉపేందర్ రెడ్డి సతీమణి మధుర ఉపేందర్ రెడ్డి కూడా రాజకీయ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్నారు. ముఖ్యంగా మహిళా సంఘాలు, సంస్థలతో వారు కలివిడిగా ఉంటూ మహిళల వ్యక్తిగత సమస్యలపై స్పందిస్తున్నారు. అదే విధంగా మహిళా సంఘాలు పురోగతికి తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. ఆర్కేపురం డివిజన్‌లో మహిళా సంఘాలు కూడా చాలా చైతన్యవంతంగా ఉంటాయి. దీంతో మధుర ఉపేందర్ రెడ్డిని మహిళా సంఘాలు నిర్వహించే కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నారు. ఆపదలో ఉన్న అంటే అండగా నేనున్నాను అంటూ చిలుక మధుర ఉపేందర్ రెడ్డి డివిజన్ ప్రజలు తమ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా చూసుకుంటున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ సాధ్యమైనంత వరకు సామాజిక సేవా కార్యక్రమాల్లో చిలుక మధుర ఉపేందర్ రెడ్డి భాగస్వామ్యం అవుతున్నారు.

ఈఎస్‌సీఐలో విజయవంతంగా
పూర్తైన జాతీయ శిక్షణ కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో టెక్నాలజీ రిస్క్ మేనేజ్‌మెంట్‌పై జాతీయ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల కోసం టెక్నాలజీ రిస్క్ మేనేజ్‌మెంట్‌పై ఇఎస్‌సీఐలో రెండు వారాల జాతీయ శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల 3 నుంచి 14వరకు నిర్వహించారు. చివరిరోజు శుక్రవారం ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖకు చెందిన శాస్త్ర సాంకేతిక విభాగం (డీఎస్‌టీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఇఎస్‌సీఐ డైరెక్టర్ డా. జి. రామేశ్వర్ మాట్లాడారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా భవిష్యత్తులో కూడా శాస్త్రవేత్తలు మరియు సాంకేతిక నిపుణుల అభివృద్ధికి తోడ్పడే అగ్రశ్రేణి శిక్షణా కార్యక్రమాలను అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం ఇఎస్‌సీఐ ఎఫ్‌డీపీ సేల్ హెడ్ అండ్ నోడల్ ఆఫీసర్ కిషోర్‌తోపాటు 12మంది నిపుణులు, 3 సాంకేతిక, 2 సామాజిక నిపుణులు పాల్గొన్నారు. ఇంజినీర్ బీ. మోహన్ కృతజ్ఞతాభివందన ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిభాగులు శిక్షణా తరగతులు, నిపుణుల ఇన్‌పుట్స్, ఫీల్డ్ విజిట్స్, వసతి, భోజన ఏర్పాట్లను ఎంతో మెరుగ్గా ఉన్నాయని ప్రశంసించారు.

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

- కమిషనర్ బి.వెంకట్రామ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న పహాడి షరీఫ్‌లో షర్ఫోద్దీన్ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కానున్న సందర్భంగా శానిటేషన్ సిబ్బందితో శుక్రవారం ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అదే విధంగా అన్ని వార్డుల్లో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకుంటే కాలనీల ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రతి రోజు మున్సిపల్ నుండి చెత్త సేకరించడం కోసం ప్రతి ఇంటి ముందుకు ఆటో వస్తుందన్నారు. కాలనీ వాసులు తడి, పొడి చెత్తను వేరు చేసి ఆటోలో వేయాలని సూచించారు. కాలనీ వాసులు ఎవ్వరు కూడా రోడ్లకు ఇరువైపులా చెత్తను వేయకూడదన్నారు. రోడ్లపై చెత్తను వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ప్రతి వార్డుల్లో చెత్త తొలగించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ అధికారి ఎం.శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనలో చాలా మందికి ప్రేమ అనగానే యువత మాత్రమే కనిపిస్తారు. కానీ ప్రేమ అనేది ఎవరిపైనైనా ఎప్పుడైనా కలిగే ఒక స్వచ్ఛమైన అనుభూతి. దాన్ని మాటల్లో వర్ణించలేము. ప్రేమ అంటే కేవలం శారీరక ఆకర్షణ మాత్రమే అనుకుంటే పొరపాటు. ప్రేమకు భిన్నమైన రూపాలుంటాయి. భార్యాభర్తల ప్రేమ, స్నేహితుల మధ్య వుండే ప్రేమ, తల్లిదండ్రులు, అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు వీరి మధ్య కూడా ప్రేమ వుంటుంది. కానీ మనలో చాలా మంది నేటి సమాజంలో కూడా ప్రేమ అంటే అదేదో చేయకూడనిది అనే భావనతో ఉన్నారు. అన్ని ప్రేమలు ఒక్కటి కావు. ఒక వ్యక్తి ఇంకో వ్యక్తిపై చూపించే ప్రేమ రకరకలుగా ఉంటుంది. వారు చూపించే ప్రేమను బట్టే మనం వారి మధ్య వుండే బంధాన్ని అంచనా వేస్తాము. కానీ ఆ ప్రేమను పొరపాటుగా అర్థం చేసుకుంటే మాత్రం చాలా ఇబ్బందులు వస్తాయి. ఎలాంటి ఇబ్బంది? అవి ఏమిటి..? అనేది ఈ వారం ఐద్వా అదాలత్‌లో చదువుదాం...

జిడ్డు పోవాలంటే..

వంట సమయంలో గోడపై గానీ, స్టౌపై, అలాగే కిచెన్‌లో ఇతర ప్రాంతాలపై నూనె మరకలు, ఇతర మరకలు అవుతుంటాయి. వెంటనే శుభ్రం చేయకపోతే జిడ్డు మరకలు మరింత పేరుకుపోతాయి. అయితే ఇలాంటి నూనె మరకలతో కూడిన జిడ్డును పోగొట్టేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఇలాంటి మరకలను సులభంగా పోగొట్టే కొన్ని చిట్కాలను చూద్దాం..

వంటగది గోడపై నూనె మరకలు



ఉంటే ఉప్పు నీటితో కడిగితే మరకలు త్వరగా పోతాయి.

కిచెన్ వాల్ మరకలను శుభ్రం చేయడానికి బేకింగ్ సోడా సహాయపడుతుంది. బేకింగ్ సోడాతో శుభ్రపరచడం వల్ల జిడ్డు మరకలు తొలగిపోతాయి.

తెల్లటి టూత్‌పేస్ట్‌ను ఉపయోగించి మరకలను తొలగించడం సులభం. టూత్‌పేస్ట్‌ని ఆయిల్ స్టెయిన్ ఉన్న ప్రదేశంలో అప్లై చేసి ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఆ తర్వాత రుద్ది కడిగేస్తే మరకలు పోతాయి.

నిమ్మ, వెనిగర్ కలిపిన మిశ్రమాన్ని గోరువెచ్చని నీళ్లలో వేసి ఈ నీళ్లతో శుభ్రంగా కడిగేస్తే మరక పోయి మెరుస్తుంది.

లిక్విడ్ డిష్ వాష్‌ను గోడపై స్ప్రే చేసి ఒక గంట పాటు వదిలివేయండి. ఆ తర్వాత గుడ్డపై డిష్ వాష్ వేసి తుడిస్తే మరకలన్నీ పోతాయి.

ప్రేమకు రూపాలెన్నో..!

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

పార్వతికి దాదాపుగా 52 ఏండ్లు ఉంటాయి. ఉద్యోగం చేసి వాలెంటరీ రిటైర్‌మెంట్ తీసుకుంది. భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పాపకు పెండ్లి జరిగి అమెరికాలో ఉంటుంది. ఆమెకు ఇద్దరు పిల్లలు. రెండు మూడేండ్లకు ఒకసారి ఇండియాకు వస్తుంటుంది. రెండో పాప ఉద్యోగం చేస్తుంది. ఉదయం వెళ్లి సాయంత్రం ఇంటికి వస్తుంది. ఇంట్లో గడిపేందుకు ఎక్కువ సమయం ఉండదు. ఎప్పుడైనా సమయం దొరికితే పార్వతితో కొద్దిసేపు గడుపుతుంది. అది ఎప్పుడో ఆరు నెలలకు, ఏడాదికి ఒక్కసారి. ఆమె ఉద్యోగరీత్యా కొంచెం బిజీగా ఉంటుంది. కాబట్టి ఆమెను తప్పుబట్టేందుకు అవకాశం లేదు. పెండ్లి చేసుకో అంటే 'నాకు పెండ్లి చేసుకునే సమయం లేదు. ఇంట్లో ఉన్న మీకే సమయం కేటాయించలేక పోతున్నాను. అలాంటిది పెండ్లి చేసుకుంటే ఇక్కడ మీరు అర్థం చేసుకున్నట్టుగా అత్తగారింట్లో ఉండదు కదా! పెండ్లి అయితే భర్తకు, అత్తమామలకు, వారి కుటుంబ సభ్యులకు కచ్చితంగా ప్రతి రోజూ నేను సమయం కేటాయించాలి. ప్రస్తుతం నా దగ్గర అంత సమయం లేదు. ఇంకా రెండేండ్లు అయితే అప్పుడు నేను ఫ్రీ అవుతాను. ఆ తర్వాత పెండ్లి గురించి ఆలోచిస్తాను' అంటుంది.

ఇకపోతే భర్త సుదర్శన్. ఆయన పార్వతి కంటే మూడేండ్లు పెద్దవాడు. ప్రస్తుతం ఆయన ఉద్యోగం చేస్తున్నారు. ఇంకో ఐదేండ్లలో రిటైర్ అవుతారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ ఇంట్లో పార్వతితో మాట్లాడేవారు ఎవరూ లేరు. భర్త సుదర్శన్ కూడా ఉదయం వెళితే రాత్రికి వస్తారు. వచ్చిన తర్వాత కూడా ఆమెతో కొంచెం సేపు మాట్లాడాలి అనే ఆలోచనే అతనిలో ఉండదు. ఈ వాతావరణంలో పార్వతికి జీవితంపై ఆశ అనేదే లేకుండా పోయింది.

'అసలు నాకు నా జీవితం నుండి ఏమి కావాలి? నేను ఎవరి కోసం జీవిస్తున్నాను?' అనే ఆలోచన మొదలు అయ్యింది. తీవ్రమైన నిరాశ, నిస్సహాయత ఆమెలో మొదలైంది. ఎవరితో కలిసేది కాదు. వాళ్ల చుట్టుపక్కల వారు కూడా ఒకరితో ఒకరు కలిసి సరదాగా మాట్లాడుకోరు. 'నేను ఇలాగే వుంటే తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లే అవకాశం వుంది' అనుకొని 'ఎలాగైనా నాకు నేను ఏదో ఒక వ్యాపకం పెట్టుకుంటే కొంత సమయం అక్కడ వెళ్లిపోతుంది. నలుగురితో కలిసినట్టుగా కూడా ఉంటుంది' అనుకొని పెయింటింగ్ నేర్చుకోవడానికి వెళ్లింది. అక్కడ అందరూ ఆమె కన్న చాలా చిన్న వారు ఉన్నారు. మొదట్లో 'పిల్లల మధ్య నేను ఎలా నేర్చుకోవాలి' అనుకుంది. కానీ 'నేర్చుకోవడానికి వయసుతో సంబంధం ఏమిటి మాకు వచ్చింది మేము నేర్పిస్తాము. అలాగే మీకు వచ్చింది మీరు మాకు నేర్పించండి' అంటూ ఆ గుంపులో నుండి రమేష్ మాటలు వినిపించాయి ఆమెకు. ఇదేదో బాగుంది అనుకొని ప్రతి రోజూ వెళ్లడం ప్రారంభించింది. ఆమెకు రమేష్‌తో మాట్లాడడం, అతనితో సమయం గడపడం బాగా నచ్చింది. అది ఒక అలవాటుగా మారింది. నెమ్మదిగా ఆమెలో మార్పు మొదలయింది.

పార్వతిలో వచ్చిన మార్పును చూసి భర్తకు అనుమానం కలిగింది. ఎప్పుడూ లేనిది ఈమెలో ఇంత మార్పు ఎలా వచ్చింది అని ఆమెను తిట్టడం మొదలుపెట్టాడు. కానీ పార్వతికి విషయం అర్థం కాలేదు. ఒక రోజు ఆమె పెయింటింగ్ నేర్చుకునే దగ్గరకు వెళ్ళి అక్కడి వారినందరిని తిట్టడం, దూషించడం లాంటివి చేశాడు. పార్వతికి చాలా బాధ అనిపించింది. అది సరిపోదు అన్నట్టు పార్వతికి విడాకులు ఇవ్వడానికి నోటీసు కూడా పంపించాడు. అది తీసుకొని ఆమె ఐద్వా అదాలత్‌కు వచ్చింది.



మేము సుదర్శన్‌ను ఆఫీసుకు పిలిచి 'ఈ వయసులో విడాకులు ఎందుకు తీసుకోవాలనుకుంటున్నారు' అని అడిగితే 'ఈమె ఈ వయసులో వేరే వ్యక్తితో సంబంధం పెట్టుకుంది. లేకపోతే ఎందుకు ఇంత సంతోషంగా ఉంటుంది. నాతో గడిపిన ఇన్నేండ్లలో ఎప్పుడూ ఇంత ఆనందంగా లేదు. అప్పుడు ఎప్పుడో మాకు పెండ్లి అయిన కొత్తలో కనిపించిన ఆనందం ఇప్పుడు ఆమెలో కనిపిస్తుంది. కాబట్టి నాకు ఆమెపై అనుమానం వచ్చింది. అందుకే నోటీసు పంపించాను' అన్నాడు.

'ఇద్దరూ ఒకే ఇంట్లో ఉంటున్నారు కదా! నువ్వెందుకు ఇంత సంతోషంగా ఉంటున్నావు అని ఆమెనే మీరు నేరుగా అడగాల్సింది. అలా కాకుండా ఈ వయసులో అనుమానించడమే కాకుండా విడాకుల నోటీసు పంపించారు. పార్వతి మధ్యలో కలగజేసుకొని 'నేను పెయింటింగ్ నేర్చుకునే దగ్గర అందరూ చిన్న పిల్లలే మేడం. వాళ్లతో సమయం గడుపుతుంటే నాకు చాలా సంతోషంగా వుంది. మాకు పెయింటింగ్ నేర్పించే రమేష్‌కు కూడా 30 ఏండ్లు ఉంటాయి. అతని మాటలు కొత్తగా ఉంటాయి. అతనితో మాట్లాడాలి అనిపిస్తుంది. కానీ రమేష్ వయసులో చాలా చిన్నవాడు. ఇంట్లో నాతో మాట్లాడటానికి ఎవరికీ టైం ఉండదు. అలాంటప్పుడు నేను బయటకు వచ్చి నాకు నచ్చిన ఆర్ట్‌ను నేర్చుకోవడంలో తప్పేముంది. సుదర్శన్‌కు నచ్చకపోతే 'వద్దు నువ్వు బయటకు వెళ్లకు' అని చెబితే సరిపోతుంది కదా! మాకు పెండ్లి జరిగి దాదాపు 32 ఏండ్లు అవుతుంది. ఇన్ని ఏండ్లలో ఆయన నన్ను అర్థం చేసుకున్నది ఇంతేనా. అసలు ఎప్పుడైనా నాతో మాట్లాడితే కదా నా గురించి తెలిసేది. ఇంతకు ముందు నేను కూడా ఉద్యోగం చేసే దాన్ని. నాకు కూడా సమయం ఉండేది కాదు. కానీ ఈ మధ్యనే నేను ఒంటరిగా ఫీల్ అవుతున్నాను. అందుకే బయటకు వెళ్లాను. ఆయనకు కావల్సింది విడాకులే అయితే నేను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను' అంది.

ఇంకా మాట్లాడుతూ 'రమేష్ అంటే నాకు ప్రేమ వుంది కానీ సుదర్శన్ అనుకునే విధంగా కాదు. నేను నా పిల్లలను కూడా ప్రేమిస్తాను. సుదర్శన్‌ను కూడా ప్రేమిస్తున్నాను. కానీ సుదర్శన్‌పై, పిల్లలపై చూపించే ప్రేమలో తేడా ఉంటుంది. అలాగే నా స్నేహితులను కూడా ప్రేమిస్తాను. వాళ్లపై చూపించే ప్రేమలో తేడా ఉంటుంది. స్నేహానికి కూడా వయసుతో సంబంధం లేదు. రమేష్ నాకు మంచి స్నేహితుడు. అతని మీద చూపించే ప్రేమ వేరుగా ఉంటుంది. ఆ తేడాను అర్థం చేసుకోలేని సుదర్శన్‌కు భార్య స్థానంలో ఉండాలి అంటే కష్టంగా వుంది. కాబట్టి ఆయన అడిగినట్టుగానే విడాకులు ఇస్తాను' అంది.

'సుదర్శన్.. మీరు పార్వతికి సమయం ఇవ్వడం నేర్చుకోండి. భార్య అయినంత మాత్రానా ఆమెపై సర్వ హక్కులు నావే అనుకుంటే పొరపాటు. ఇన్ని రోజులు ఆమె సంతోషం గురించే కాదు, డిప్రెషన్‌లోకి వెళుతున్న విషయం కూడా గమనించలేదు. కానీ ఆమె ఇప్పుడు సంతోషంగా ఎందుకు ఉంది అని అనుమానిస్తున్నారు. విడాకులకు నోటీసు కూడా పంపించారు. అసలు తప్పు చేసింది మీరు. ముందుగా పార్వతితో కొంత సమయం కేటాయించి ఆమెతో కాస్త మాట్లాడండి. పెండ్లయిన కొత్తలో ఆమెపై ఎలాంటి ప్రేమ చూపించారో అందులో కొంత భాగమైన చూపించండి. అప్పుడే మీ ఇద్దరి మధ్య ఉన్న మనస్పర్ధలు పోతాయి. పార్వతి చూపించే ప్రేమలో తేడాను గమనిస్తే మీకే అర్థం అవుతుంది. ఆమెను అనవసరంగా అనుమానించి మంచి భార్యను దూరం చేసుకోకండి' అని నచ్చజెప్పి పంపించాము.

- వై వరలక్ష్మి, 9948794051

తునికాకు సేకరణకు ఆదేశాలివ్వాలి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో తునికాకు సేకరణ ప్రక్రియను వెంటనే చేపట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 15వ తేదీ దాటాక కూడా టెండర్లను పిలవని పరిస్థితి గతంలో ఎన్నడూ లేదని చెప్పారు. టెండర్లు వేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా తునికాకు సేకరణ చేపట్టాలనీ, వెంటనే కొమ్మకొట్టడు ప్రక్రియను మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. తునికాకు సేకరణపై లక్షలాది గిరిజనులు, ఆదివాసీలు, పేదలు ఆధారపడి బతుకుతున్నారని చెప్పారు. ఈ విషయంలో రాష్ట్ర సర్కారు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ఈ నెల 17న రాష్ట్ర వ్యాప్తంగా ఐటీడీఏలు, డీఎఫ్ఓ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టనున్నట్టు ప్రకటించారు. హైదరాబాద్‌లో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం ఇస్తామని తెలిపారు. అదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తామని చెప్పారు. ఆ తర్వాత దశల వారీగా వ్యకాస ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. తునికాకు సేకరణ విషయంపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్‌లోని సుందయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్.వెంకట్రాములు తీర్మానం ప్రవేశపెట్టారు. ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ధర్మానాయక్, ఆర్.శ్రీరాం నాయక్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, బి.పద్మ రాష్ట్ర నాయకులు ఆర్.ఆంజనేయులు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూఢ్ శోభన్‌నాయక్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు సోమన్న, రామకృష్ణ, డీవైఎఫ్ఐ నాయకులు



జావేద్, తదితరులు మాట్లాడారు. తునికాకు సేకరణపై ఆరు లక్షలకుపైగా, బీడీ పరిశ్రమపై ఏడు లక్షల మందికిపైగా ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. అన్ని లక్షల మందికి జీవనోపాధిని కల్పించే తునికాకు సేకరణపై రాష్ట్ర సర్కారు ఇలా వ్యవహరించడం సరిగాదన్నారు. 14 ఏజెన్సీ జిల్లాల్లో 196 యూనిట్ల పరిధిలోని గిరిజనులు రెండో పంటగా తునికాకు సేకరణపైనే ఆధారపడి జీవిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల చట్టానికి తూట్లు పొడుస్తూ క్రమంగా అటవీ ఉత్పత్తుల సేకరణకు అడ్డుపడటం దారుణమన్నారు. కార్పొరేట్లకు అడవులను కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగా వారిని పాలకులు క్రమంగా అడవులకు దూరం చేస్తున్న తీరును ఎండగట్టారు. ఫిబ్రవరి మొదటి వారంలోగా ప్రూనింగ్ ప్రక్రియ మొదలు పెట్టకపోతే నాణ్యమైన తునికాకు రాదని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క చొరవ తీసుకుని వెంటనే సేకరణ ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో నాలుగేండ్లుగా పెండింగ్‌లో ఉన్న బోనస్ రూ.18 కోట్లను తునికాకు కార్మికులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు బీమా సౌకర్యం కల్పించాలనీ, కట్టరేటు రూ.6కు పెంచాలనీ, లోడింగ్, అన్‌లోడింగ్ చార్జీలు పెంచాలని కోరారు.

మిర్చికి కనీస మద్దతు ధర రూ.25 వేలు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

గుండెపోటుతో మరణించారు. మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీగా డిమాండ్ చేస్తున్నాం. పంటకాలంలో వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుండి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెట్టింపు చేయడం ప్రతి ఏటా జరుగుతున్నది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్‌కు కనీస మద్ధతు ధర రూ.15,000లు ఇస్తామని ప్రకటించారు. ఒకవైపు వ్యవసాయ ఖర్చులు పెరిగాయి. మరోవైపు దిగుబడులు బాగా తగ్గాయి. ఎకరాకు 30, 40 క్వింటాళ్ళు దిగుబడి రావాల్సి ఉండగా క్రిమీకీటకాల వల్ల ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్ళకు తగ్గింది. రైతులకు ఎకరాకు పెట్టుబడి రూ.1.5లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడులు కూడా రాని స్థితి ఉంది. దీంతో వివిధ జిల్లాల్లో రైతులు ఆందోళనలు చేస్తున్నారు.రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని క్వింటాల్‌కు రూ.25 వేలు ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్లలో ప్రభుత్వ నియంత్రణ పెరగాలి. అంతర్జాతీయ మార్కెట్‌లో మిరపకు మంచి ధర ఉన్నందున వ్యాపారులకు పోటీగా మార్క్‌ఫెడ్ ద్వారా రూ.25 వేలకు క్వింటాల్ కొనుగోలు చేసినప్పటికీ ఎలాంటి నష్టం రాదు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి' అని కోరారు.

గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆరుగాలం పంటలు పండే పచ్చటి ప్రాంతంగా ఉన్న గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దని, ప్రజల నెత్తిన చెత్త డంపింగ్ యార్డును తెచ్చి పెట్టొద్దని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. డంపింగ్ యార్డు ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు చేస్తున్న నిరసన దీక్షలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతాలక్ష్మారెడ్డి, చింత ప్రభాకర్, మాణిక్యరావు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజుతో కలిసి హరీశ్‌రావు శుక్రవారం మద్దతు తెలిపారు. ప్రజలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి బీఆర్ఎస్ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇస్తూ దీక్షల్లో కూర్చున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఫార్మా సిటీల పేరుతో లగచర్ల, జహీరాబాద్ ప్రాంతంలోని న్యాలకల్‌లో వేల ఎకరాల్ని రైతుల నుంచి లాక్కోవడం సరైంది కాదన్నారు. గుమ్మడిదల ప్రాంతంలో డంపింగ్ యార్డు పెట్టి ఈ ప్రాంతం ఉనికే లేకుండా చేయొద్దని తెలిపారు. ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతిలో డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ పోరాడుతున్నారన్నారు. జీవనాధారమైన పాడి పశువులు, గొర్రెలు, మేకలతో పాటు పిల్లలు, మహిళలు, రైతులు నిత్యం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా గుమ్మడిదల, ప్యారానగర్ ప్రాంతంలో డంపింగ్ యార్డు పెట్టవద్దని ప్రభుత్వానికి సూచించారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో గుమ్మడిదల దంపింగ్ యార్డు సమస్య గురించి అసెంబ్లీలో మాట్లాడుతామన్నారు. ప్యారానగర్‌లో డంపింగ్‌యార్డ్ పెడితే దుండిగల్ ఎయిర్‌లైన్స్‌కు ఇబ్బందులు తలెత్తుతాయని ఎయిర్‌ఫోర్స్ అకాడమి సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. ప్రజలు వ్యతిరేకిస్తున్నా, ఎయిర్ లైన్స్ అధికారులు వద్దని ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా డంపింగ్ యార్డు పనులు చేయడం సరైంది కాదన్నారు. రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ప్యారానగర్ ప్రాంతంలోని రైతుల భూముల్ని సర్వే చేయాలని, అప్పటి వరకు అక్కడ ఎలాంటి పనులు చేపట్టొద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. అయినా సంగారెడ్డి కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్ కోర్టు ఆదేశాల్ని ఖాతరు చేయకపోవడం సరైందికాదన్నారు. వెంటనే పనుల్ని ఆపి టిప్పర్లు, పోలీస్ బలగాలను వెనక్కు రప్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్, కమిషనర్ ఇద్దరు కూడా కోర్టు బోను ఎక్కాల్సి వస్తుందని, తర్వాత పరిణామాలకు వాళ్లే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. గుమ్మడిదల ప్రాంతంలో ఇప్పటికే ఎయిర్‌పోర్స్ కోసం 15 వేల ఎకరాల్ని సేకరించారని, ఉన్న కొద్దిపాటి భూముల్లో ఆరుగాలం పంటలు పండించే రైతులకు అన్యాయం చేసేలా డంపింగ్‌యార్డును అక్కడ పెట్టొద్దని డిమాండ్ చేశారు. ప్రజలకు, రైతులకు ఇతరులకు ఇబ్బందుల్లేకుండా గ్రామాల్లేని దూర ప్రాంతాల్లో డంపింగ్ యార్డు పెట్టాలని సూచించారు. ప్యారానగర్‌లో డంపింగ్ యార్డు పెట్టాలని వైఎస్ఆర్, కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఎవరి ప్రభుత్వంలో నిర్ణయం తీసుకున్నారనేది ముఖ్యం కాదని, ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం డంపింగ్ యార్డును రద్దు చేయకపోతే ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

నూతన సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ?

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్‌ను ఎంపిక చేయనున్నట్టు తెలిసింది. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ 18న పదవీ విరమణ పొందుతున్నారు. దీంతో కొత్త సీఈసీ ఎంపిక ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. 17న సెలక్షన్ కమిటీ సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ కమిటీలో ప్రధాని మోడీ, కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదాలో రాహుల్ గాంధీ ఉన్నారు. సీఈసీ, ఈసీ ఎంపికకు సంబంధించిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టడానికి ఒకరోజు ముందు సీఈసీ ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఈసీగా 2022 మేలో రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. గత ఏప్రిల్-జూన్‌లో జరిగిన కీలకమైన లోక్‌సభ ఎన్నికలు, దశాబ్దం తరువాత జమ్మూకాశ్మీర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ఆయన ఆధ్వర్యంలోనే జరిగాయి. 2022లో రాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ, కర్నాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలనూ నిర్వహించారు. చివరిసారిగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. రాజీవ్ కుమార్ తన పదవీకాలంలో ప్రతిపక్షాల నుంచి అనేక ఫిర్యాదులు ఎదుర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయంలో బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈవీఎంల వినియోగాన్ని నిలదీశాయి. లైవ్ ఓటింగ్ ట్రెండ్స్ పబ్లిష్ చేయడంలో ఈసీ తీవ్ర జాప్యం చేసిందంటూ హర్యానా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఎలక్షన్ కమిషన్ పూర్తిగా బీజేపీకి లొంగిపోయిందని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ముందు ఆప్ తీవ్ర ఆరోపణలు చేసింది. మరోవైపు మహారాష్ట్రలో 23 లక్షల కొత్త ఓట్ల నమోదుపై రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను సీఈసీ స్వయంగా తిప్పికొట్టారు. ఈవీఎంలను ఎవరూ హ్యాక్ చేయలేరని, ఈసీ నిష్పాక్షికతను ఎవరూ వేలెత్తిచూపలేరని అన్నారు.

వరుస ఎన్నికలు..

కాగా, ఈ ఏడాదిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, వచ్చే ఏడాది పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. దీంతో కొత్త సీఈసీ ఎంపిక మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

జ్ఞానేశ్ కుమార్ ఎవరు?

జ్ఞానేశ్ కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన ఇంతకు ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలోని సహకార మంత్రిత్వ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల కార్యదర్శిగా పని చేసి పదవీ విరమణ పొందారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఏర్పాటుతో సహా అయోధ్య కేసుపై సుప్రీం కోర్టు తీర్పునకు సంబంధించిన అన్ని విషయాలను చూసేందుకు హోం మంత్రిత్వ శాఖలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి ఆయన నేతృత్వం వహించారు.

దివాలా తీసిన డబుల్ ఇంజిన్ సర్కార్

న్యూఢిల్లీ : మణిపూర్‌లో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పూర్తిగా దివాలా తీసిందన్న వాస్తవాన్ని ఆ రాష్ట్రంలో విధించిన రాష్ట్రపతి పాలన తేటతెల్లం చేస్తోందని సీపీఐ (ఎం) వ్యాఖ్యానించింది. రాష్ట్రపతి పాలన సమస్యకు పరిష్కారం కాదని అభిప్రాయపడింది. ఈ మేరకు సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆ వివరాలు... గత రెండు సంవత్సరాలుగా బీజేపీ పాలనలో మణిపూర్ హింసాకాండతో అట్టుడికిపోయింది. ఇప్పుడు అక్కడ రాష్ట్రపతి పాలన విధించింది రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కాదు. అధికార కూటమిలో నెలకొన్న అంతర్గత విభేదాలను పరిష్కరించేందుకు కొంత సమయం అవసరం కనుక ఆ నిర్ణయం తీసుకున్నారు. ప్రధాన అపరాధి అయిన ముఖ్యమంత్రికి బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు వత్తాసు పలికాయి. ఆయన పక్షపాత వైఖరిని ఇప్పుడు న్యాయస్థానం పరిశీలిస్తున్న తరుణంలో రాజీనామా చేశారు. తన జాతి పట్ల ఆయన ప్రదర్శించిన పక్షపాత ధోరణికి సంబంధించి న్యాయస్థానానికి ఆధారాలు సమర్పించడంతో విధిలేని పరిస్థితుల్లో రాజీనామా చేయక తప్పలేదు.

ఈ పరిణామాలన్నింటి నడుమ...తీవ్రమైన సమస్యల నుండి మణిపూర్ ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు అధికార పార్టీ కేంద్ర నాయకత్వం, కేంద్ర ప్రభుత్వం నిరాకరించాయి. ఆ రాష్ట్రంలో పర్యటించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ సైతం సుముఖత చూపలేదు. రాష్ట్రంలో ఒక తెగకు అనుకూలంగా అధికార పార్టీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన వైఖరికి ఇది అద్దం పడుతోంది. రాష్ట్రం, దాని ప్రజల కంటే తమ సొంత రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని అవి భావించాయి. సమస్యకు రాష్ట్రపతి పాలన పరిష్కారం కాదు. అది విధించినంత మాత్రాన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోలేదు. జాతుల మధ్య నెలకొన్న విభేదాల పరిష్కారానికి కేంద్రం వెంటనే చర్యలు ప్రారంభించాల్సి ఉంది. వివిధ సమాజాల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలి. సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు, శాంతి స్థాపనకు, మత సామరస్యం నెలకొల్పేందుకు అవసరమైన న్యాయసమ్మతమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు అన్ని రాజకీయ పార్టీలనూ విశ్వాసంలోకి తీసుకోవాల్సి ఉంటుంది. నిర్దిష్ట కాలపరిమితిలో ఎన్నికలు నిర్వహించడం సహా రాష్ట్ర ప్రజల ప్రజాస్వామిక హక్కులకు రక్షణ కల్పించాల్సిన అవసరం కూడా ఉన్నదని సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో ఆ ప్రకటనలో డిమాండ్ చేసింది.

మోడీ బీసీ కాదు

(మొదటిపేజీ తరువాయి)

బీసీ-ఈ గ్రూప్ కింద నాలుగు శాతం రిజర్వేషన్ ఉంది కాబట్టే మైనార్టీల లెక్క తీశామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఒక్కరోజే సర్వే చేసి కాకి లెక్కలు చూపించారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సరైనదే అయితే ఇప్పటిదాకా వివరాలు ఎందుకు వెల్లడించలేదని నిలదీశారు. కులగణనపై విపక్షాలది దుష్ప్రచారం మాత్రమేనన్నారు. సీనియర్ మంత్రులను కులగణన సర్వేలో సభ్యులుగా చేర్చామనీ, నిర్దిష్ట ప్లాన్‌ను రూపొందించాలని ప్రణాళిక శాఖకు అప్పగించామని తెలిపారు. మొత్తం లక్షా నాలుగు వేల మంది ప్రభుత్వ అధికారులు సర్వేలో పాల్గొన్నారన్నారు. మూడు రోజుల్లో 150 ఇండ్లను సర్వే చేసేలా ప్రణాళిక రూపొందించామని చెప్పారు. 95 వేల యూనిట్లుగా విభజించి 95 వేల మంది ఎన్‌రోలర్స్‌ను నియమించామని తెలిపారు. మొత్తం 45 రోజుల పాటు సర్వే చేసి రిపోర్టు తయారు చేయించామని చెప్పారు. అధికారులు ఒకటికి నాలుగు సార్లు ప్రతీ ఇంటికి తిరిగి వివరాలు సేకరించారన్నారు. సర్వే వివరాలను కేటీఆర్ లాంటి వాళ్లు తప్పుబడతారనే ఉద్దేశంతోనే యాజమానుల సంతకాలు తీసుకున్నామని చెప్పారు. అలాగే 36 వేల మంది డేటా ఆపరేటర్లతో సర్వేను ఆన్‌లైన్ చేయించామని పేర్కొన్నారు. కొంత మంది అందుబాటులో లేరనీ, అలాంటి వారి కోసం రెండో విడతలో అవకాశం ఇచ్చామని గుర్తు చేశారు. అనంతరం బీసీ కులగణనపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ వర్గీకరణపై మంత్రి దామోదర రాజనర్సింహ్మ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యవర్గ సభ్యులు, చైర్మెన్లు, డీసీసీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల గడువు పొడిగింపు


(మొదటిపేజీ తరువాయి)

సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో సహకార సంఘాల పాలకవర్గ గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

'బాపు'.. ఓ అరుదైన సినిమా



బ్రహ్మాజీ లీడ్ రోల్స్‌లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీ-డ్రామా 'బాపు'. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహించారు.
కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమా ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా చేశారు. హీరోలు రానా దగ్గుబాటి, తిరువీర్ ఈ ఈవెంట్‌కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
రానా దగ్గుబాటి మాట్లాడుతూ, 'రెగ్యులర్‌కి భిన్నంగా ఉండే ఇలాంటి జోనర్స్ రావడం చాలా అరుదు. ఒక కల్చర్‌ని చూపించే జోనర్ రావడం ప్రేక్షకుడిగా చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నాను' అని తెలిపారు.
"బాపు' టైటిల్ పెట్టగానే నచ్చేసింది. ఇందులో ప్రమోషనల్ కంటెంట్ నా బాల్యానికి తీసుకెళ్ళింది. ట్రైలర్‌లో మట్టివాసన కనిపించింది. బ్రహ్మాజీని ఇలాంటి పాత్రల్లో చూస్తే కడుపు నిండిపోయింది. దయ చాలా మంచి సినిమా తీశారు. అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అని హీరో తిరువీర్ చెప్పారు. మధుర శ్రీధర్ మాట్లాడుతూ,' ఇది చాలా అందమైన సినిమా. రెండు సార్లు సినిమా చూశాను. చాలా నచ్చింది. ఇందులో మన కుటుంబంలో పాత్రలు కనిపిస్తాయి. డైరెక్టర్ దయ మనుషుల ముసుగు తొలగించి ఓ కథ చెప్పాడు' అని తెలిపారు. 'ఇదొక మంచి కంటెంట్ ఉన్న సినిమా. అందరూ కలసి మంచి ప్రయత్నం చేశాం. రానా మా ఈవెంట్‌కి రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి మంచి పేరు రావాలని ఆశిస్తున్నాను' అని బ్రహ్మాజీ చెప్పారు.



ప్రభాస్, అనుపమ్ ఖేర్

కీలక పాత్రలో అనుపమ్ ఖేర్

హీరో ప్రభాస్, డైరెక్టర్ హను రాఘవపూడి కాంబినేషన్‌లో మైత్రి మూవీ మేకర్స్ ఓ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో బాలీవుడ్ లెజెండ్ అనుపమ్ ఖేర్ చాలా ముఖ్యమైన పాత్ర కోసం ఎంపికయ్యారు. ఈ విషయాన్ని అనుపమ్ ఖేర్ స్వయంగా సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు. గొప్ప పాత్రలు చేయడంలో పేరుపొందిన అనుపమ్, ఈ సినిమా స్క్రిప్ట్‌ను 'అద్భుతం' అని అన్నారు. ప్రభాస్‌తో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోవడానికి ఉత్సాహంగా ఉన్నానని, దర్శకుడు హను రాఘవపూడి ప్రతిభ అత్యద్భుతం అని ఆయన ప్రశంసించారు.
1940 హిస్టారికల్ ఫిక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి పోరాటం చేసే ఓ యోధుడి కథగా ఈ సినిమా ఉండబోతోంది. ఇమాన్వి ఈ చిత్రంలో ప్రభాస్ సరసన హీరోయిన్‌గా నటిస్తుండగా, మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రలు పోషిస్తున్నారు.
నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: హను రాఘవపూడి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, డీవోపీ: సుదీప్ ఛటర్జీ, సంగీతం: విశాల్ చంద్రశేఖర్, ప్రొడక్షన్ డిజైనర్: అనిల్ విలాస్ జాదవ్, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, లిరిక్స్: కృష్ణకాంత్.

మెప్పించే సరికొత్త కాన్సెప్ట్..



తన తొలి చిత్రం 'మేం ఫేమస్'తో లీడ్ యాక్టర్, దర్శకుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా తన రెండో చిత్రంతో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ మూవీ రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ మేడిన్ వెంచర్. ఎంఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైన సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.
ఈ చిత్రం సెకండ్ షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ షెడ్యూల్‌లో హై-ఎనర్జీ సన్నివేశాలు చిత్రీకరించారు. వీటిలో ఆటో రేస్ సీక్వెన్స్, ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్‌లు ఉన్నాయి. ఇవి థ్రిల్లింగ్ సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తాయి. అలాగే సుమంత్ ప్రభాస్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, సుదర్శన్, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మలతో కూడిన కామెడీ ట్రాక్‌లను చిత్రీకరించారు. రేలంగి, భీమవరం, సకినేటిపల్లి లంక, అంతర్వేది ఆలయ ప్రాంగణంతో సహా అందమైన లొకేషన్స్‌లో షూటింగ్ జరిగింది. ఈ షెడ్యూల్‌లో అనేక కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. తాజాగా టీమ్ మూడవ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. ఈనెల చివరి వారంలో ప్రారంభమై మార్చి ప్రథమార్థం వరకు కొనసాగనుంది. ఇందులో పాటలు, ఇతర కీలకమైన సన్నివేశాల చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంతో నిధి ప్రదీప్ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. జగపతి బాబు మేజర్ రోల్ పోషిస్తున్నారు.



ఛాంపియన్స్ ట్రోఫీ విజేతకు రూ.19కోట్లు

దుబాయ్: పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి ప్రైజ్‌మనీ వివరాలను అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) వెల్లడించింది. టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ 6.9 (రూ.60 కోట్లు)మిలియన్ డాలర్లు. అయితే విజేతకు 2.24 డాలర్ల(రూ.19.45కోట్లు), రన్నరప్ జట్టుకు 1.12 మిలియన్ డాలర్లు(రూ.9.72కోట్లు) ప్రైజ్‌మనీ అందజేయనున్నట్లు తెలిపింది. ఇక సెమీస్‌లో ఓడిన జట్లకు రూ.4.86కోట్లు చొప్పున అందజేయనున్నారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే 8 జట్లకు కనీసం లక్షా 25 వేల డాలర్లు చొప్పున ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ జరగనున్న విషయం తెలిసిందే. ఛాంపియన్స్ ట్రోఫీలో ప్రతి మ్యాచ్ కీలకం కానుంది. ప్రతి గ్రూప్ స్టేజ్‌లో గెలిచే జట్టుకు 34 వేల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కుతుంది. ఇక టోర్నీలో అయిదు, ఆరవ స్థానాల్లో నిలిచే జట్లకు 3.50 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ అందనున్నది. ఏడు, ఎనిమిదవ స్థానాల్లో ఉన్న వారికి లక్షా 40 వేల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారు. ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీలో అన్ని జట్లకు కలిపి 6.9మిలియన్ డాలర్లు(రూ.59కోట్లు) అందజేయనున్నారు. గ్రూప్ దశలో ఒక్కో మ్యాచ్ గెలిచిన జట్టు రూ.29లక్షలు చొప్పున అందుకోనుండగా.. 5, 6 స్థానాల్లో ఉన్నట్లు జట్లు రూ.3.04కోట్లు చొప్పున, 7, 8 స్థానాల్లో నిలిచిన జట్లు రూ.1.21కోట్లు చొప్పున అందుకోనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే ప్రతి జట్టు కనీసం రూ.1.08కోట్లు చొప్పున అందుకోనున్నట్లు ఐసిసి వెల్లడించింది. ఇది 2017లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీతో పోల్చిచూస్తే సుమారు 53శాతం అధికంగా ఉన్నట్లు ఐసిసి పేర్కొంది.
ఫిబ్రవరి 19నుంచి పాకిస్తాన్ వేదికగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఐసిసి టాప్-8 ర్యాంక్‌లు ఉన్న 8 జట్లు.. రెండు గ్రూపులుగా తలపడనున్నాయి. ప్రతి గ్రూపు నుంచి టాప్ రెండు జట్లు సెమీస్‌కు ప్రవేశిస్తాయి. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రతి నాలుగేళ్లకు ఒకసారి జరగనున్న విషయం తెలిసిందే.

టాప్‌తో ముగించిన సర్వీసెస్

- ముగిసిన 38వ జాతీయ క్రీడలు
- ముఖ్య అతిథులుగా అమిత్ షా, మాండవీయ



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్ వేదికగా జరిగిన 38వ జాతీయ క్రీడలు శుక్రవారంతో ముగిసాయి. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, క్రీడల మంత్రి మన్సుక్ మాండవీయ హాజరయ్యారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధమి వీరిని సాదరంగా ఆహ్వానించారు. మాండవీయ మాట్లాడుతూ.. ఉత్తరాఖండ్ ప్రభుత్వం జాతీయ క్రీడలను దిగ్విజయంగా పూర్తిచేసిందని, అథ్లెట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం హర్షణీయమన్నారు. రాబోయే రోజుల్లో ఉత్తరాఖండ్ స్పోర్ట్స్ హబ్‌గా నిలుస్తుందని కొనియాడారు. 2036 ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యమే లక్ష్యంగా క్రీడలు దిగ్విజయంగా ముగిసాయమని పేర్కొన్నారు. 39వ జాతీయ క్రీడలు మేఘాలయాలో జరగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కొంగల్ సంగ్మా ఉత్తరాఖండ్ క్రీడల మంత్రి రేఖా ఆర్యా క్రీడల బారెన్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో భారత ఒలింపిక్ అసోసియేషన్(ఐఓఏ) అధ్యక్షురాలు పిటి ఉష, మహిళల బాక్సింగ్ లెజెండ్ మేరీ కోమ్, ఒలింపిక్ పతక విజేతలు గగన్ నారంగ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముగింపు వేడుకలకు దాదాపు 25వేల మంది ప్రేక్షకులు హాజరయ్యారు.
ఈ క్రీడల్లో అత్యధిక స్వర్ణ పతకాలను సర్వీసెస్ జట్టు సాధించి టాప్‌లో నిలువగా.. రెండో స్థానంలో ఉన్న మహారాష్ట్ర 198పతకాలతో నిలిచింది. ఇందులో 54స్వర్ణ, 71రజత, 73కాంస్యాలుండగా.. మూడో స్థానంలో హర్యానా ఉంది. హర్యానా సాధించిన 153పతకాల్లో 48స్వర్ణ, 47రజత, 58కాంస్య పతకాలుండగా.. కర్నాటక, మధ్యప్రదేశ్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

శ్రీలంక క్లీన్‌స్వీప్

రెండో వన్డేలో ఆస్ట్రేలియాపై ఘన విజయం



కొలంబో: ఆస్ట్రేలియాతో జరిగిన రెండు వన్డేల సిరీస్‌ను ఆతిథ్య శ్రీలంక జట్టు క్లీన్‌స్వీప్ చేసింది. ఆస్ట్రేలియాతో శుక్రవారం జరిగిన రెండో వన్డేలో శ్రీలంక జట్టు 175పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక జట్టు 50ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 281పరుగులు చేయగా.. ఛేదనలో ఆస్ట్రేలియాను కేవలం 107పరుగులకే ఆలౌట్ చేసింది. శ్రీలంక జట్టులో కుశాల్ మెండీస్(101) సెంచరీకి తోడు, మధుష్క(51), కెప్టెన్ అసలంక(78నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. ఇక ఆస్ట్రేలియా బ్యాటర్లలో కెప్టెన్ స్మిత్(29), ఇంగ్లిస్(22) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించగా.. మిగిలిన బ్యాటర్లు నిరాశపరిచారు. దీంతో ఆసీస్ జట్టు 24.2ఓవర్లలో 107పరుగులకే కుప్పకూలింది. శ్రీలంక బౌలర్లలో వెల్లెలగేకు నాలుగు, హసరంగ, ఫెర్నాండోకు మూడేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కుశాల్ మెండీస్‌కు, సిరీస్ అసలంకకు దక్కాయి.

కేంద్రానిది జుమ్లా బడ్జెట్





(మొదటిపేజీ తరువాయి)
సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అధ్యక్షత వహించగా ఆయా జిల్లాల నుంచి కార్మికులు హాజరయ్యారు. ఈ సెమినార్‌కు పలువురు ప్రముఖ ఆర్థిక, సామాజిక విశ్లేషకులు, కార్మిక నాయకుల హాజరై బడ్జెట్‌పై ప్రసంగించారు.

శ్రమజీవుల కష్టంతోనే జీడీపీ పెరుగుదల
సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు


శ్రమజీవుల కష్టంతోనే దేశ జీడీపీ పెరుగుతుందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు వ్యాఖ్యానించారు. సంపద పెరుగుతదలకు కారణమైన పేదలను బడ్జెట్‌లో నిర్లక్ష్యం చేశారని చెప్పారు. కార్పొరేట్ల వృద్ధి కోసమే అనేలా బడ్జెట్ ఉందని అభిప్రాయపడ్డారు. బడ్జెట్ అంటే ఆదాయ, వ్యయాలు మాత్రమే కాదనీ, ప్రజల బతుకుతెరువని వివరించారు. మధ్యతరగతికి కొంత మేలు చేసినా, రూ. 55 లక్షల కోట్ల బడ్జెట్‌లో మెజార్టీ ప్రజల సంక్షేమానికి కోతలు పెట్టారని తెలిపారు. సామాన్యులపై పరోక్ష పన్నులు వేసే మోడీ సర్కారు, కార్పొరేట్లపై ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. నయా ఉదారవాద విధానాలతో భ్రష్టుపట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారాన్ని ఉపయోగించుకుని ప్రయోజనాలు పొందడమే కార్పొరేట్ల లక్ష్యమన్నారు. వాస్తవాలు చెప్పడమే కమ్యూనిస్టుల కర్తవ్యమని వ్యాఖ్యానించారు. వ్యవస్థలోని దోపిడిని అంతంచేసేదే కమ్యూనిజమని అభిప్రాయపడ్డారు.

నిజవేతనాలు పడిపోయాయి : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య



కార్మికుల నిజవేతనాలు పడిపోయాయని, కేంద్ర బడ్జెట్‌లో వాటికి పరిష్కారం చూపలేదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య అన్నారు. పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో ఉపాధి అవకాశాలు పెంచడంలో మోడీ సర్కారు విఫలమైందని వ్యాఖ్యానించారు. ప్రజల కోసం ప్రభుత్వం కేటాయిస్తున్నదెంత ? ఖర్చుపెడుతున్నదెంత ? అని ప్రశ్నించారు. సరుకులు అమ్ముడుపోవాలంటే ప్రజల కొనుగోలు శక్తి పెరగాలనీ, అందుకనుగుణంగా బడ్జెట్‌లో ఎలాంటి చర్యలనూ ప్రతిపాదించలేదని అన్నారు. జనం జేబులు నింపేలా కేటాయింపులు లేవని గుర్తు చేశారు. విద్యావైద్యం, నివాస అవసరాలకు ఆర్థిక సాయం చేస్తే ప్రజలపై భారం తగ్గుతుందని చెప్పారు. 12 గంటల పనివిధానం దాదాపుగా వచ్చేసిందన్నారు. సంఘం పెట్టుకునే అవకాశాలు లేవని అన్నారు. ప్రభుత్వ రాయితీలను ఇన్నేండ్లుగా కార్పొరేట్లు దోచుకుంటున్నారనీ, పెట్టుబడులు పెట్టకుండా, ఉపాధి అవకాశాలు కల్పించకుండా లాభాలకు అలవాటుపడ్డారని వ్యాఖ్యానించారు. రూ. 7 లక్షల రాయితీలను కార్పొరేట్లకు కట్టబెట్టారని చెప్పారు. ప్రజల నడ్డివిరిచే చర్యలు కేంద్రం కొనసాగిస్తున్న తరుణంలో పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పదేండ్లుగా ఆర్థిక సర్వేకు బడ్జెట్ భిన్నంగానే ప్రొఫెసర్ డా. డి.నర్సింహ్మారెడ్డి



కేంద్రంలోని మోడీ పాలనలో గత పదేండ్లుగా ఆర్థిక సర్వే, బడ్జెట్ పరస్పరం భిన్నంగా ఉంటున్నాయని ప్రముఖ ఆర్థిక, సామాజిక విశ్లేషకులు, ప్రొఫెసర్ డాక్టర్ డి. నర్సింహ్మారెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌ను 'జుమ్లా' బడ్జెట్‌గా వర్ణించారు. ప్రభుత్వం వ్యవస్థలపై నియంత్రణను ఎత్తివేసేందుకు బడ్జెట్ ద్వారా కుట్ర చేశారని విమర్శించారు.ఆర్థిక సర్వే చెప్పిన విషయాలను కేంద్రం పట్టించుకోవడం లేదని తప్పుబట్టారు. అంతర్జాతీయ పరిస్థితుల మూలంగా దేశ ఆర్థిక పరిస్థితులు కుంటుపడతాయని సర్వే చెప్పిందనీ, అందుకు ఉపశమన చర్యలు బడ్జెట్‌లో ప్రతిపాదించలేదన్నారు. మనుషుల కోసం ప్రత్యేక పథకాలేవి లేవన్నారు. బడ్జెట్ అంటే నిధులు ఒక్కటే కాదనీ, నీళ్లు, భూమి, విధానాల నమూనాగా బడ్జెట్ ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం నీళ్లు కొనుక్కుని తాగుతున్నామనీ, భవిష్యత్‌లో మరింత తీవ్రమైన దుస్థితి ముందుకొస్తుందని చెప్పారు. బడ్జెట్‌లో ప్రజలకు కావాల్సిన కనీసావసరాలకు నిధుల కేటాయింపు లేదన్నారు. రక్షణ, రవాణా, రైల్వేలకు నిధులిచ్చారనీ, కానీ కనీసావసరాలైన విద్యా, వైద్యం, వ్యవసాయం, పీడీఎస్ పట్ల చిన్నచూపు చేశారని గుర్తు చేశారు. జీడీపీని వృద్ధి చేసే రంగాలను మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. కేంద్ర బడ్జెట్ సవ్యదశలో లేదని తెలిపారు. కార్మిక శాఖలో పేరుకే సంక్షేమం కనిపిస్తుందన్నారు. ఉపాధి అవకాశాలను పెంచకపోగా, పాతవాటిని రక్షించే చర్యలూ లేవని వ్యాఖ్యానించారు. దేశం అప్పు రూ. 200 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. రూ. 50 లక్షల కోట్ల బడ్జెట్‌లో ఎలాంటి నిధులు వ్యవసాయ కార్మికులకు ఇవ్వలేదన్నారు. అసంఘటిత రంగాలకు ఒక్క రూపాయి చూపించలేదని తప్పుబట్టారు.

ఈజీ మనీ కల్చర్ ప్రమాదం : ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి పాపారావు

సమాజంపై ప్రస్తుతం ఈజీ మనీ కల్చర్ ప్రభావం తీవ్రంగా ఉందనీ, ఇది ప్రమాదకరమని ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి పాపారావు వ్యాఖ్యానించారు. షేర్‌మార్కెట్లు, రియల్ ఎస్టేట్ బిజినెస్, బెట్టింగ్‌ల మూలంగా వర్గపోరాటం వెనక్కి తగ్గిందని అభిప్రాయపడ్డారు. గత పదేండ్లుగా వస్తున్న బడ్జెట్ల నేపథ్యంలో కార్మికుల వర్గపోరాటాలకు మళ్లీ అవకాశాలు ఏర్పడుతున్నాయని గుర్తుచేశారు. గతంలో యజమానికి, కార్మికుడికి ఉన్న ఘర్షణ నేపథ్యంలో ఉద్యమాలు ఉత్పన్నమయ్యేవని వివరించారు. అలాగే దేశంలో 1991 నుంచి ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఇప్పుడున్నది బలుపు కాదనీ, వాపు అని చెప్పారు. డాలర్ల వ్యవస్థ రాజ్యమేలుతున్న తరుణంలో ఆయా దేశాలు బతుకుతున్నాయని అన్నారు. ఆస్తుల విలువలు పెరుగుతున్నట్టు అనిపించినా, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని వ్యాఖ్యానించారు. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిందని చెప్పారు. గతితార్కిక సిద్ధాంతం ప్రకారం పరిమాణాత్మక మార్పు ఏదో ఒక దశలో గుణాత్మక మార్పుకు కారణమవుతుందని చెప్పారు. ఇప్పుడు కరెన్సీ విలువ పడిపోయి ద్రవ్యోల్బణం పెరుగుతున్నదన్నారు. బ్యాంకులో డబ్బు డిపాజిటిట్ చేసినా విలువ తగ్గుతున్నదని వివరించారు. ఈ పరిస్థితుల్లో కార్మికులు, ప్రజలు వర్గపోరాటాలవైపు మళ్లే పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ప్రాధాన్యతల ప్రకారం బడ్జెట్ కేటాయింపులు చేసే పరిస్థితి లేదన్నారు. మోడీ సర్కారు గత పదేండ్లుగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నదని గుర్తు చేశారు. సోవియేట్ యూనియన్ ఉనికిలో ఉన్న కారణంగా 1933లో అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ అనేక సంక్షేమ పథకాలను అమలుచేశారనీ, ఆ తరహా చట్టాలను సైతం తెచ్చారని చెప్పారు. కార్మికవర్గంపై అమెరికా, బ్రిటన్‌లు తమ నిరంకుశ విధానాలతో దాడిచేశాయని గుర్తు చేశారు. బ్రిటన్‌లో బొగ్గు గని సమ్మెపై ఉక్కుపాదం మోపారని చెప్పారు. మధ్యతరగతిలో బీజేపీ పట్ల వ్యతిరేకత పెరుగుతున్న క్రమంలోనే పన్నుల భారం కొంత మేర తగ్గిందన్నారు. సంక్షోభం తిరుగుబాటువైపు మళ్లకుండా రాయితీలు బడ్జెట్‌లో ప్రతపాదించారని తెలిపారు.

కార్మిక, కర్షక వ్యతిరేక బడ్జెట్



సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

కేంద్ర బడ్జెట్ కార్మిక, కర్షకులకు వ్యతిరేకమని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ విమర్శించారు. సామాన్యులను నట్టేట ముంచేదని చెప్పారు. కొద్దిమంది కోసం ఆశేష కార్మికవర్గాన్ని బడ్జెట్‌లో నిర్లక్ష్యం చేశారని తప్పుబట్టారు. పనికి గ్యారంటీ లేదు, పనికి తగ్గ వేతనం లేదు, కనీస వేతనాల గురంచి మాటా కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు, వారి హక్కులపై ఈ బడ్జెట్ దాడిచేసిందన్నారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా జిల్లా, మండలస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలియజేశారు.

సంక్షేమ పథకాలపై సుప్రీం వ్యాఖ్యలు దురదృష్టకరం

ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో
సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు దురదృష్టకరమని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు శ్రామికుల శ్రమను, సామాజిక తరగతులను అవమానించే విధంగా ఉన్నాయని తెలిపారు. వాస్తవాల ఆధారంగా సుప్రీంకోర్టు తిరిగి పరిశీలించాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వాస్తవాలను సుప్రీంకోర్టు ముందుంచాలని కోరారు. శుక్రవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు ఇవ్వడంతో ప్రజల ఇంటి దగ్గరే ఉంటున్నారన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు అత్యంత బాధను కలిగిస్తున్నాయన్నారు. "వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు, ఇతర కార్మికులు పని చేయకుండానే రెండు లక్షల కోట్ల జీడీపీ వచ్చిందా? దేశంలో 33 కోట్ల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు పని చేయకుండానే ఉత్పత్తయ్యాయా?" అని ప్రశ్నించారు.
కోర్టు వాస్తవాలను పరిశీలిస్తే శ్రమ చేసే వారు కూర్చోవడానికి ఇష్టపడరనీ, గ్రామాల్లో పనులు లేక కోట్లాది మంది వలసలు వెళ్తున్నారని ఆయన అన్నారు. పట్టణాలలో వారి జీవితం ఎంత దుర్భరంగా ఉందో కోర్టుకు తెలియంది కాదని చెప్పారు. ప్రజా ప్రయోజనాల కేసులు వచ్చినప్పుడు న్యాయమూర్తులు అత్యున్నతంగా వ్యవహరించేవారనీ, దురదృష్టకరంగా ఇటీవల కాలంలో కోర్టులు సామాజిక న్యాయం, మతసామరస్యం, శ్రమజీవులపై హేళనగా మాట్లాడుతున్న ఘటనలు చూస్తున్నామన్నారు. ఇది రాజ్యాంగస్ఫూర్తికి భిన్నంగా ఉన్నదని చెప్పారు. భారత రాజ్యాంగమన్న, న్యాయవ్యవస్థ అన్న తమకు గౌరవమున్నదనీ, కాకపోతే ఇలాంటి వ్యాఖ్యలు సామాజిక తరగతులను అవమానించే విధంగా ఉన్నాయని అన్నారు. శ్రమ చేసే వారికి రెండు ఎకరాల భూమి ఇస్తే రేషన్ కార్డులు అవసరం లేదని చెప్పారు. ఈ వ్యాఖ్యలు పున:పరిశీలించే విధంగా జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా మీనాక్షి నటరాజన్

పలు రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలను ప్రకటించిన కాంగ్రెస్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో
కాంగ్రెస్ తెలంగాణ కొత్త ఇన్‌చార్జిగా సీనియర్ నేత మీనాక్షి నటరాజన్‌ను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నియమించారు. అలాగే తమ పార్టీ భాగస్వామ్యంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతోన్న జార్ఖండ్‌కు ఇన్‌చార్జిగా కె. రాజుకు బాధ్యతలు అప్పగించారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే శుక్రవారం రాత్రి పలు రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలను నియమించారు. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ (సంస్థాగత) కె.సి గోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌కు పార్టీ సీనియర్ నేత కృష్ణ అల్లవారును ఇన్‌చార్జిగా నియమించారు. హిమాచల్, చండీగఢ్‌లకు రజని పాటిల్‌కు బాధ్యతలు అప్పగించారు. హర్యానా ఇన్‌చార్జిగా బి.కె హరి ప్రసాద్, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జిగా హరీశ్ చౌదరిలను నియమించారు. తమిళనాడు, పుదుచ్చేరిలకు గిరిశ్ చోడంకర్, ఒడిశాలో అజయ్ కుమార్ లల్లూలకు పార్టీ బాధ్యతలు కట్టబెట్టారు. ఈశాన్య రాష్ట్రాలైన మణిపూర్, త్రిపుర, సిక్కిం, నాగాలాండ్‌లకు సప్తగిరి సాంకర్ ఉల్కాను ఇన్‌చార్జిగా నియమించారు. వీరితో పాటు పంజాబ్ జనరల్ సెక్రటరీగా ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేశ్ భగేల్, జమ్మూకాశ్మీర్, లఢక్‌లకు సీడబ్ల్యూసీ సభ్యులు సయ్యద్ నాసీర్ హుస్సేన్‌లను పార్టీ జనరల్ సెక్రటరీలుగా నియమించినట్టు పేర్కొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

టాటా గ్రూపు చైర్మెన్
చంద్రశేఖరన్‌కు నైట్‌హుడ్ పురస్కారం



న్యూఢిల్లీ : టాటా గ్రూప్ చైర్మెన్ ఎన్ చంద్రశేఖరన్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాలకు ఆయన చేసిన సేవలకు బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది. 'మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్' అవార్డును ప్రదానం చేయనున్నట్లు ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇంత ప్రతిష్టాత్మక గుర్తింపు లభించడంపై చంద్రశేఖరన్ హర్షం వ్యక్తం చేశారు. బ్రిటన్ రాజు చార్లెస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ, ఆతిథ్యం, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల్లో బ్రిటన్‌తో బలమైన వ్యూహాత్మక సంబంధాలను కొనసాగిస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నామన్నారు.

రిలయన్స్, డిస్నీ ఓటీటీల విలీనం

ఇక 'జియోహాట్‌స్టార్'గా ప్రయాణం



న్యూఢిల్లీ : రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన వయాకామ్ 18, స్టార్ ఇండియా విలీనంలో భాగంగా కొత్త ఓటీటీ 'జియోస్టార్'ను ఆవిష్కరించాయి. ఈ ఓటీటీ వేదికలో జియో సినిమా, డిస్నీ, హాట్‌స్టార్‌ను కూడా ఒకే వేదిక పైకి తీసుకొచ్చాయి. రూ.149 నుంచే సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్ అందుబాటులో ఉంటాయని శుక్రవారం ఇరు సంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి. మూడు లక్షల గంటల ఎంటర్‌టైన్‌మెంట్, లైవ్ స్పోర్ట్స్ కవరేజీ, 50కోట్ల మందికి పైగా యూజర్లతో ఇకనుంచి 'జియో హాట్‌స్టార్' మరింత కొత్తగా ప్రేక్షకులను అలరించనుందని పేర్కొన్నాయి. ప్రస్తుతం ఉన్న జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ చందాదారులు సజావుగా కొత్త సేవలను కొనసాగించుకోవచ్చని పేర్కొన్నాయి.

న్యూ ఇండియా
కో-ఆపరేటివ్ బ్యాంక్‌పై ఆర్బీఐ కొరడా

న్యూఢిల్లీ : మహారాష్ట్రలోని న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌పై రిజర్వ్ బ్యాంక్ కొరడా ఝుళిపించింది. ఆరు నెలల పాటు కొత్త రుణాలు మంజూరు చేయకుండా, నూతన డిపాజిట్లను స్వీకరించకుండా ఆంక్షలు విధించింది. అదే విధంగా నగదు ఉపసంహరణకు వీలు లేకుండా నిరోధించింది. బ్యాంకు ఆర్థిక పరిస్థితి, ద్రవ్య స్థితి గురించి ఆందోళనల కారణంగా ఆంక్షలు విధించినట్టు ఆర్బీఐ తెలిపింది. ఇటీవల ఆ బ్యాంక్ తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటుంది. ఆర్బీఐ అనుమతి లేకుండా రుణాల మంజూరు, కొత్త పెట్టుబడులు పెట్టడం, కొత్త డిపాజిట్లను అంగీకరించడం, అప్పుల కోసం చెల్లింపులు చేయడం, ఆస్తులను విక్రయించడం, బదిలీ చేయడం వంటివి చేయకూడదని న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్‌ను ఆదేశించింది. దీంతో డిపాజిట్‌దారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మార్చ్‌లో ఇండియావుడ్ ట్రేడ్ ఫెయిర్

న్యూఢిల్లీ : ఇండియావుడ్ 2025 ట్రేడ్ ఫెయిర్‌ను మార్చ్ 6-9 తేదిల్లో గ్రేటర్ నోయిడాలో నిర్వహించనున్నట్లు న్యూన్‌బర్గ్‌మెస్సె ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సోనియా ప్రషార్ తెలిపారు. ఈ ప్రదర్శనకు ఫర్నీచర్, వుడ్‌వర్కింగ్ పరిశ్రమలోని జాతీయ, అంతర్జాతీయ సంస్థలు హాజరు కానున్నాయన్నారు. ఈ రంగంలోని తయారీదారులు, సరఫరాదారులు, టెక్నాలజీ లీడర్లు, నిపుణులు హాజరు కానున్నారన్నారు. 2025 నాటికి ఈ పరిశ్రమ 25.75 బిలియన్ డాలర్లుగా ఉందని.. 2030 నాటికి 37.18 బిలియన్లకు చేరొచ్చని అంచనా వేశారు.

సువెన్ ఫార్మా లాభాల్లో 78 శాతం వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో సువెన్ పార్మాస్యూటికల్స్ 78 శాతం వృద్ధితో రూ.83.29 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.46.75 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.234.16 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ3లో 38 శాతం పెరిగి రూ.322 కోట్లకు చేరింది.

పదవిని కాపాడుకునేందుకు
ప్రధానిపై నీచవ్యాఖ్యలా?

రేవంత్‌రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతావ్ : ఏలేటి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి పదవిని కాపాడుకునేందుకు ప్రధాని నరేంద్రమోడీపై రేవంత్‌రెడ్డి నీచమైన వ్యాఖ్యలను చేయడాన్ని ఖండిస్తున్నట్టు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రేవంత్‌రెడ్డీ ఖబర్దార్..ప్రధానిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే చరిత్ర హీనుడిగా మిగిలిపోతావ్ అని హెచ్చరించారు. ఓర్వలేక ప్రధాని మోడీపై గతంలో రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేశారనీ, రాహుల్ బాటలోనే రేవంత్‌రెడ్డి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అలాంటి మాటలు మరోసారి మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

బీఆర్ఎస్ అభ్యర్థులను పెట్టలేదు..
కాంగ్రెస్ మద్దతెవ్వరికో తెల్వదు

మా వైపు టీచర్లు చూస్తున్నారు : ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో జరుగుతున్న మూడు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల స్థానాల్లో బీఆర్ఎస్ అసలు అభ్యర్థులనే పెట్టలేదనీ, కాంగ్రెస్ ఎవరికి మద్దతిస్తుందో అర్థంకాని పరిస్థితిలో ఉందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈసారి ఎన్నికల్లో టీచర్లు తమ అభ్యర్థుల వైపు చూస్తున్నారని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 317 జీవోపై నికరంగా కొట్లాడింది బీజేపీనేనని చెప్పారు. 317పై కాంగ్రెస్ మాట తప్పిందనే భావనలో టీచర్లు ఉన్నారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్టార్టప్‌లు పెట్టి నిరుద్యోగులను ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌లో నిరుద్యోగుల కోసం ప్రత్యేక కేటాయింపులు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నిరుద్యోగులను మోసం చేశాయని విమర్శించారు. పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ స్థానాల్లో తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

సుప్రీం కోర్టు వ్యాఖ్యలు

చట్టాన్ని ఇలాగే రూపొందించాలని
చట్టసభలను న్యాయస్థానాలు ఆదేశించలేవు

న్యూఢిల్లీ : చట్టాన్ని ఇలాగే రూపొందించాలని న్యాయస్థానాలు చట్టసభలను ఆదేశించలేవని సుప్రీం కోర్టు శుక్రవారం వ్యాఖ్యానించింది. ఈ అంశంపై పిల్‌ను పరిష్కరించిన ఢిల్లీ హైకోర్టు గతేడాది ఫిబ్రవరిలో జారీ చేసిన ఆదేశాలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై విచారిస్తూ జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జిలతో కూడిన బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. "ప్రతి అంశాన్ని పరిశీలించి పార్లమెంట్ కొత్త చట్టాన్ని తీసుకువస్తుంది. రిట్ పిటిషన్‌పై విచారణ సమయంలో హైకోర్టులు లేదా సుప్రీం కోర్టు ప్రత్యేకంగా ఈ తరహాలోనే చట్టాన్ని ఆమోదించాలని చట్టసభను ఆదేశించలేవు." అని బెంచ్ పేర్కొంది. ఈ పిటిషన్ విచారణకు తిరస్కరించింది.

కేంద్రం తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్)లో సెక్షన్ 230ని ప్రస్తావిస్తూ, ఆ పిటిషన్ చెల్లనిదిగా పేర్కొన్నారు. పోలీసు రిపోర్ట్‌పై విచారణా చర్యలు చేపట్టిన ఏ కేసులోనైనా మేజిస్ట్రేట్ అందుకు సంబంధించిన పత్రాల కాపీని నిందితుడు, బాధితులకు అందచేయాలని సెక్షన్ 230 చెబుతోందని పేర్కొన్నారు. పోలీసు రిపోర్టుతో పాటు ఎఫ్ఐఆర్ నివేదిక కూడా అందచేయాల్సి వుంటుందన్నారు. కానీ ఫిర్యాదీదారుడు లేదా బాధితుని వాదనలను వినాల్సిన, లేదా విచారణకు ముందస్తు క్రిమినల్స్ ప్రొసీడింగ్స్‌లో పాల్గొనాల్సిన హక్కు గురించి ఈ సెక్షన్ చెప్పడం లేదంటూ పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు.

ఫిర్యాదీదారులు లేదా బాధితులకు ఉచితంగా చార్జిషీట్ కాపీని అందచేయాలని ఆ మేరకు జిల్లా కోర్టులకు, లేదా పోలీసులకు ఆదేశాలివ్వాలని ఆ పిల్ కోరింది. దానిపై గతేడాది విచారించిన ఢిల్లీ హైకోర్టు అవసరమైతే విచారణ ముందస్తు, విచారణా సమయాల్లో జరిగే కార్యకలాపాల్లో పాల్గొనేందుకు బాధితులు లేదా ఫిర్యాదీదారులకు తగినన్ని హక్కులు ఇవ్వబడ్డాయని తెలిపింది.



లేబర్ మార్కెట్ స్థిరీకరణకు చర్యలు

ఉపాధి హామీకి మద్దతుగా పలు కార్యక్రమాలు చేపట్టిన చైనా

బీజింగ్ : లేబర్ మార్కెట్‌ను సుస్థిరీకరించడానికి, సజావుగా వాణిజ్య కార్యకలాపాలు సాగేందుకు వీలుగా చైనా తన ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల్లో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తోంది. వలస కార్మికులు తిరిగి తమ విధులకు హాజరయ్యేందుకు సాయపడేలా బస్సులు, రైళ్ళు, విమానాలు నడుపుతామని హామీలిచ్చింది. జనవరి మధ్య నుండి ఫిబ్రవరి 11 వరకు దేశవ్యాప్తంగా మొత్తంగా 22వేల రిక్రూట్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించినట్లు, కోటిన్నరకు పైగా ఉపాధి అవకాశాలు ఇవ్వజూపినట్లు మానవ వనరుల మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. వసంతోత్సవాల అనంతరం దాదాపు 3,70,000మంది వలస కార్మికులు తమ ఉద్యోగాలకు తిరిగి హాజరు కాగా, వీరి కోసం 15వేలకు పైగా బస్సులు, రైళ్ళు, విమానాలను అందచేసింది. వసంతోత్సవాల శలవుల తర్వాత కాలం వ్యాపార వాణిజ్యాలకు చాలా కీలకమైనదని, అందుకే వెంటనే ఉత్పత్తి కార్యకలాపాలు పునరుద్ధరించాల్సి వుంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే కార్మికులు తమ ఉద్యోగాలను మారే సమయం కూడా ఇదేనని, చాలామంది కొత్తగా ఉద్యోగాలు కూడా వెతుక్కుంటారని ఆ వర్గాలు చెప్పాయి. వ్యాపార వాణిజ్య వర్గాలకు చెందిన విధుల్లో పాల్గొనే కార్మికుల అవసరాలను



పరిష్కరించడంపై ప్రధానంగా దృష్టి పెట్టినట్లు మానవ వనరుల శాఖ తెలిపింది.

ఆస్పత్రిలో చేరిన పోప్ ఫ్రాన్సిస్

బ్రాంకైటీస్‌తో ఇబ్బందులు

వాటికన్ సిటీ : శ్వాసకోశ సమస్య (బ్రాంకైటీస్) తో ఇబ్బంది పడుతున్న పోప్ ఫ్రాన్సిస్‌ను శుక్రవారం ఆస్పత్రిలో చేర్చారు. దీంతో రాబోయే మూడు రోజుల్లో ఆయన పాల్గొనాల్సిన పలు కార్యక్రమాలు రద్దయ్యే అవకాశం వుంది. శుక్రవారం ఉదయం జరిగిన సమావేశాల్లో మాట్లాడేందుకు పోప్ ఇబ్బంది పడడం కనిపించిందని, అందుకే వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్ళినట్లు వాటికన్ ఒక ప్రకటనలో పేర్కొంది. వారం రోజులకు పైగా పోప్ శ్వాసనాళాల వాపుతో బాధపడుతున్నారని



తెలిపింది. ఆయనకు చికిత్స కొనసాగిస్తూ, కొన్ని వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాల్సి వుందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. 2013 నుండి పోప్‌గా బాధ్యతలు చేపట్టిన ఫ్రాన్సిస్ గత రెండేళ్ళుగా ఫ్లూ, ఇతర ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. యువకుడిగా వున్నపుడే ఆయన ఒక ఊపిరితిత్తిలోని కొంత భాగాన్ని తొలగించారు. ఇటీవల కాలంలో ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లతో బాగా ఎక్కువగా బాధపడుతున్నారు. మానసికంగా ఆయన ఆరోగ్యంగానే వున్నారని, కానీ మాట్లాడడంలోనే ఇబ్బందులు అధికంగా ఎదుర్కొంటున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

'ఎంఆర్ఎఫ్'లో కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యం

- నాలుగేండ్లుగా పనిచేస్తున్నా పర్మినెంట్ చేయని వైనం
- సీఐటీయూ ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఆందోళన
- కార్మికులు, నాయకుల పట్ల పోలీసుల దుర్భాష
- డీసీఎల్ జోక్యం చేసుకోవాలి: సీఐటీయూ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలంలో ఉన్న ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో పనిచేస్తున్న 320 మంది కార్మికులు తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. గురువారం కంపెనీ ఎదుట రోజంతా బైటాయించి ఆందోళన చేసిన కార్మికులు.. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీసీఎల్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎంఆర్ఎఫ్ పరిశ్రమల యాజమాన్యం కార్మికుల్ని శ్రమ దోపిడికి గురి చేస్తోందని అన్నారు. ఎంఆర్ఎఫ్ అంకినపల్లి పరిశ్రమలో కార్మికుల్ని పనిలోకి తీసుకునే ముందు మూడు సంవత్సరాల తర్వాత పర్మినెంట్ చేస్తామని యాజమాన్యం చెప్పిందని గుర్తు చేశారు. నాలుగేండ్లు గడుస్తున్నా ఎందుకు పర్మినెంట్ చేయట్లేదని ప్రశ్నించారు. నెలకు రూ.10 వేల వేతనం మాత్రమే ఇచ్చి వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. 25 సంవత్సరాల లోపు ఉన్న కార్మికులకు తక్కువ వేతనాలిచ్చి ఎక్కువ పనిచేయించుకుంటున్న ఎంఆర్ఎఫ్ పరిశ్రమ యాజమాన్యంపై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏవైన సమస్యలున్నాయని కార్మికులెవరైనా అడిగితే వెంటనే ఆ కార్మికున్ని డ్యూటీ నుంచి తీసేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పట్ల యాజమాన్యం కక్షపూరితంగా వ్యవహరించడం మానుకోవాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు యాజమాన్యంతో లేబర్ అధికారులు చర్చలు జరపాలన్నారు. కార్మికుల పక్షాన సీఐటీయూ పోరాడుతుందన్నారు.

కార్మికుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన

పర్మినెంట్ చేయడంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా కార్మికులు ఆందోళన చేశారు. ఎంఆర్ఎఫ్ పరిశ్రమ ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. పరిశ్రమల యాజమాన్యం కార్మికుల్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినా కార్మికులు మాత్రం ప్రశాంతంగానే నిరసన తెలిపారు. ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న కార్మికుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. యాజమాన్యం మెప్పుకోసం కార్మికుల్ని ఆందోళన చేయకుండా అడ్డుకునేందుకు ప్రయత్నించా రు. సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య సహనం కోల్పోయి కార్మికులు, సీఐటీయూ నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా నోరుపడేసుకున్నారు. దాంతో డీఎస్పీ క్షమాపణ చెప్పాలని కార్మికులు డిమాండ్ చేశారు.

హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

- గ్రానైట్ డీసీఎం వ్యాను బోల్తా
- ఇద్దరు మృతి, ఎనిమిది మందికి తీవ్రగాయాలు
- ఖమ్మం జిల్లాలో ఘటన



నవతెలంగాణ-ముదిగొండ

జాతీయ రహదారిపై గ్రానైట్ నాపరాళ్ల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం వ్యాన్ బోల్తా పడిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఖమ్మం జిల్లా ముదిగొండ శివారు హైవేపై జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం సమీపాన ఉన్న ఓ గ్రానైట్ పరిశ్రమ నుంచి శుక్రవారం ఉదయం గ్రానైట్ నాపరాళ్లను డీసీఎం వ్యాన్‌లో లోడ్ చేసుకొని, డ్రైవర్‌తో సహా 10 మంది కూలీలు ఖమ్మం-కోదాడ హైవేపై, ఖమ్మం వైపు బయలుదేరారు. ముదిగొండ డీసీఎం ఓవర్ లోడ్ వల్ల శివారు ప్రాంతంలో టైరు వీల్ తిరగడంతో వాహనం పల్టీ కొట్టింది. గ్రానైట్ రాళ్ల కూలీల మీద పడటంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన వారిలో గుండాల మండలం కొమరారం గ్రామానికి చెందిన బానోతు హుస్సేన్ (30), డోర్నకల్ మండలం అన్నారం గ్రామానికి చెందిన గుగులోతు వీరన్న (28) ఉన్నారు. కూలీలు రామదాసు, కర్ణ, అశోక్, కుమార్, సుందర్, రవి, వినోద్‌లకు కాళ్లు, చేతులు సహ శరీర భాగాలకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ముదిగొండ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగ్రాతులను 108లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరందరూ ఖమ్మం ఇండస్ట్రీయల్ ఏరియాలో నివాసం ఉంటూ కూలీలుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదం వారి కుటుంబాల్లో విషాదం నింపింది. ఘటనపై కేసు నమోదు చేసినట్టు సీఐ ఓ మురళి తెలిపారు.

డీసీఎం బోల్తా ఘటనపై మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం దిగ్భ్రాంతి

డీసీఎం బోల్తా పడిన ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలకు సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులను ఆదేశించారు.

బొగ్గు గని కార్మికుల వ్యాన్‌పై దాడి

10 మంది మృతి

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ రాష్ట్రంలో బొగ్గు గని కార్మికులతో ప్రయాణిస్తున్న పికప్ వ్యాన్ లక్ష్యంగా జరిగిన దాడిలో 10 మంది మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. షహ్రగ్ జిల్లాలోని హర్నై ప్రాంతంలో కోల్‌మైన్స్ ఏరియా పిఎండిసి 94లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (ఐఇడి) పేల్చి ఈ దాడి చేశారు. ఈ పేలుడు విషయం తెలిసిన వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు క్షతగాత్రుల్ని షహ్రగ్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుల్ని సమీపంలోని ఖైబర్ పఖ్తుంఖ్వా రాష్ట్రం, షాంగ్లా జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు.

ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు బలూచిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రింద్ తెలిపారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం రోడ్డు సమీపంలో పాతిన ఐఇడితో ఈ దాడికి పాల్పడినట్లు వెల్లడైందని చెప్పారు. ఈ దాడిని పాకిస్తాన్ అధ్యక్షులు ఆసిఫ్ అలీ జర్దారీ, ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, బలూచిస్తాన్ ముఖ్యమంత్రి సర్ఫ్రాజ్ బుగ్తి తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు.

గురుకుల పాఠశాల విద్యార్థిని కిడ్నాప్

- కిడ్నాపర్‌ను చితకబాది.. పోలీసులకు అప్పగింత



నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థిని కిడ్నాప్ కలకలం రేపింది. బోర్లం గురుకుల బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సుశీత నాన్న ఆరోగ్యం బాగలేదని.. పెదనాన్న కుమారుడు సంజయ్ భార్గవ్ బోర్లం గురుకుల పాఠశాలకు వెళ్లి మాయమాటలు చెప్పి బైక్‌పై హైదరాబాద్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించాడు. గాంధారి మండలం మొండి సడక్ వద్ద ద్విచక్రవాహనంలో పెట్రోల్ అయిపోవడంతో సంజయ్ పెట్రోల్ కోసం బంక్‌కు వెళ్లాడు. విద్యార్థిని వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయడంతో.. 'సంజయ్ ప్రవర్తన బాగాలేదు. అతని వెంట నువ్వు వెళ్లొద్దు' అని సూచించారు. మొండి సడక్ వద్ద ఉన్నట్టు బాలిక చెప్పడంతో కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకున్నారు. బాలికను కిడ్నాప్ చేస్తున్నట్టు అనుమానం వచ్చి చితక బాది పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనకు ముఖ్య కారణం హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యమేనని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

ఆర్అండ్‌బీ రోడ్ల రిపేర్లు

- హ్యామ్ రోడ్ల ఎంపికపై ఎస్ఈలతో వీడియో కాన్ఫరెన్స్ : మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

గత వర్షాకాలంలో తీవ్రంగా దెబ్బతిన్న రహదారుల ప్యాచ్ వర్క్ పూర్తి చేసేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హ్యామ్ రోడ్ల ఎంపికలో ప్రభుత్వం కన్సల్టెన్సీతో పాటు జిల్లా కలెక్టర్‌తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. తీవ్రంగా దెబ్బతిని ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రహదారులను మాత్రమే హ్యామ్‌లో ఎంపిక చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆర్అండ్‌బీ ఎస్ఈలతో మంత్రి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రహదారులకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో రహదారులకు రిపేర్లు జరగకపోవడం వల్ల ఇప్పుడు తీవ్రంగా దెబ్బతిన్నాయని గుర్తు చేశారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ప్రమాదం

ఐదుగురు కార్మికులకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ- దామరచర్ల

నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో శుక్ర వారం వేడి బూడిద పడి ఐదుగురు కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. కార్మికులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వీర్లపాలెం వద్ద గల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఫ్లై యాష్ యంత్రం జామ్ అయింది. దానిని కార్మి కులు క్లీన్ చేస్తుండగా వేడిగా ఉన్న బూడిద వారిపై పడింది. దాంతో ఐదుగురికి తీవ్ర గాయాల య్యాయి. వీర్లపాలెం గ్రామ పంచాయతీకి చెందిన రూపావత్ లింగ, దుబ్బతండా గ్రామ స్తులు పాతులోతు రూప్లా, రూపావత్ హతీరాం, వీరప్పగూడెం గ్రామస్తుడు సైదా, అడవిదేవుల పల్లి గ్రామస్తుడు వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాల య్యాయి. వారిని మిర్యాలగూడ ఏరియాస్పత్రికి తరలించి చికిత్స అందించారు. సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిరిగినట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే విచారణ నిర్వహించి సంబంధిత కాంట్రాక్టర్‌తో పాటు అధికారులపై చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొట్టిన ట్రాలీ ఆటో..

- ఇద్దరు సీఆర్‌పీలు మృతి

నవతెలంగాణ-చేగుంట

ఓ ట్రాలీ ఆటో.. బైక్‌ను ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మెదక్ జిల్లా చేగుంట మండలంలోని చిన్న శివనూర్ గ్రామ శివారులో శుక్రవారం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న రమేష్ నాయక్ (40) అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి ఎర్రం శ్రీనివాస్‌ను(40) ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మరణించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వీరిద్దరూ చేగుంట మానవ వనరుల కార్యాలయంలో సీఆర్పీలుగా కొనసాగుతున్నారని తెలిపారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న పని ఒత్తిడి కారణంగానే చేగుంట మండలానికి చెందిన ఇద్దరు సీఆర్పీలు రమేష్ నాయక్, ఎర్రోళ్ల శ్రీనివాస్ మృతి చెందారని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీఆర్పీ జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గట్టయ్య, రాజు డిమాండ్ చేశారు. రోజువారీ టార్గెట్లు పెడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను మానసికంగా హింసిస్తున్నారని, దాంతో ఒత్తిడికి లోనవుతున్నట్టు తెలిపారు. ఈ విధానాన్ని పూర్తిగా తొలగించి సీఆర్పీలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.